WWW.nindam.co.in

తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

శుక్రవారం, ఏప్రిల్ 12, 2024 | సంపుటి - 20 | సంచిక 212 | వెల - 6 | పేజీలు - 12

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.

# విధి రాత కనికట్టు కష్టాల కోసమే పుట్టినట్టు



## పెళ్లితో కష్టాల కడలిలోకి

- కట్టుకున్నోడితో నరకం
- కూతురు కోసం కాలేయం త్యాగం
- అయినా దక్కని బిడ్డ ప్రాణం
- భర్త కూడా మృతి
- కష్టాలకే కన్నీరు 'సంధ్య' జీవితం



బ్రతుకు బాధాకరం.. కానరాని కనికరం

గద్దల మల్లమ్మ కుమారస్వామి లకు మంచిర్యాల జిల్లాలోని రామకృష్ణ పూర్ లో సాధారణ సింగరేణి కార్మికుని కుటుంబం లో పుట్టిన సంధ్య 2016 జనవరి లో హైదరాబాద్ జి .హెచ్ .ఎం .సి లో కాంట్రాక్టు ఉద్యోగి గా పనిచేస్తున్న కాచిగూడకు చెందిన పసుల సంతోష్ కుమార్ తో తల్లిదండ్రులు అంగరంగ వైభవంగా వివాహం జరిపించారు.

సల్ల నరేష్, నినాదం
ఉమ్మడి ఆదిలాబాద్ ప్రతినిధి

02

విధి ఆడిన వింతనాటకంలో ఆమె బలిపశువుగా మారింది. ఏకైక కూతురుగా అల్లారు ముద్దుగా కనిపెంచుకున్న తల్లిదండ్రులకు తన జీవితం తీరని మనోవేదనే మిగిల్చింది.ఎన్నో ఆశలతో కాలు పెట్టిన మెట్టినిల్లు ఆమెకు కనీవినీ ఎరుగని కష్టాలను చవిచూపింది. కోడలిగా,తల్లిగా భరించలేని బాధల్ని బంధువులుగా ఇచ్చింది. కొండంత అండగా నిలుస్తాడనుకున్న భర్తే గుండెను నయం చేసుకోలేనంతగా గాయపరిచాడు. ఆత్మీయత లభిస్తుందని భావించిన అత్తింటివారు సైతం అడుగడుగునా వేదింపులకు పాల్పడ్డారు. నానా బాధలకోర్చి ఊపిరిపోసిన కన్నకూతురుకు ఎదురైన అరుదైన సమస్యను సైతం ఆమె తన ప్రాణాలకు తెగించి కాపాడుకుంది. ఈ క్రమంలో కట్టుకున్నోడూ,కన్న బిడ్డా దూరమై, ప్రస్తుతం శాశ్వత కాలేయ సమస్యతో బ్రతుకు పోరాటం సాగిస్తున్న సంధ్య దయనీయ గాథపై 'నినాదం' ప్రత్యేక మానవీయ కథనం...

# ధాన్యం దళారీలపై ఉక్కుపాదం



## జనగామ మార్కెట్లో నలుగురు ట్రేడర్ల సస్పెన్షన్

## రైతులను మోసం చేస్తే ఊరుకునేది లేదు : సిఎం హెచ్చరిక

జనగామ వ్యవసాయ మార్కెట్ లో జరిగిన ఘటనపై సర్కార్ సీరియస్ అయ్యింది. రైతుల్ని దోచిన వ్యాపారులపై పోలీసులు కేసులు పెట్టారు. కందుకూరి వెంకట్ నారాయణ, సుజాత, ఉషారాణిలపై కేసు నమోదు చేశారు. ఏప్రిల్ 10న జనగామ మార్కెట్లో దళారులు పంటను తక్కువ ధరకే కొంటున్నారంటూ రైతులు ఆందోళన చేశారు. నలుగురు ట్రేడర్లు, మార్కెట్ కార్యదర్శి సస్పెండ్ చేశారు అడిషనల్ కలెక్టర్.

హైదరాబాద్,ఏప్రిల్11 (నినాదం న్యూస్):

ఇటు ఇదే ఇష్యూపై సీఎం రేవంత్ సీరియస్ అయ్యారు. రైతులను మోసం చేసేందుకు ప్రయత్నించిన ట్రేడర్లపై కేసులు పెట్టాలని ఆదేశించారు. సీఎం ఆదేశాలతో జనగామ పోలీసులు కేసులు నమోదు చేశారు. ధాన్యం కొనుగోళ్లల్లో ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు.

తరువాయి 2లో..

# కాళేశ్వరానికి తాత్కాలిక మరమ్మతులు

## వర్షాకాలానికి అనుగుణంగా చర్యలు



కరీంనగర్,ఏప్రిల్11 (నినాదం న్యూస్):

వర్షాకాలంలో నీటిని నిల్వ చేయడానికి వీలుగా కాళేశ్వరం బ్యారేజీలకు తాత్కాలిక మరమ్మతులు చేపట్టాలని నీటిపారుదల శాఖ నిర్ణయించింది. వచ్చే వర్షాకాలంలో ఉపయోగించుకునేందుకు వీలుగా మరమ్మత్తులు చేపడతారు. తరవాత డ్యాం సేఫ్టీ అథారిటీ నివేదిక ఆధారంగా శాశ్వత మరమ్మతులు చేపట్టేలా చర్యలు తీసుకుంటారు. ఈ మేరకు ఇంజినీర్ ఇన్ చీఫ్ అనిల్‌కుమార్ కాంట్రాక్ట్ సంస్థలకు సూచించారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలకు తాత్కాలిక

తరువాయి 2లో..

# పార్లమెంటు కోసం వ్యూహం



## ఒక్కో నియోజకవర్గంలో ఒక్కో విధంగా ఎత్తుగడ

## రాజగోపాల్ నివాసంలో భువనగిరి సమీక్షతో తెర

హైదరాబాద్, ఏప్రిల్11(నినాదం న్యూస్):

నియోజకవర్గంలోని పార్టీ నేతలంతా ఒక్క తాటిపై ఉన్నారని, పార్టీ అభ్యర్థిని గెలిపించడానికి సమిష్టిగా కృషి చేస్తున్నారనే సంకేతాన్ని ప్రజల్లోకి పంపారు. ఈ నియోజకవర్గం నుంచి సీఎం రేవంత్‌రెడ్డి సన్నిహితుడు చామల కిరణ్‌కుమార్‌రెడ్డి ఎంపీగా పోటీ చేస్తున్న విషయం తెలిసిందే. అయితే రాజగోపాల్‌రెడ్డి భార్య లక్ష్మి కూడా భువనగిరి టికెట్ కోసం చివరి వరకూ పోటీ పడ్డారు. ఈ నేపథ్యంలో నియోజకవర్గంలోని నేతల మధ్య విభేదాల్లేవని చెప్పేందుకు.. సీఎం రేవంత్‌రెడ్డి ముందుగా వారి ఐక్యతపై దృష్టి సారించారు.

02

పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపు లక్ష్యంగా సిఎం రేవంత్ రెడ్డి వ్యూహాత్మకంగా వ్యవహరిస్తున్నారు. ఒక్కో నియోజకవర్గంలో ఒక్కో వ్యూహాన్ని అమలు చేస్తున్నారు. కాంగ్రెస్ వెన్నంటి వున్న నేతలకు భరోసా ఇస్తూనే కిందిస్థాయిలో కార్యకర్లకు కూడా భరోసా ఇస్తున్నారు. భువనగిరి లోక్‌సభ నియోజకవర్గ సమీక్షను కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నివాసంలో నిర్వహించడం ద్వారా సీఎం రేవంత్ రెడ్డి వ్యూహాత్మకంగా వ్యవహరించారు.

# హెటిరోతో రేవంత్ సెటిల్‌మెంట్

## గుట్టుచప్పుడు కాకుండా వ్యవహారం

## బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వరరెడ్డి ఆరోపణ

హైదరాబాద్,ఏప్రిల్11 (నినాదం న్యూస్):

గత కేసీఆర్ ప్రభుత్వ అవినీతిని అడ్డు పెట్టుకుని సీఎం రేవంత్‌రెడ్డి వేల కోట్లు సెటిల్మెంట్లు చేస్తున్నారని బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వరరెడ్డి ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎక్కువ రోజులు ఉండదని.. సీఎం రేవంత్ రెడ్డి 5 ఏళ్లలో సగం రోజులు మాత్రమే సీఎంగా ఉంటారని.. ప్రతి పక్షాలు తరచూగా విమర్శలు చేస్తున్న విషయం తెలిసిందే. అయితే ఈ విషయంపై



ఏలేటి మహేశ్వరరెడ్డి కూడా మరోమారు సంచలన వ్యాఖ్యలు చేశారు. రేవంత్ అంటే.. వంతుల వారిగా అని.. తన వంతు ముఖ్యమంత్రిగా పదవీ కాలం ఎన్నిరోజులని

తరువాయి 2లో..



# కవితకు మరో షాక్

## జైలులోనే అరెస్ట్ చేసిన సిబిఐ

న్యూఢిల్లీ,ఏప్రిల్11(నినాదం న్యూస్):

ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో తీహార్ జైలులో ఉన్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితకు మరో షాక్ తగిలింది. మనీ లాండరింగ్ కు సంబంధించి ఈడీ కేసులో ఇప్పటికే ఆమె తీహార్ జైలులో జ్యుడీషియల్ కస్టడీలో ఉన్నారు. తాజాగా, కవితను గురువారం ఈ కేసులో సీబీఐ అరెస్ట్ చేసింది.

02

# తెలంగాణలో ఈదురుగాలతో వర్షం

## హెచ్చరించిన హైదరాబాద్ వాతావరణ కేంద్రం



హైదరాబాద్,ఏప్రిల్11(నినాదం న్యూస్):

ద్రోణికి తోడు తాజాగా ఆగ్నేయ రాజస్థాన్ ప్రాంతంలో కేంద్రీకృతమైన ఆవర్తనం నుండి మధ్య మహారాష్ట్ర,దక్షిణ కొంకణ్ మీదుగా కోస్తా కర్ణాటక ఉత్తర ప్రాంతాల వరకు సగటు సముద్ర మట్టానికి 1.5 కి. మీ. ఎత్తులో కొనసాగుతున్నదని హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు తెలిపారు. తెలంగాణలో కింది స్థాయి గాలులు దక్షిణ, ఆగ్నేయ దిశల నుండి వీస్తున్నాయని అధికారులు తెలిపారు. ఈ క్రమంలో రెండ్రోజుల పాటు తెలంగాణ రాష్ట్రంలో కొన్ని జిల్లాలలో తేలికపాటి నుండి మోస్తారు వర్షాలు అక్కడ అక్కడ కురిసే అవకాశం ఉంది. తరువాయి 2లో..



# దేశవ్యాప్తంగా రంజాన్ వేడుకలు

## ప్రత్యేక ప్రార్థనలు చేసిన ముస్లింలు

హైదరాబాద్ మీరాలం దర్గా వద్ద...

హైదరాబాద్, నినాదం న్యూస్ : పవిత్ర రంజాన్ పర్వదినాన్ని దేశ వ్యాప్తంగా ముస్లిం సోదరులు ఎంతో భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. ఢిల్లీ, హైదరాబాద్, తమిళనాడు, కర్ణాటక, ఉత్తరప్రదేశ్, గుజరాత్ సహా పలు రాష్టాల్లో ఉదయం నుంచే రంజాన్ సందడి కనిపించింది. ముస్లిం సోదరులు ఉదయం నుంచి ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేపట్టారు. తరువాయి 2లో..

# స్థిరమైన ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యం

## ఉగ్రవాదం బలపడకుండా పదేళ్ళుగా కట్టడి

## అస్థిర ప్రభుత్వాలు ఉంటే శత్రువులకు అవకాశం

## రిషికేష్ ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోడీ



రిషికేష్,ఏప్రిల్11 (నినాదం న్యూస్):

దేశంలో బలహీన, అస్థిర ప్రభుత్వాలు ఉంటే శత్రువులకు అవకాశంగా మారుతోందని ప్రధాని మోదీ గుర్తుచేశారు. ఉగ్రవాద సామ్రాజ్యం బలపడుతోందని వివరించారు. ఈ సందర్భంగా విపక్షాలపై ప్రధాని మోదీ తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు.అలాంటి పరిస్థితి ఉండొద్దని పేర్కొన్నారు. గత యూపీఏ హయాంలో నెలకొన్న పరిస్థితులను గురించి మాట్లాడారు.

02

# మద్దతు ధరలు..ఉద్యోగాల కల్పన ఏమయ్యింది

## రైతులు, నిరుద్యోగులకు ఏం సమాధానం చెబుతారు

## రాజస్థాన్ ఎన్నికల ప్రచారంలో మోడీకి రాహుల్ ప్రశ్నలు



జైపూర్,ఏప్రిల్11 (నినాదం న్యూస్):

రైతులు తాము పండిరచిన పంటకు కనీస మద్దతు ధర అడుగుతుండగా.. యువత ఉద్యోగాల కోసం ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారని.. వారి ఆకాంక్షలు ఎప్పుడు నెరవేరుస్తారని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ప్రధాని మోదీని ప్రశ్నించారు. రాజస్థాన్ రాష్ట్రం బికనీర్‌లో గురువారం నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న రాహుల్.. మోదీపై ఘాటు వ్యాఖ్యలు చేశారు.

తరువాయి 2లో..

# ధాన్యం దళారీలపై ఉక్కుపాదం

**మొదటిపేజీ తరువాయి**

రైతుల కష్టాన్ని ఎవరైనా మార్కెట్ కమిటీ అధికారులు వ్యాపారులతో కుమ్మక్కై తక్కువ చేయడానికి ప్రయత్నిస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ఓ ప్రకటన విడుదల చేశారు. ధాన్యం కొనుగోళ్లలో నిర్లక్ష్యం వహించొద్దని అన్నారు. ఈ మేరకు సంబంధిత వ్యవసాయ అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. జనగామ వ్యవసాయ మార్కెట్‌లో ధాన్యం కొనుగోళ్లలో జరిగిన ఘటనపై రేవంత్ అధికారులను మందలించారు. రైతులను మోసం చేయడానికి ప్రయత్నించిన నలుగురు ట్రేడర్లపై క్రిమినల్ కేసులు పెట్టాలని ఆదేశించారు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన మార్కెట్ కార్యదర్శిని సస్పెండ్ చేయాలని ఆదేశించిన అడిషనల్ కలెక్టర్ రోహిత్ సింగ్‌కి అభినందనలు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా అధికారులందరూ ధాన్యం కొనుగోళ్ల విషయంలో అప్రమత్తంగా ఉండాలని సీఎం రేవంత్‌రెడ్డి కోరారు. కాగా మరోవైపు ధాన్యాన్ని కొనట్లేదని రైతులు రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన చేపట్టారు. అసలే వేసవికాలం పొలంలో ధాన్యం ఉండటంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పలుమార్లు ధాన్యాన్ని కొనాలని రైతులు ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చారు. రైతుల విన్నపంతో ప్రభుత్వం త్వరగా ధాన్యాన్ని కొనాలని సంబంధిత అధికారులను ఆదేశించింది. ధాన్యం కొనుగోళ్ల విషయంలో కేంద్ర ప్రభుత్వం కూడా తమకు సాయం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం కోరింది.

# పార్లమెంట్ కోసం వ్యూహం

**మొదటిపేజీ తరువాయి**

ఇప్పటివరకు జరిగిన నిజామాబాద్, సికింద్రాబాద్, వరంగల్ నియోజకవర్గాల సమీక్షలను తన నివాసంలోనే నిర్వహించిన సీఎం.. భువనగిరి సమీక్షను మాత్రం రాజగోపాల్‌రెడ్డి నివాసంలో ఏర్పాటు చేశారు. తన నివాసానికి వచ్చిన సీఎం రేవంత్‌రెడ్డిని.. రాజగోపాల్‌రెడ్డి సాదరంగా ఆహ్వానించారు. ఈ సమావేశంలో అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డితోపాటు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి, మందుల సామేలు, వేముల వీరేశం, మల్‌రెడ్డి రంగారెడ్డి, బీర్ల అయిలయ్య, నియోజకవర్గ ముఖ్యనాయకులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి, బాలలక్ష్మి , చనగాని దయాకర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు. నాయకులంతా సమిష్టిగా పనిచేసి చామల కిరణ్‌కుమార్‌రెడ్డిని భువనగిరి ఎంపీగా గెలిపించాలని సూచించారు. బూత్ స్థాయి నుంచి అసెంబ్లీ నియోజకవర్గ స్థాయి వరకు మూడంచెల సమన్వయ కమిటీల వ్యవస్థను త్వరితగతిన ఏర్పాటు చేసుకుని సమిష్టిగా పని చేయాలన్నారు. ఇటు డీసీసీ అధ్యక్షులు, అటు మండల, బూత్ స్థాయి కమిటీనూ సమన్వయం చేసుకుని పోల్ మేనేజ్‌మెంట్ పకడ్బందీగా నిర్వహించాలంటూ అసెంబ్లీ నియోజకవర్గ స్థాయి సమన్వయకర్తలకు సూచించారు. ప్రతి పది బూత్‌లను కలిసి ఒక క్లస్టర్‌గా ఏర్పాటు చేయాలని, వంద రోజుల్లో ప్రభుత్వ పనితీరును, రాహుల్‌గాంధీ ప్రకటించిన పాంచ్‌న్యాయ్ గ్యారెంటీలను, పార్టీ మేనిఫెస్టోను ప్రతి ఓటరు వద్దకూ వెళ్లి వివరించాలని అన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో బూత్ కమిటీల్లో చురుకుగా పనిచేసిన వారికి గ్రామ వలంటీర్ల నియామకంలో ప్రాధాన్యం ఇస్తామని సీఎం చెప్పినట్లు తెలిసింది. రాష్ట్ర వ్యాప్తంగా 30 వేల మందికి పైగా వలంటీర్లతో వ్యవస్థను ఏర్పాటు చేస్తామని, ఇందులో మహిళలకు ఎక్కువగా అవకాశం కల్పిస్తామని, రూ.6 వేల గౌరవ వేతనం ఇస్తామని చెప్పినట్లు సమాచారం. ఇక ఈ నెల 21న భువగిరిలో చామల కిరణ్‌కుమార్‌రెడ్డి నామినేషన్ దాఖలు కార్యక్రమం పెట్టుకుందామని, అక్కడే సభనూ నిర్వహిద్దామని సీఎం రేవంత్ చెప్పారు. ఈ కార్యక్రమాల్లో తాను కూడా పాల్గొంటానన్నారు. కాగా, మే నెల మొదటి వారంలో నల్లగొండ, చౌటుప్పల్‌లో ఏఐసీసీ అగ్రనేత ప్రియాంకగాంధీ రోడ్‌షోలు ఉంటాయని తెలిపారు. తమ ప్రభుత్వం ఏర్పడిన వంద రోజుల్లోనే ప్రగతి భవన్‌కు మహాత్మా జ్యోతిబా పూలే పేరు పెట్టి ప్రజాభవన్‌గా మార్చిన విషయాన్ని సీఎం గుర్తుచేశారు. రాష్ట్రంలో ఎంపీటీసీ, జడ్పీటీసీ, గ్రామపంచాయతీలకు జూన్ నెలలో ఎన్నికలు నిర్వహించ నున్నట్లు తెలుస్తోంది. ఇప్పుడు ఎన్నికల్లో గట్టిగా పనిచేసిన వారికే ఇందులో ప్రధాన్యం కల్పిస్తామని ఆశల పెట్టారు. . లోక్‌సభ ఎన్నికల్లో క్షేత్రస్థాయి నేతల పనితీరును బట్టి ఆ ఎన్నికల్లో పార్టీ తరఫున పోటీ చేసే అవకాశాలు కల్పిస్తామని చెప్పారు. ఇది బాగా పనిచేస్తుందని నమ్ముతున్నారు.

# హెటిరోతో రేవంత్ సెటిల్‌మెంట్

**మొదటిపేజీ తరువాయి**

ఢిల్లీ కాంగ్రెస్ హై కమాండ్‌ను అడగటానికి రేవంత్‌రెడ్డి ఢల్లీ వెళ్తున్నారని మహేశ్వరరెడ్డి ఎద్దేవా చేశారు. గురువారం నాడు బీజేపీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ... సొంత మనుషులతో కలిసి రేవంత్ ధరణిపై కన్నేశారని విమర్శించారు. హెటిరో డగ్స్ అధినేత పార్థసారథిరెడ్డికి చెందిన 15ఎకరాల భూమి విషయంలో భారీ సెటిల్మెంట్ జరిగిందని సంచలన ఆరోపణలు చేశారు. తంలో పార్థసారథిరెడ్డికి ఇచ్చిన భూమిపై కోర్టుకెళ్లిన రేవంత్.. ఇప్పుడు ఆయనతో ఎలా సెటిల్మెంట్లు చేసుకున్నారని ప్రశ్నించారు. జీవో నంబర్ 37తో పార్థసారథిరెడ్డికి సీఎం రేవంత్ రెడ్డి సహకరించారని విమర్శించారు. ప్రభుత్వ రేటు ప్రకారం పార్థసారథిరెడ్డికి ఇచ్చిన భూమి విలువ రూ. 505కోట్లు ఉంటుందని అన్నారు. గత ప్రభుత్వంలో జరిగిన అవినీతిపై రేవంత్.. రీ సెటిల్మెంట్లు చేసుకుంటున్నారని ఆక్షేపించారు. గత కేసీఆర్ ప్రభుత్వ అవినీతిపై విచారణ చేయకుండా.. రేవంత్ సెటిల్మెంట్లు చేసుకుంటున్నారన్నారు. తెలంగాణలో జరుగుతోన్న .. ఆర్, బీ.. టాక్స్‌పై బీజేపీ దగ్గర ఆధారాలున్నాయని తేల్చిచెప్పారు. ఎమ్మెల్యే రాజగోపాలరెడ్డి ఇంటికి సీఎం రేవంత్ పోగానే.. కోమటిరెడ్డి వెంకటరెడ్డి అభద్రతాభావంలో ఉన్నారన్నారు. అవినీతి ఆధారాలు బయటకు వస్తున్నాయని.. డిప్యూటీ స్పీకర్ మల్లు భట్టి విక్రమార్క, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిలు సచివాలయంలో ఆరో అంతస్తును బంద్ చేయించారని మహేశ్వరరెడ్డి సెటైర్లు గుప్పించారు.

# స్థిరమైన ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యం

**మొదటిపేజీ తరువాయి**

తమ ప్రభుత్వం ఉగ్రవాదాన్ని కూకటి వేళ్లతో పేకలిస్తోందని స్పష్టం చేశారు. ఇంట్లో ఉన్న ఉగ్రవాదులను కూడా భద్రతా దళాలు హతమార్చాయని వివరించారు. ప్రధాని మోదీ గురువారం నాడు రిషికేష్‌లో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఆరు దశాబ్దాల తర్వాత జమ్ము కశ్మీర్‌లో ఆర్టికల్ 370 రద్దు చేశామని ప్రధాని మోదీ వివరించారు. ట్రిపుల్ తలాక్ చట్టాన్ని రద్దు చేశామని పేర్కొన్నారు. లోక్ సభ స్థానాలు, అసెంబ్లీ స్థానాల్లో మహిళ నేతలకు రిజర్వేషన్ కల్పించామని ప్రధాని మోదీ గుర్తుచేశారు. ఒకవేళ కాంగ్రెస్ పార్టీ అధికారంలో కొనసాగితే వన్ ర్యాంక్ వన్ పెన్షన్ అమల్లోకి వచ్చేది కాదని వివరించారు. మాజీ సైనిక ఉద్యోగులకు రూ.500 కోట్లు ఇస్తామని కాంగ్రెస్ పార్టీ ప్రకటన చేసింది. తమ ప్రభుత్వం ఇప్పటికే రూ.1 లక్ష కోట్లను సైనికుల ఖాతాల్లో జమ చేసిందని మోదీ వివరించారు. ఉత్తరాఖండ్‌కు చెందిన 3500 మంది మాజీ సైనిక ఉద్యోగ కుటుంబాలు ఉన్నాయని వివరించారు. సైనికులకు బుల్లెట్ ప్రూఫ్ జాకెట్లను అందజేశామని ప్రధాని మోదీ పేర్కొన్నారు. అత్యాధునికి రైఫిళ్లను సమకూర్చామని ప్రకటించారు.

# విధి రాత కనికట్టు కష్టాల కోసమే పుట్టినట్టు



**మొదటిపేజీ తరువాయి**

అడుగుపెట్టిన నాటి నుండే మెట్టినింట్లో ఆడపడుచుల రూపంలో చిత్ర హింసలు మొదలయ్యాయి. పెళ్ళైన మూడవ రోజున కట్టుకున్న భర్త వేరొక మహిళతో తన ఇంట్లోనే కాపురం పెట్టాడు . ఇటు ఆడపడుచులు ,అటు వివాహేతర సంబంధం పెట్టుకున్న మహిళ, తాగుబోతు భర్త మధ్యలో శారీరకంగా మానసికంగా కుంగిపోయింది . ఎటు వెళ్లాలో తెలియదు. ఈ నరకం నుంచి ఎలా బయట పడాలో తెలియదు. అంతలోనే నెల తప్పిందని తెలియడంతో రాజి కి వచ్చి మానసికంగా చచ్చిన ఇంకొకరికి ప్రాణం పోయాలని తట్టుకొని నిలిచింది . కానీ అంతలోనే పసరు మందు తాగించి గర్భం పోవడానికి కారణమయ్యారు రాక్షసులు . మెట్టినింటి పై విరక్తి తో పుట్టినింటికి వచ్చి జరిగినదంతా బోరున విలపిస్తూ తల్లిదండ్రులకు వివరించించి . 2017లో భర్త, ఆడపడుచులు తాము ఎలాంటి ఇబ్బంది పెట్టమని పెద్ద మనుషుల సమక్షం లో చెప్పి తిరిగి తీసుకెళ్లారు. నమ్మి మళ్ళీ మెట్టినింట్లో అడుగుపెట్టిన సంధ్య కి తెలియదు రాక్షస గుహలోకి వెళ్తున్నాని.పగ పెంచుకున్న ఆడపడుచులు , భర్త , మొదటి రోజునుండి కొట్టడం మొదలు పెట్టారు సూటి పోటీ మాటలతో , నానా రకాలుగా చిత్ర హింసలకు గురిచేశారు . తల్లి తండ్రులకు భారం కాకూడదని , ఓర్చుకుంటూ సంసారాన్ని నెట్టుకొంచింది . కానీ శారీరకంగా చిత్రహింసలు భరించలేక ప్రాణాలను కాపాడుకోవడానికి తప్పించుకొని పోలీస్ లను ఆశ్రయించింది . పోలీస్ లు సంతోష్ కి కౌన్సిలింగ్ ఇవ్వడంతో సంతోష్ 2019 లో హైదరాబాద్ తీసుకువెళ్లాడు . ఇకనైనా మారతాడు అనుకోని నమ్మి వెళ్ళింది.

కొన్ని నాళ్ళకి మళ్లీ నెల తప్పిందని తెలియగానే అదనపు కట్నం కోసం భర్త , ఆడపడుచులు వేధించడం మొదలు పెట్టారు . లేదంటే నిజంగానే చంపేస్తాం అని బెదిరించి మోహం కమిలి పోయేలా కొట్టారు . కడుపులో అందరు కలిసి కాళ్లతో తన్నారు . రెండవ సారి సైతం ప్రెగ్నెన్సీ పోయింది . అమ్మ నాన్న లని ఇబ్బంది పెట్టకూడదని భావించి ఎవరికీ చెప్పకుండా సంధ్య అనుదినం నరకాన్ని అనుభవించింది . కొన్నాళ్ళకి మూడవ సారి గర్భం దాల్చించి . నిత్యం అవమానాలు , ఆడపడుచుల పైశాచికత్వం లో నలిగిపోతున్న సంధ్య కి నెలలు నిండాయి . అదనపు కట్నం కోసం వేధింపులు,కొట్టడం మొదలయ్యాయి. కడుపులో బిడ్డను ఎక్కడ చంపేస్తారో అని బయపడి అమ్మ నాన్న ల దగ్గరికి చేరింది. 2021 ఏప్రిల్ లో పండంటి పాపకి జన్మనిచ్చింది . నరకం లో నుంచి బయటపడి ఇంకొకరికి ప్రాణం పోశానన్న సంతోషం లో అన్నిటిని మరిచి పోయి పాప తో జీవితాన్ని గడుపుతానని అనుకుంది.

మరోసారి విధి వైపరీత్యాన్ని తెలుసుకోలేకపోయింది. కష్టాల్లో నే గడపాలని రాసి పెట్టిన్నట్టుగా... పాప కి కాలేయ సమస్య ఉందని వైద్యులు చెప్పడం తో ఒక్కసారిగా గుండె ఆగినట్టైయింది . పాప పుట్టిందని తెలిసినా కనీసం భర్త, ఆడపడుచులు చూడడానికి రాలేదు . కడివెడు దుఃఖం తో తిరగని ఆస్పత్రి లేదు. చివరికి రైన్ బో లో వైద్యం కోసం పాపని చేర్పించారు. రూ 8 లక్షలు ఖర్చు చేస్తే బ్రతుకుతుందంటే తెలిసిన వాళ్ళ కాళ్ళా వేళ్ళా పడి అప్పు చేసి పాపకి వైద్యం చేయించింది . కానీ కొన్ని నాళ్ళకి మళ్ళీ కాలేయ సమస్య ఎదురైంది . వైద్యులు కాలేయ దానం చేయాలి, వేరే మార్గం లేదంటే తిరగని ఆసుపత్రి లేదు . సహాయం కోసం ఎక్కని మెట్టు లేదు . ఈ సారి ఎలాగైనా పాప ని బ్రతికించాలని తాను చనిపోయిన పర్వాలేదని భావించి తన కాలేయంలో కొంత భాగాన్ని త్యాగం చేసి పాపకి ఇచ్చింది . దేవునికి కరుణ లేదో సంధ్య నిత్యం కన్నీరు తో ఉండాలని రాసి ఉందేమో కానీ . పాప ను దక్కించుకోలేక పోయింది . కడుపు కోతని ఆపుకోలేక పోయింది . ప్రపంచం అంత ఒక్కటి నేను ఒక్కటి అని మిగిలిపోయింది . సంధ్య అరిచే అరుపులకు ఏడ్చే ఆర్థ నాదాలకు అంతులేకుండా పోయింది. భర్త కి బంధువులకి కబురు పెట్టినా కసాయి తండ్రి కనీసం చూడడానికి కూడా రాలేదు . పుట్టెడు దుఃఖం లో పాపని దేవుని దగ్గరికి సాగనంపింది .ఆపై తన ఆరోగ్య సమస్యలు వెంటాడం మొదలయ్యాయి.

తన కాలేయం కొన్ని రోజులకు యదా స్థితి లోకి వస్తుందని వైద్యులు చెప్పారు . కానీ ఆరోగ్య సమస్యల వల్ల తన కాలేయం అభివృద్ధి కాలేదు . రోజు గుప్పెడు మందు బిళ్లలతో నే కడుపు నింపుకుంటుంది . ఇంతలోనే భర్త మరణ వార్త. ఇక ఏడవడానికి ఒంట్లో ఓపిక , కంట్లో నీటి చుక్క కూడా లేదు . ఏమైందో తెలియదు కనీసం చివరి చూపుకి కూడా నోచుకోలేదు . తన భర్త పేరు మీద కాచి గూడ లో ఉన్న ఇల్లు ఆడపడుచులు వారి పేరు మీద మార్చుకున్నారు. పుట్టింటివారు ఇచ్చిన 10 తులాల బంగారం , సామాన్లు కూడా వారి దగ్గరే ఉన్నాయి.భర్త ఎలా చనిపోయాడో కూడా తనకు తెలియకుండా పోయింది . భర్త నుండి భార్యకు రావలసిన ఎలాంటి లావాదేవీ లు కూడా సంధ్య కి రానివట్లేదు ఆడపడుచులు . ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి ఆసుపత్రుల చుట్టూ తిరుగుతూ, తనకి జరిగిన అన్యాయానికి పోలీస్ స్టేషన్ ల చుట్టూ. కోర్టుల చుట్టూ తిరుగుతున్నది. తనను చిత్ర హింసలు పెట్టిన ఆడపడుచులు సి హెచ్ పద్మ , సెల్వ కవితలకు శిక్ష పడాలని. తన భర్త ఇల్లు తనకు రావాలని ఒంటరిగా పోరాడుతోంది. తన జీవితాన్ని చెబుతుంటే విన్నవారి గుండెలు తరుక్కుపోతున్నాయి. కాగా మహిళా సంఘాలు సంధ్య కు అండగా నిలిచి ఆర్థికంగా, ఆరోగ్యంగా నిలదొక్కుకునేలా కృషి చేయాల్సిన అవసముంది.

# తెలంగాణలో కొన్నిచోట్ల ఈదురుగాలతో వర్షం

**మొదటిపేజీ తరువాయి**

కొన్ని జిల్లాలలో ఉరుములు, మెరుపులతో పాటు గంటకు 30 నుండి 40 కి. మీ. వేగంతో వీచే ఈదురుగాలులతో కూడిన తేలికపాటి నుండి మోస్తారు వర్షాలు అక్కడ అక్కడ కురిసే అవకాశం వుంది. తెలంగాణలోని ఆదిలాబాద్, కొమురం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లోని కొన్ని ప్రదేశాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన గాలులు 30 నుంచి 40 కిలో మీటర్ల వేగంతో వీచే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. హైదరాబాద్ లో ఆకాశం పాక్షికంగా మేఘావృతమై ఉంటుంది. గరిష్ఠ, కనిష్ఠ ఉష్ణోగ్రతలు వరుసగా 37 డిగ్రీలు, 25 డిగ్రీలుగా ఉండే అవకాశం ఉంది. ఉపరితల గాలులు గంటకు 6 నుంచి 10 కిలో మీటర్ల వేగంతో నైరుతి దిశగా ఉండే అవకాశం ఉంది. నిన్న గరిష్ఠ ఉష్ణోగ్రత 35.8 డిగ్రీలు, కనిష్ఠ ఉష్ణోగ్రత 24.9 డిగ్రీలుగా నమోదైంది. 69 శాతంగా గాలిలో తేమ శాతం నమోదైంది. ఆంధ్రప్రదేశ్, యానాంలో దిగువ ట్రోపో ఆవరణలో ఆగ్నేయ దిశగా గాలులు వీస్తున్నాయి. ఈ ప్రభావంతో ఉత్తర కోస్తాంధ్ర, యానం ప్రాంతాల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశం ఉంది. ఉరుములుతో కూడిన మెరుపులు, ఈదురుగాలులు 30 నుంచి 40 కిలో మీటర్ల వేగంతో ఒకటి లేదా రెండు చోట్ల సంభవించే అవకాశం ఉంది. వేడి తేమ, అసౌకర్యమైన వాతావరణం ఒకటి లేదా రెండు చోట్ల ఏర్పడే అవకాశం ఉంది. దక్షిణ కోస్తాంధ్రలో వాతావరణం పొడిగా ఉండే అవకాశం ఉంది. వేడి, తేమ, అసౌకర్యమైన వాతావరణం ఒకటి లేదా రెండు చోట్ల ఏర్పడే అవకాశం ఉంది. రాయలసీమలోనూ వాతావరణం పొడిగా ఉండే అవకాశం ఉంది. వేడి, తేమ, అసౌకర్యమైన వాతావరణం ఒకటి లేదా రెండు చోట్ల ఏర్పడే అవకాశం ఉంది.

# కాళేశ్వరానికి తాత్కాలిక మరమ్మత్తులు

**మొదటిపేజీ తరువాయి**

మరమ్మతులు చేసి.. వర్షాకాలంలో నీటిని నిల్వ చేయడంపై ఈఎన్సీ ప్రాజెక్టుల ఇంజనీర్లతో సమీక్షించారు. ఇప్పటి వరకు జరిగిన అంశాలను పక్కనపెట్టి.. తాత్కాలిక మరమ్మతులు చేసి నీటిని నిల్వ చేయడంపై దృష్టి సారించాలని ఈ సందర్భంగా నీటి పారుదల శాఖ ప్రతిపాదించింది. అయితే తాత్కాలిక మరమ్మతుల్లో భాగంగా ఏయే పనులు చేపట్టాలి, ఏ పని ఎంత చేయాలి, ధరలు ఎంత, పనులకు డిజైన్లు ఎవరిస్తారని కాంట్రాక్ట్ సంస్థల ప్రతినిధులు ప్రశ్నించినట్టు తెలిసింది. మూడు బ్యారేజీలు, పంపుహౌస్‌లకు కలిపి సుమారు రూ.600 కోట్లకు పైగా బిల్లులు పెండిరగ్‌లో ఉన్నాయని, డిఫెక్ట్ లయబిలిటీ పీరియడ్‌లో ఏమైనా సమస్య వస్తే చేయడం వేరని.. ఆపరేషన్స్ అండ్ మెయింటెనెన్స్‌కు మూడేండ్లుగా బిల్లులు చెల్లించకపోతే ఏం చేయగలమని వారు చెప్పినట్లు తెలిసింది. దీనిపై సమావేశంలో చర్చ జరిగినట్లు తెలిసింది. ’బ్యారేజీల పటిష్ఠానికి సంబంధించిన పరీక్షలు చేయలేదు. నీటిని పూర్తిగా తొలగించడం ఇదే మొదటిసారి. రెండు బ్యారేజీల్లో ఇసుక మేట వేసి ఉంది. బ్యారేజీలు కట్టి రిజర్వాయర్లలాగా వినియోగించడం వల్ల సమస్యలు వచ్చాయనే అభిప్రాయాన్ని కొందరు వ్యక్తం చేసినట్టు తెలిసింది. మేడిగడ్డ బ్యారేజీ ఏడో బ్లాక్‌కు షీట్ పైల్స్ వేసి గ్రౌటింగ్ చేయాలని, రాఫ్ట్ కింద గుంతలు ఏ మేరకు ఉన్నాయో నిర్ధారించుకొని చర్యలు తీసుకోవాలని నీటిపారుదల శాఖ ఇంజినీర్లు కోరినట్టు తెలిసింది. పంపుహౌస్‌లు మళ్లీ మునగకుండా ఏం చేయాలన్న దానిపైనా సమావేశంలో చర్చించినట్టు తెలిసింది. బ్యారేజీల దిగువన నీటి వేగానికి తగ్గట్టుగా చర్యల విషయంలో డ్యాం సేఫ్టీ అథారిటీ సిఫారసుల ఆధారంగా శాస్త్రీయంగా పనులు చేపట్టాలని కొందరు సూచించినట్టు తెలిసింది. అయితే ఏయే మరమ్మతులు చేయాల్సి ఉంటుంది, ఎంత వ్యయమవుతుంది, దాన్ని ఎవరు భరించాలనేది తేలకుండా ప్రస్తుతం ముందుకెళ్లే అవకాశం లేదని తెలుస్తోంది.

# మద్దతు ధరలు.. ఉద్యోగాల కల్పన ఏమయ్యింది

**మొదటిపేజీ తరువాయి**

సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ’ధరల పెరుగుదలతో సామాన్యులు అరిగోసలు పడుతున్నారు. ద్రవ్యోల్బణాన్ని కట్టడి చేసి ధరలు అదుపులోకి తేవాలని మహిళలు డిమాండ్ చేస్తున్నా కేంద్రంలోని బీజేపీ పెద్దలు పట్టించుకోవట్లేదు. మరోవైపు రైతులు ఎంఎస్‌పీ కోసం డిమాండ్ చేస్తుండగా.. మరోవైపు యువత ఉద్యోగాలు ఇవ్వండి అని కోరుతున్నారు. వారి ఆకాంక్షలను కేంద్రం పట్టించుకోవట్లేదు. దేశంలో ప్రధానంగా ఉన్న నిరుద్యోగం, ద్రవ్యోల్బణం వంటి సమస్యలను మీడియా చూపించదు. రాబోయే లోక్‌సభ ఎన్నికల్లో రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలి. ప్రజాసంక్షేమాన్ని మరిచిని బీజేపీకి ఓటుతో బుద్ధి చెప్పాలి. ఇది వెనుకబడిన, దళితులు, గిరిజనులు, సాధారణ వర్గాల ప్రజల ఎన్నిక. దేశంలోని అతిపెద్ద మీడియా సంస్థల యజమానుల జాబితాలో వెనుకబడిన, గిరిజన, దళిత, మైనారిటీ వర్గాలకు చెందిన వ్యక్తులు కనిపించరు. మీడియాను కేవలం 15`20 మంది మాత్రమే నియంత్రిస్తున్నారు. వారు ప్రధాని మోదీనే పగలు, రాత్రి చూపిస్తున్నారు. వారికి ప్రజా సమస్యలు పట్టవు. అందుకే సమస్యలను చూపించరు’ అని రాహుల్ విమర్శించారు. ఎలక్టోరల్ బాండ్ల ద్వారా బడా పారిశ్రామికవేత్తల నుంచి బీజేపీ డబ్బులు తీసుకుంటోందని రాహుల్ ఆరోపించారు. అదే సమయంలో కాంగ్రెస్ పార్టీ బ్యాంకు ఖాతాలను స్తంభింపజేశారని అన్నారు.

# దేశవ్యాప్తంగా రంజాన్ వేడుకలు



**మొదటిపేజీ తరువాయి**

చిన్నా పెద్దా తేడాలేకుండా ఒకరికొకరు ఆలింగనం చేసుకొని రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ముస్లింల ప్రార్థనలకు ఎటువంటి ఇబ్బందీ లేకుండా స్థానిక పోలీసులు పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు. పలు చోట్ల ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. మత సామరస్యానికి ప్రతీకగా నిలిచే రంజాన్ పండుగ వేడుకలు భాగ్యనగరంలో ఘనంగా నిర్వహించుకున్నారు. రంజాన్‌ను పురస్కరించుకుని చార్మినార్ మక్కా మసీదు వద్ద ముస్లిం సోదరులు ప్రార్థనల్లో పాల్గొన్నారు. పండుగ నేపథ్యంలో ఎలాంటి ఆటంకాలు జరుగకుండా చార్మినార్ పరిసర ప్రాంతాల్లో పోలీసులు పటిష్ట భద్రతా చర్యలు ఏర్పాటు చేశారు. చార్మినార్ వద్ద 200 మంది లా అండ్ ఆర్డర్, టాస్క్ ఫోర్స్ పోలీసులు భద్రతా విధుల్లో ఉన్నారు. చార్మినార్ పరిసరాలో ట్రాఫిక్ ఆంక్షలు, పలు ప్రాంతాల్లో ప్రత్యేక పార్కింగ్ స్థలాలు ఏర్పాటు చేశారు. అటు మిరాలం ఈద్గాలో సామూహిక ప్రార్థనలు చేపట్టారు. పెద్ద సంఖ్యలో ముస్లిం సోదరులు ప్రార్థనల్లో పాల్గొన్నారు. అంతకు ముందు ఉదయం హైదరాబాద్ సీపీ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి మిరాలం ఈద్గా కు చేరుకుని.. అక్కడి భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించారు. 10:30 గంటలకు ప్రార్థనలు ముగియనున్నాయి. బాంబ్ అండ్ డాగ్ స్క్వాడ్‌తో ముమ్మర తనిఖీలు నిర్వహించారు. మరోవైపు రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని హైదరాబాద్‌లో పలు చోట్ల ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. ముస్లిం సోదరుల ప్రార్థనల నేపథ్యంలో మీరాలంమండి ఈద్గా, మాసబ్‌ట్యాంక్ హాకీ గ్రౌండ్ పరిసరాల్లో ఉదయం 8 గంటల నుంచి 11:30 ట్రాఫిక్ ఆంక్షలు అమలులో ఉండనున్నాయి. పురానాపూల్, కామాటిపురా, కిషన్‌బాగ్ వైపు నుంచి ఈద్గా వైపునకు వచ్చే వాహనాలను బహదూర్‌పురా క్రాస్‌రోడ్స్ వరకే అనుమతి ఇచ్చారు. ప్రార్థనలకు వచ్చే వారి వాహనాలను జూపార్క్ ఓపెన్ ప్లేస్‌లో పార్కింగ్ చేసుకోవాలని పోలీసులు సూచించారు. శివరాంపల్లి, దానమ్మహట్స్ వైపునకు వచ్చే వాహనాలను దానమ్మహట్స్ క్రాస్‌రోడ్స్ వైపు వరకే వాహనాలకు అనుమతి ఇచ్చారు. వీరికి మోడరన్ సా మిల్, మీరాలం ఫిల్టర్ బెడ్, సూఫీ కార్స్ వద్ద పార్కింగ్ స్థలం కేటాయించారు.

# ఎమ్మెల్సీ కవితకు మరో షాక్



**మొదటిపేజీ తరువాయి**

లిక్కర్ కేసుకు సంబంధించి కవితను ప్రశ్నించేందుకు సీబీఐ అధికారులు కోర్టును ఆశ్రయించగా.. న్యాయస్థానం అందుకు అనుమతి ఇచ్చింది. దీంతో ఈ నెల 6న కేంద్ర దర్యాప్తు సంస్థ ఆమెను ప్రశ్నించింది. ఇదే కేసులో గతంలో ఆమెను సీబీఐ ప్రశ్నించింది. తాజాగా, కవితను కస్టడీలోకి తీసుకుంటున్నట్లు ప్రకటించింది. లిక్కర్ స్కాం కేసులో ఢల్లీ సీఎం కేజ్రీవాల్ తో కలిసి ఆమె కుట్రలు పన్నారని సీబీఐ ఆరోపించింది. ఈ క్రమంలో కవితను జ్యుడీషియల్ కస్టడీ నుంచి సీబీఐ హెడ్ క్వార్టర్స్ కు తరలించనున్నారు. మరోవైపు, కవిత రెగ్యులర్ పిటిషన్ పై ఈ నెల 16న విచారణ జరగనుండగా.. తాజాగా సీబీఐ కస్టడీలోకి తీసుకోవడం సంచలనంగా మారింది. లిక్కర్ స్కాంకు సంబంధించి మనీ లాండరింగ్ కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితను మార్చి 15న ఈడీ అధికారులు అరెస్ట్ చేశారు. ఆ తర్వాత ఆమెను ఢల్లీ రౌస్ అవెన్యూ కోర్టులో హాజరుపరచగా.. కోర్టు మార్చి 26 వరకూ ఈడీ కస్టడీకి అప్పగించింది. అనంతరం కస్టడీ గడువు ముగియడంతో కోర్టు కవితకు జ్యుడీషియల్ కస్టడీ విధించింది. దీంతో ఆమెను తీహార్ జైలుకు తరలించారు. రెండు రోజుల క్రితం మళ్లీ కోర్టులో హాజరు పరచగా.. ఆమె జ్యుడీషియల్ కస్టడీని మరో 14 రోజులు పొడిగించింది. దీంతో ఆమె ఈ నెల 23 వరకూ తీహార్ జైలులోనే ఉండనున్నారు. మరోవైపు, కవిత రెగ్యులర్ బెయిల్ పిటిషన్ పై ఈ నెల 16న విచారణ జరగనుంది. ఢల్లీ లిక్కర్ స్కాం కేసులో రోజుకో కీలక పరిణామం చోటు చేసుకుంటోంది. తనకు మధ్యంతర బెయిల్ ఇవ్వాలని కవిత దాఖలు చేసిన పిటిషన్ ను రౌస్ అవెన్యూ కోర్టు ఈ నెల 8న కొట్టేసింది. చిన్న కుమారుడికి పరీక్షలు ఉన్నందున ఈ నెల 16 వరకూ మధ్యంతర బెయిల్ ఇవ్వాలని కవిత పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్ పై విచారణ జరిపిన న్యాయస్థానం.. ఏప్రిల్ 4న తీర్పును రిజర్వ్ చేసింది. అనంతరం ఈ నెల 8న దీనిపై తీర్పు వెలువరించింది. ఇక, ఈ కేసుకు సంబంధించి సీబీఐ అధికారులు కవితను గతంలోనే హైదరాబాద్ లో విచారించారు. ఈడీ కేసులో తీహార్ జైలులో ఉన్న అనంతరం ఆమెను కోర్టు అనుమతితో ఈ నెల 6న ప్రశ్నించారు. తాజాగా, ఆమెను తీహార్ జైలు నుంతి తమ కస్టడీలోకి తీసుకున్నారు.

# మోసపోయామని... గోసపడుతున్న ప్రజలు

- గిరిజన తండాల అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ
- ఖమ్మం అసెంబ్లీ సెగ్మెంట్లో తాండ్ర వినోద్ రావు ముమ్మర ప్రచారం

**ఖమ్మం (నినాదం న్యూస్):** రెండు సార్లు బీఆర్ఎస్, తాజాగా కాంగ్రెస్ మోసపూరిత మాటలకు బలై ప్రజలు గోసపడు తున్నారని ఖమ్మం బీజేపీ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు అన్నారు. ఇక తమను ఆదుకోవాల్సింది నరేంద్ర మోడీ నేతృత్వం లోని బీజేపి మాత్రమేనని ప్రజలు బహిరంగంగా చెబుతున్నారని ఆయన చెప్పారు. నియోజకవర్గంలో గిరిజనుల అభివృ ద్ధిపై ఈ గడ్డబిడ్డగా ప్రత్యేక శ్రద్ధ వహిస్తానని హామీ ఇచ్చారు. జిల్లా బీజేపీ అధ్యక్షుడు గల్లా సత్యనారాయణ తదితర నాయ కులతో కలిసి ఖమ్మం అసెంబ్లీ సెగ్మెంట్ లో గురువారం జరిపిన ఎన్నికల పర్యటనలో ఆయన పలు గ్రామాల్లో ప్రసంగిం చారు. ముందుగా, రఘునాథపాలెం మండలంలో మండల అధ్యక్షులు కోట్లపల్లి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో నాయకులతో కలిసి వినోద్ రావు స్థానిక శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వినోద్ రావు మాట్లాడుతూ– గత పాలకుల నిర్లక్ష్యం వల్ల ఖమ్మం నియోజకవర్గం ఎంతో వెనకపడిపోయిందన్నారు. తనకు ఈసారి అవకాశం ఇస్తే ఎన్నడూలేని విధంగా అభివృద్ధి చేసి చూపిస్తానని చెప్పారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని దక్షిణ అయోధ్యగా పిలవబడే భద్రాచలం దేవస్థానాన్ని ప్రత్యేక నిధులతో అభివృద్ధి చేస్తానని ఆయన తెలిపారు. ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గంలో కూడా మోడీ ప్రభంజనం ఉందనీ, రాబోయే ఎన్నికల్లో తనని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా ఎస్సీ మోర్చా నాయకులు ఈర్జాల రాంబాబు , మండల కార్యదర్శి బాలాజీ, ఎస్టీ మోర్చా నాయకులు హరీష్ , మండల నాయకులు ఐల నరేష్ , బూత్ నాయకులు నాగేశ్వరరావు , హరిలాల్, రమేష్, ప్రసాద్, స్వామి దాస్, తదితర నాయకులు పాల్గొన్నారు. రఘునాథపాలెం మండలం వేపకుంట్ల గ్రామం నుండి చేరువుకొమ్ము తండా వెళ్లే దారిలో ఉపాధి హామీ కూలీలను కలుసుకున్నారు. ఈ సందర్భంగా కేంద్రంలో నరేంద్రమోదీ ప్రభుత్వం ఉపాధి హామీ కూలీలకు రోజువారీ వేతనం రెండు వందల రూపాయల నుండి మూడు వందల రూపాయలు పెంచారని తెలిపారు. ఉపాధి హామీ మహిళా కూలీలతో వినోద్ రావు ముచ్చటిస్తూ కేంద్రంలో నరేంద్ర మోడీ మహిళలకు ఇస్తున్న పథకాలు అవి అమలు అవుతున్న తీరు గురించి వారికి వివరించారు. చేరువుకొమ్ము తండాలో పర్యటించారు. తండాలో ఇంటింటికి వెళ్లి కేంద్రంలో మోడీ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పథకాలను వివరించారు. కరోనా కష్టకాలంలో ప్రజలందరికీ ఉచిత వాక్సిన్ ఇచ్చిన ఘనుడు మన నరేంద్ర మోడీ గారు అని ఆయన తెలిపారు. గణేశ్వరం, చింతగుర్తి, ఈర్లపూడి, పంగిడి గ్రామస్థులతో మాట్లాడుతూ అభివృద్ధిలో దేశం ఎలా దూసుకుపోతుందో ప్రజలందరూ గమనిం చాలన్నారు. అనంతరం పంగిడి గ్రామానికి చెందిన నూతన వధూవరులు బానోత్ చందర్ నాయక్ శ్రావ్యలను ఆశీర్వదించారు. రాంక్యాతండాలో ప్రజలు ఘన స్వాగతం పలికారు. అక్కడి ఉపాధి హామీ కూలీలు, వ్యవసాయ దారులు మరియు యువకులతో మాట్లాడుతూ – ఇప్పటివరకు ఖమ్మం నుండి పార్లమెంట్ కు ఎన్నికైన ఏ ఒక్క నాయకుడు కూడా కేంద్ర ప్రభుత్వం నుండి నిధులు తెచ్చిన దాఖలాలు లేవన్నారు. ఈసారి ఖమ్మం పార్ల మెంట్ అభ్యర్థిగా తనని అత్యధిక మెజారిటీతో గెలిపిస్తే కేంద్రం నుండి ప్రత్యేక నిధులు తీసుకొచ్చి గిరిజన తండాలు అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. బూడిదంపాడు పర్యటనలో సర్పంచ్ ఇంతకుముందు ఉత్తమ సర్పంచ్ అవార్డు పొందిన నాగుల్ మీరా సాహెబ్ ని కలిసి వారికి రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు.



**-పూలేకు నివాళులు...** మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా ఖమ్మం టౌన్ లో వినోద్ రావు ఆ మహనీయుని విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. బీజేపీ అభ్యర్థి వెంట జిల్లా నాయకులు సన్నె ఉదయ్ ప్రతాప్, అల్లిక అంజయ్య, శ్యాం రాథోడ్, చావా కిరణ్, పోట్లపల్లి నాగేశ్వరరావు ఉన్నారు.

## భారతీయ బౌద్ధ మహాసభ, భూపాలపల్లి జిల్లా శాఖ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు భాపూలే 197వ జయంతి వేడుకలు



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 11 నినాదం న్యూస్ :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన మహాత్మ జ్యోతిరావు బాపులే జయంతి వేడుకల్లో భారత బౌద్ధ మహాసభ ప్రజా సంఘాలు బీసీ సంఘాలు నాయకులు మాట్లాడుతూ మహారాష్ట్ర లోని పూనే నగరం లో 1827 ఏప్రిల్ 11 న మహాత్మ జ్యోతి బా పూలే జన్మించారు.ఒకసారి తన స్నేహితుని పెళ్లి లో తనకు జరిగిన అవమానానికి బాధపడ్డ పూలే తన తండ్రి ద్వారా అవమానానికి కారణం కులం అని తెలుసుకోవడం జరిగింది.కుల వ్యవస్థ వలననే నిమ్న వర్గాలు చదువుకు దూరం అయ్యారని, చదువుకు దూరం కావడం వలననే ఇన్ని కష్టాలు అనుభవిస్తున్నారని భావించి వారికి చదువు నేర్పడం వలననే కుల సమస్య కొంత రూపు మాపొచ్చు అని భావించారు 1848లో నిమ్న వర్గాలకు మొట్ట మొదటి స్కూల్ ను స్థాపించి స్వయంగా వారి భార్యనే అందులో ఉపాధ్యాయురాలు ని చేశారు.1852 వరకు పూలే గారు పూనే చుట్టూ పక్కల 15బడులను తెరిచారంటే ఆయన విద్య కోసం పడిన తపన ఎంతనో మనకు అర్థం అవుతుంది. అంతే కాకుండా అతిచిన్న వయసులో భర్త చనిపోయిన అగ్రవర్ణ మహిళలకు పునర్వివాహాలు జరిపించారు .వారికి పుట్టిన పిల్లలను తనకు అప్పజెప్పాలని కోరారు.సత్యశోధక్ సమాజ్ ను స్థాపించి ఆదర్శ వివాహాలు జరిపించారు.సతీ సహగమనం ను పూర్తిగా వ్యతిరేకించి ఆ దురాచారాల కు వ్యతిరేఖంగా పోరాటం చేశారు. ఈ పోరాటాన్ని అర్థం చేసుకున్న రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ మహాత్మ జ్యోతిభ పూలే ను గురువు గా ప్రకటించారు.పూలే ,ఈ ఆధునిక భారత దేశ మొదటి సంఘా సంస్కర్త గా ఆయన పుట్టిన 197ఏళ్ల తరువాత కూడా ఈ దేశ ప్రజలచే కోనియాడబడటం చాల సంతోషకరం. అని సంఘ నాయకుడు తెలిపారు. కార్యక్రమంకు భారతీయ బౌద్ధ మహాసభ ,జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షులు డాక్టర్ వినోద్ అధ్యక్షత వహించగా పలువురు వక్తలు మాట్లాడారు.జిల్లా అధ్యక్షులు కోల శ్యామ్ ,కార్యదర్శి బుర్రి శివరాజ్,కోశాధికారి రామిళ్ల రవి,సలహాదారు ముద్దమల్ల భార్గవ్,జిల్లా నాయకులు కోడెపాక శంకర్, కృష్ణస్వామి, లక్పతి నాయక్, సన్నీ ముదిరాజ్ ,మాజీ జోగుల సమ్మయ్య,ప్రజా సంఘాల నాయకులు పీక కిరణ్,బీసీ సంఘాల నాయకులు గట్ల రాజన్న తదితరులు పాల్గొన్నారు.

## కరీంనగర్లో కాంగ్రెస్ పార్టీకి అభ్యర్థి కరువైందు

### మీడియా సమావేశంలో బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి రాణి రుద్రమ



**కరీంనగర్, ఏప్రిల్ 11(నినాదం న్యూస్):** మంత్రి పొన్నం ప్రభాకర్ కొండగట్టు అంజ న్న మొక్కు తీర్చుకోవడానికి వెళ్లి , పుణ్యక్షేత్రం వద్ద అసత్య వ్యాఖ్యలు చేశారని , ఆయన ఫ్రస్టేషన్లో ఉండి రాజకీయ అజ్ఞానిలా మాట్లాడుతున్నారని, నోరు ఉంది కదా అని మంత్రి పొన్నం ఏది పడితే అది మాట్లాడితే కెసిఆర్ కు పట్టిన గతే పడు తుందని, గతంలో కెసిఆర్ ఆంజనేయ స్వామి సాక్షిగా అబద్ధాలు మాట్లాడారని, అందుకే ఆయన ముఖ్యమంత్రి మంత్రి పదవి పోయిందని, మంత్రి పొన్నం పోస్టు కూడా ఊస్ట్ అవుతుందని, కొండగట్టు అంజన్న స్వామి తో జాగ్రత్త అని బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి రాణి రుద్రమ అన్నారు. గురువారం జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. అసలు కాంగ్రెస్ పార్టీకి కరీంనగర్లో ఎంపీఅభ్యర్థి కరువైందన్నారు. అందుకే మంత్రి పొన్నం ప్రభాకర్ ఫ్రస్టే షన్లో ఉండి పిచ్చిపట్టినట్లు మాట్లాడు తున్నారన్నారు. ఎంపీ బండి సంజయ్ అభివృద్ధి గురించి మాట్లాడే ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన6 గ్యారెంటీ లపై శ్వేత పత్రం విడుదల చేయాలన్నారు. ఎంపీ బండి సంజయ్ కుమార్ దాదాపు 12 వేల కోట్ల రూపాయల అభివృద్ధి పనులు కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో చేయించారని, వాటికి సంబంధించిన వివరాలతో ఓ పుస్తకాన్ని ముద్రించి ఇంటింటికి పంపిణీ చేశారని తెలిపారు. మంత్రి పొన్నం ప్రభాకర్ కు ఆ పుస్తకాన్ని చదివితే బండి సంజయ్ చేసిన అభివృద్ధి ఏంటో తెలుస్తుందన్నారు. మంత్రి పొన్నంకు పుస్తకాన్ని పోస్టులో పంపిస్తామని, కళ్ళు సరిగా కనకబడకపోతే కళ్లద్దాలు పెట్టుకుని చదవాలని, లేకుంటే సహాయకులతో చదివించుకుంటే బండి సంజయ్ అభివృద్ధి పనులవిషయం అర్థమవు తుందన్నారు. పొన్నం పనికిమాలిన రాజకీయాలు మానుకొని, ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీల అమలుపై , అభివృద్ధి పనులపై దృష్టి పెడితే మంచిదని ఆమెఈ సందర్భంగా అన్నారు. మీడియా సమావేశంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుగ్గిళ్ళపు రమేష్, మాజీ ఎంపీపీ వాసాల రమేష్, కరీంనగర్ అసెంబ్లీ కన్వీనర్ దుబాల శ్రీనివాస్, మీడియా కన్వీనర్ కటకం లోకేష్, జిల్లా అధికార ప్రతినిధులు బొంతల కళ్యాణ్ చంద్ర, ఎడమ సత్యనారాయణ రెడ్డి, జానపట్ల స్వామి, రాగి సత్యనారాయణ, బండ రమణారెడ్డి ,మామిడి రమేష్ , అవదుర్తి శ్రీనివాస్, పోరెడ్డి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## ఏటీఎం దొంగ అరెస్ట్ 60 వేల నగదు, కంటైనర్ స్వాధీనం

### ఎట్టకేలకు కేసును చేదించిన హుజురాబాద్ పోలీసులు



**జమ్మికుంట, ఏప్రిల్ 11( నినాదం న్యూస్) :** గత నెల 18న హుజురాబాద్ కోర్టు పరిసర ప్రాంతాల్లోని ఏటీఎం ధ్వంసం చేసి డబ్బులు ఎత్తుకెళ్లిన వారిలో ఒకరిని అరెస్ట్ చేసినట్లు హుజురాబాద్ ఏసీపీ శ్రీనివాస్ జి తెలిపారు. వారి వద్ద నుంచి రూ. 60 వేల రూపాయల నగదును, ఒక కంటైనర్ ను స్వాధీనం చేసుకున్నట్లు ఆయన వివరించారు. గురువారం హుజూరాబాద్ పోలీస్ స్టేషన్ లో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ,మార్చి 18వ తేదీన హుజురాబాద్ కోర్టు ఆవరణలో ఉన్న ఎస్బిఐ ఏటీఎం ను గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేసి అందులో నుంచిరూ. 8.64 లక్షలు దొంగిలించారని తెలిపారు. బ్యాంకు వారి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దొంగలను పట్టుకోవడానికి నాలుగు టీమ్ లను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. సీసీ ఫుటేజ్ ఆధారంగా నిరంతరం పోలీస్ టీములు కరీంనగర్, వరంగల్, సిద్దిపేట, హైదరాబాద్ ,కామారెడ్డి తదితర ప్రాంతాల్లో పరిశోధన చేసి ఒక అవగాహనకు వచ్చి నట్లు ఆయన తెలిపారు.సీసీ ఫుటేజ్ లో లభ్యమైన ఆధారాన్ని బట్టి ఈనెల 10వ తేదీన కరీంనగర్ నుండి హైదరాబాద్ కి వెళ్తున్న కంటైనర్ వాహనాన్ని ఆపి తనిఖీ చేయగా అందులో సీసీ ఫుటేజ్ లో కనిపించిన వ్యక్తి మాదిరిగా ఉండడంతో హర్యానాకు చెందిన ముషారఫ్ అదుపులోకి తీసుకున్నట్లు ఆయన తెలిపారు. ఆయనను విచారించగా తప్పు ఒప్పుకొని తన సోదరుడు సంపత్, ఢిల్లీకి చెందిన ఆఫ్తాబ్ ఉత్తరప్రదేశ్ కు చెందిన సాజిద్ హర్యానాకు చెందిన ఫరీద్ లతో కలిసి ఈ పని చేసినట్లు తెలిపారు. రాజస్థాన్ కు చెందిన తారిఫ్ రోడ్ వేస్ కు చెందిన కంటైనర్ తో ఈ దొంగతనాలు చేసే వాళ్ళని తెలిపారు. గురువారం ముషారఫ్ ను అరెస్ట్ చేసి అతని వద్ద నుంచి 60 వేల నగదును కంటైనర్ (ఆర్జె 11 జీబీ 73 70) ను స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు . పరారీలో ఉన్న మిగతా వారి కోసం అన్వేషణ చేస్తున్నట్లు తెలిపారు.

**పోలీస్ టీంకు ఏసీపీ ప్రశంసలు..** ఏటీఎం దొంగలను పట్టుకునేందుకు సీసీ ఫుటేజ్ ల ఆధారంగా తీవ్రంగా శ్రమించిన పోలీసు టీములను హుజురాబాద్ ఏసిపి శ్రీనివాస్ జి ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ టౌన్ సీఐ బొల్లం రమేష్ ఎస్సై సాంబయ్య గౌడ్ హెడ్ కానిస్టేబుల్ ఆర్ రాజేశ్వరరావు, హెడ్ కానిస్టేబుల్ నెల్లి మోహన్, కానిస్టేబుళ్లు అవినాష్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవడమే జ్యోతి బాపూలేకు ఘనమైన నివాళి



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 11 నినాదం న్యూస్ :** భారత రాజ్యాంగాన్ని కాపాడు కోవడమే జ్యోతి బాపులేకు ఘనమైన నివాళి అని సిపిఎం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కార్యదర్శి బందు సాయిలు ప్రజలకు పిలుపునిచ్చారు. జ్యోతి బాపులె 197 వ జయంతిని స్థానికి సిపిఎం జిల్లా కార్యాలయం శ్రామిక భవన్ ఆవరణలో జ్యోతి బాపులె , ఫోటోకు పూలమాలలు వేసి జయంతి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు . ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ,సామాజిక న్యాయం ,కుల ,మత తార తమ్యాలు లేని సమాజాన్ని స్థాపించడం జ్యోతి బాపులే ఆశయం అన్నారు . సామజిక న్యాయం ,కల్పించిన భారత రాజ్యాంగాన్ని సమూలంగా మర్చి దాని స్థానంలో కుల ,మత విద్వేషంతో కూడిన మనుధర్మాన్ని ప్రవేశ పెట్టడం బీజేపీ లక్ష్యం అన్నారు .అదేగాని జరిగితే దేశ ప్రజలు పీష్వాల రాజ్యం నాటి కాలానికి నెట్టివేయ బడుతారని ఆవేదన వ్యక్తం చేశారు మళ్ళీ బీజేపీ అధికారంలోకి వస్తే జరిగేది ఇదే అన్నారు. ప్రజలు అప్రమత్తం అయ్యి వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ నీ ఓడించి భారత రాజ్యాంగాన్ని రక్షించుకోవాలని పిలుపునిచ్చారు . అప్పుడే సామజిక ఉద్యమ విప్లవ కారుడు జ్యోతి బాపులేకు ఘనమైన నివాళ్లు అర్పించిన వారం అవుతామని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, వి రాజయ్య, ఏ రమేష్, పి శ్రావణ్,శేఖర్, రవికుమార్, రజిత, శారదా, మహేశ్వరి, కుమార్ రాజు, తరులు పాల్గొన్నారు.

## చెరువు లూటీతో భారీగా నష్టపోయాం...

**కోదాడ,ఏప్రిల్ 11. (నినాదం న్యూస్):** మోతే మండల కేంద్రంలోని చెరువు గురువారం లూటీ కావడంతో తీవ్రంగా నష్టపోయామని, అధికారులు స్పందించి లూటీ చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని మోతే పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు ఇండ్ల వెంకటేశ్వర్లు , ఉపాధ్యక్షులు ఇండ్ల శ్రీకాంత్, కార్యదర్శి ఇండ్ల వెంకటేష్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... మత్స్య కార్మికుల జీవనోపాధి కోసం ఈ చెరువు ఉపయోగపడుతుందని, కానీ కొంతమంది వ్యక్తులు ఈనెల ఏడవ తారీఖున 12 గంటల సమయంలో తిరిగి మరల గురువారం ఉదయం 11 గంటలకు సమయంలో దౌర్జన్యంతో చేపలు పట్టారని, ఇదే విషయమై స్థానిక పోలీస్ స్టేషన్లో సైతం ఫిర్యాదు చేసామని తెలిపారు. 20 మంది సభ్యులు తీవ్రంగా నష్టపోయారని తక్షణమే ఉన్నతాధికారులు స్పందించి లూటీ చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.

## రంజాన్ నమాజ్లో వేలాది మంది...

### శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే బిఎల్ఆర్



**మిర్యాలగూడ, ఏప్రిల్ 11(నినాదం న్యూస్):** నెల రోజుల రంజాన్ ఉపవా సాలు ముగిసిన అనంతరం గురువారం మిర్యాలగూడ పట్టణం, మండలం లోని ఈద్ గాహ్ లల్లో ఈదుల్ ఫిత్ర్ నమాజ్ వేలాది మంది నిర్వహించారు. పట్టణంలోని బంగారుగడ్డ ఈద్ గాహ్ వద్ద మౌలానా మహమ్మద్ వలియుల్లాహ్, టీక్యతండా ఈద్ గాహ్ లో మౌలానా మొహమ్మద్ మగ్దూమ్, హాఫిజ్ అక్బర్ మోహియుద్దీన్, అవంతిపురం ఈద్ గాహ్ లో ముఫ్తి మొహ మ్మద్ ఇమ్రాన్, ముఫ్తీ మొహమ్మద్ రియాజ్ లు నమాజ్ నిర్వహించారు. స్థానిక బంగారుగడ్డ ఈద్గా వద్ద ముస్లిం సోదరులను కలిసి శుభాకాంక్షలు తెలియజేసేందుకు స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అవంతిపురం ఈద్గా వద్ద ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ హిందూ ముస్లింలు భాయి భాయి అని సోదరుల వలె కలిసిమెలిసి ఉంటూ అందరికీ ఆదర్శప్రాయంగా మిర్యా లగూడ ప్రజలు ఉండాలని ఎవరికి ఏ కష్టం వచ్చినా అందుబాటులో ఉంటా మని ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడంలో బిఎల్ఆర్ బ్రదర్స్ ఎప్పుడూ ముందంజలో ఉంటారని ముస్లిం సోదరులందరూ కూడా సుఖ సంతోషా లతో అష్టైశ్వర్యాలతో ఆయురారోగ్యాలతో తులతూగాలని ఆ భగవంతున్ని ప్రార్థిస్తున్నామన్నారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ ముస్లిం సోదరులకు మా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఎప్పుడు అండదండగా ఉంటుందని మిర్యాలగూడ పట్టణంలో ముస్లింలు హిందువులు అందరూ కలిసిమెలిసి ప్రతి ఒక్క పండుగను ఐకమత్యంతో జరుకుంటామని రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీకి అండగా ఉండి కుందూరు రఘువీరారెడ్డిని అత్యధిక మెజా ర్టీతో గెలిపించాలని అదేవిధంగా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావటానికి ప్రతి ఒక్కరూ తమ వంతుగా పార్టీ ప్రతిష్టను పెంచుతూ సోషల్ మీడియా, ఇతర మాధ్యమాల ద్వారా కాంగ్రెస్ పార్టీ ఘనతను ప్రజలందరికీ తెలియజేసేలా ఉండాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు స్కైలాబ్ నాయక్, పిసిసి సభ్యులు చిరుమర్తి కృష్ణయ్య డిసిసి ప్రధాన కార్య దర్శి చిలుకూరి బాలు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పొదిల శ్రీనివాస్, టీ.అర్జున్ కౌన్సిలర్లు దేశిడి శేఖరెడ్డి, గంధం రామకృష్ణ, జగ్గారెడ్డి, మోయిజ్, రుణాలరెడ్డి యువజన కాంగ్రెస్ నాయకుడు అజహర్, ఇన్చార్జిలు బంటు లక్ష్మీనారాయణ, చల్ల వెంకన్న, గుంజ శ్రీనివాస్, కోడిరెక్క ఇంద్ర కుమార్, గోదాల జానకి రామ్ రెడ్డి, పందిరి కృష్ణ, అబ్దుల్లా, బల్గురు శ్రీనివాస్, గోవర్ధనచారి, శరత్, సోమగాని శ్రీను కాంగ్రెస్ పార్టీ వార్డు ఇన్చార్జిలు అబ్దుల్లా ఉబ్బపల్లి కాశయ్య, సికిందర్ భాష, అంబటి వెంకటకృష్ణ, పళ్ళు మంగ్యానాయక్, పసుపులేటి శేఖర్, ఆకుల పరమేశ్వరి, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ఆధ్యాత్మిక చింతనతో మెరుగైన సమాజం

### అన్నదానం ప్రారంభించిన ఎమ్మెల్యే కోరం - అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసిన మాజీ ఎమ్మెల్యే




**కారేపల్లి, ఏప్రిల్ 11(నినాదం న్యూస్) :** ఆధ్యాత్మిక చింతనతో మెరుగైన సమాజం నెలకొంటుందని ఇల్లందు శాసనస భ్యులు కోరం కనకయ్య అన్నారు. సింగరేణి మండల పరిధిలోని కోట మైసమ్మ ఆలయంలో జరుగుతున్న బ్రహ్మోత్స వాలలో భాగంగా గురువారం ఇల్లందుకు చెందిన ఫెర్టిలైజర్ పెస్టిసైడ్స్ అండ్ సీడ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య ప్రారంభించారు. అంతకుముందు ఎమ్మెల్యే అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పవిత్ర ఉత్సవాలలో భాగంగా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం సంతోషకరమైన విషయమని అన్నారు. ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన ఫెర్టిలైజర్ పెస్టిసైడ్స్ అండ్ సీడ్స్ అసోసియేషన్ వారిని అభినందించారు. నేటి ఆధునిక సమాజంలో భక్తి భావం చాలా అవసరమైన అంశం అన్నారు. ప్రతి ఒక్కరూ భక్తి భావం కలిగి ధర్మబద్ధమైన జీవితాన్ని సాగించాలన్నారు. పవిత్రోత్సవాలలో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించేందుకు సహకరిస్తున్న ప్రతి ఒక్కరిని అభినందించారు. భవిష్యత్తులో ఇదేవిధంగా కొనసాగాలని ఆకాంక్షించారు.

**అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసిన మాజీ ఎమ్మెల్యే...** బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం వైరా మాజీ శాసనసభ్యులు లావుడియా రాములు నాయక్ శ్రీ కోట మైసమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసిన అనంతరం హోమంలో పాల్గొన్నారు. పూజల అనంతరం మాజీ ఎమ్మెల్యే రాములు నాయక్ మాట్లాడుతూ.. అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరికీ ఉండాలని కోరారు.అమ్మవారి బ్రహ్మోత్సవ కార్యక్రమంలో పాల్గొనడం అదృష్టంగా భావించారు. అనంతరం కారేపల్లి మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మాజీ ఎమ్మెల్యే రాములు నాయక్ ను శాలువాతో సన్మానించారు. మాజీ ఎమ్మెల్యే వెంట నాయకులు అజ్మీర వీరన్న,జాల సాంబ, పిల్లి వెంకటేశ్వర్లు, కృష్ణ, రాంజీ నాయక్ తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా ఫెర్టిలైజర్ పెస్టిసైడ్స్ అండ్ సీడ్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ప్రొద్దుటూరు నాగేశ్వరరావు మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం బ్రహ్మోత్సవాలలో ఇల్లందు అసోసియేషన్ భాగస్వామ్యం తప్పనిసరిగా ఉంటుందని, ఈ సంవత్సరం సైతం అదేవిధంగా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామన్నారు. సంఘం ఆధ్వర్యంలో అనేక సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. భవిష్యత్తులో సైతం సమాజ సేవకు సంఘం ఎప్పుడు కట్టుబడి ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అన్నదాన కార్యక్రమానికి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సంఘం అధ్యక్షులు నాళ్ళ సోమసుందర్, ఉపాధ్యక్షులు వంకాయలపాటి రామలింగయ్య, ఇల్లందు మండల ఫెర్టిలైజర్స్ పెస్టిసైడ్స్ అండ్ సీడ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కాటేపల్లి శ్రీనివాసరావు, కోశాధికారి పవన్ లోయ, ఉపాధ్యక్షులు చెన్నూరి శ్రీనివాసరావు, పుల్లగండం ఉమామేశ్వరావు, పుప్పాల ఉపేందర్, సందిరి రమేష్, నాళ్ళ లోకేష్ కుమార్, మెట్టెల కృష్ణ, జాయింట్ సెక్రటరీ బిజ్జాల వెంకట కృష్ణ, రామలింగాచారి, మండల డీలర్లు, వ్యాపారస్తులు తదితరులు పాల్గొన్నారు.



## రంజాన్ వేడుకల్లో పాల్గొన్న సొంటి రెడ్డి పున్నారెడ్డి



**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 11 (నినాదం న్యూస్):** రంజాన్ పర్వదిన సందర్భంగా ముస్లిం సోదరుల ఆహ్వానం మేరకు కుత్బుల్లాపూర్ నియోజక వర్గం 125 డివిజన్ గాజులరామారం డివిజన్లోని పలు ప్రాంతాలలో ఏర్పాటుచేసిన రంజాన్ వేడుకలలో పాల్గొన్న టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు సొంటిరెడ్డి పున్నా రెడ్డి హాజరై ప్రత్యేక ప్రార్థనలు చేసి ముస్లిం సోద రులతో కలిసి విందులో పాల్గొన్నారు.

# సంపాదకీయం

## ప్రజల మద్దతు కోల్పోకుండా చూసుకోవాలి !

రాజకీయ పార్టీ బలంగా ఉండాలంటే..ప్రజల్లో ఆదరణ ఉండాలి. ప్రజలకు నమ్మకం కలిగేలా పనులు చేస్తుండాలి. అలా ఉండటానికి నిరంతరం ప్రజల్లో ఉంటూ వారి సమస్యలపై పోరాడాలి. అధికారంలో ఉంటే వారికి అనుకూలంగా నిర్ణయాలు తీసుకోవడం.. అధికారం కోల్పోతే నిరంతరం ప్రజల వద్ద ఉండడం అవసరం. అధికారంలో ఉన్నప్పుడు అంతా మంచే చేశామని చెప్పుకుంటే ప్రజలు నమ్మరు. అందుకు కళ్లముందు పనులు కనపడాలి. మసిపూసి మారేడుకాయ చేస్తే నమ్మరని గుర్తించాలి. తెలంగాణ ఎపిల్లో బిఆర్ఎస్, వైకాపాలు సమస్యలు ఎదుర్కొంటున్నాయి. ఈ రెండు పార్టీలు ప్రజసంక్షేమంతో పాటు అభివృద్ధి పనులు చేసినా, అహంకారమనే అధికారంతో సాగడం వల్ల కెసిఆర్ దెబ్బతిన్నారు. ఇంతకాలం ప్రజలకు దూరంగా ఉన్నారు. అందుకే తెలంగాణలో సర్వం తానే అని భ్రమించి,ప్రజలను పట్టించుకోక పోవడం వల్ల కెసిఆర్ దెబ్బతిన్నారు. చింతచచ్చినా పులుపు చావదన్న రీతిలో ఇప్పుడు నానా తంటాలు పడుతున్నారు. కాంగ్రెస్‌ను తిడుతూ ప్రజల్లో మరింత పలుచన అవుతున్నారు. కరువుకు కారణం కాంగ్రెస్ అంటూ అబద్ధాలు ప్రచారం చేస్తే ప్రజలు నవ్వుకుంటున్నారని కూడా గమనించడం లేదు. ఇదంతా గమనిస్తే ప్రజలు పర్మినెంట్ గా ఒక రాజకీయ పార్టీని అంటిపెట్టుకుని ఉండడం లేదు. కులం అండగా ఉందని అనుకున్నా ఉండడం లేదు. తమ రాజకీయ ప్రయోజనాలు నెరవేరుతాయా లేదా అని చూస్తున్నారు. ఓటు బ్యాంక్ అని చెప్పుకోవడానికి ప్రజలు ఎవరు కూడా సిద్దంగా లేరు. పార్టీకి నిజాయితీగా ఓట్లు వేసే ఓటర్లు ఎంత ఎక్కువ మంది ఉంటే.. అంతగా పార్టీ బలంగా ఉంటుంది. ఈ విషయంలో కొన్ని పార్టీలు అలా బలంగా ఉన్నాయి. ఓటు బ్యాంక్ బలంగా ఉన్న పార్టీకే ప్రజలు పట్టం కడతారు. వారు ప్రభావితం చేయగలుగుతారు. ఈ ఓటు బ్యాంక్‌ను రాజకీయ పార్టీలు వివిధ పద్ధతుల్లో అభివృద్ధి చేసుకుంటూ ఉంటాయి. ప్రధానంగా కులం, మతం, ప్రాంతం , భావోద్వేగ అంశాల ఆధారంగా సృష్టించుకుంటాయి. ప్రస్తుతం అత్యధిక పార్టీల ఓటు బ్యాంక్ కులమే కావడం గమనించవచ్చు. అలాగే ప్రతి పార్టీ మైనార్టీ ఓట్లు గంపగుత్తగా సంపాదించాలని అన్ని పార్టీలు ఆశిస్తుంటాయి. అందుకే వారి ఓట్ల కోసం నానా తంటాలు పడుతుంటారు. ప్రస్తుతం దేశంలో రాజకీయ పార్టీలు బలంగా ఉన్నాయంటే.. కులాలు, వర్గాలు, సెంటిమెంట్లతోనే అని చెప్పాలి. తెలుగుదేశం పార్టీకి కమ్మ, బీసీ వర్గాలు అండగా ఉంటూ వస్తున్నాయి. కాంగ్రెస్ పార్టీకి ముస్లిం, దళితులు, రెడ్డి వర్గం వారు సపోర్టు చేస్తున్నారు. ఏపీలో వైసీపీకి రెడ్డి, ముస్లిం, దళిత వర్గాల మద్దతు ఉంది. ఏపీలో జనసేన పార్టీ కీలకంగా మారిందంటే దానికి కారణం కాపు వర్గం మద్దతు ఉండబట్టే. ఆరుశాతం ఓట్లు ఆ పార్టీకి ఉన్నాయి. అదే ఆ పార్టీ ఓటు బ్యాంక్. అందుకే విలువ వచ్చింది. కేసీఆర్ కు ఈ ఓటు బ్యాంక్ రాజకీయాల సంగతి తెలియనిదేం కాదు. అందుకే ఆయన రాజకీయ పార్టీ పెట్టినప్పుడు సెంటిమెంట్‌ను బలంగా నమ్మారు. కులబలం చూసుకుంటే పరిమితంగా ఉంటామని.. తెలిసినా అధికారం దక్కగానే వారినే తన చుట్టూ చేర్చుకున్నారు. ప్రాంతీ భావనలతో పాటు సెంటిమెంట్ బలం కారణంగా ఏకపక్ష విజయాలు సాధిస్తూ వచ్చారు. ఇలా రెండుసార్లు గెలిచాక ప్రజలంతా ఓటు బ్యాంక్ అయ్యారని అనుకున్నారు. ఎన్నికల్లో ఆయన గెలిచిన ప్రతీ సారి తెలంగాణ సెంటిమెంటే పనిచేసింది. తెలంగాణ అంటే బీఆర్ఎస్ అన్నట్లుగా రాజకీయం సాగింది. అభ్యర్థి ఎవరన్నది చూసుకోలేదు.. కారు గుర్తు ఉంటే చాలు ఓటేశారు. అంటే బీఆర్ఎస్ ఓటు బ్యాంక్ .. తెలంగాణ సెంటిమెంట్ గుండె నిండా నింపుకున్నవారే. వారిలో సెంటిమెంట్ పెంచేందుకు కేసీఆర్ చేయగలిగినదంతా చేశారు. అయితే అదొక్కటే ఎప్పుడూ పనిచేయడదని గుర్తించలేక పోయారు. కేసీఆర్ తెలంగాణ సెంటిమెంట్ ఉన్న ప్రజలను ఓటు బ్యాంక్‌గా మార్చుకుని అనుకున్న విజయాలు సాధించారు. కానీ కులం, మతం లాగా.. ఈ తెలంగాణ సెంటిమెంట్ శాశ్వతం కాదు. అక్కడే కేసీఆర్ రాజకీయంగా తప్పటడుగు వేశారు. తెలంగాణ సాధనే లక్ష్యం అనుకున్న తర్వాత.. లక్ష్యం చేధించిన తర్వాత ఇక సెంటిమెంట్ ఉంటుందనుకోవడం అత్యాశే అయ్యింది. అయితే దానిని దెబ్బతీస్తూ పోవడం వల్లనే ఆయనకు ఓటమి తప్పలేదు. ప్రజల్లో ఉన్న సెంటిమెంట్‌ను గుర్తించినా, అందుకు కారణం అయిన ఉద్యమ నేతలను పక్కన పెట్టారు. వారిని అవమానించారు. ఇందుకు గద్దర్‌కు జరిగిన అవమానమే ఉదాహరణగా చెప్పుకోవాలి. అయితే కేసీఆర్ తనదైన రాజకీయంతో పదేళ్ల పాటు నెట్టుకు రాగలిగారు. ఈ పదేళ్లలో ఆయన తెలంగాణ సెంటిమెంట్ కు అతీతమైన ఓటు బ్యాంక్‌ను సృష్టించుకోవడంలో విఫలమ య్యారు. ఏ సామాజికవర్గాన్ని దగ్గర చేసుకోలేకపోయారు. కేసీఆర్ సొంత సామాజికవర్గం చాలా స్వల్పంగా ఉంటుంది. గత అసెంబ్లీ ఎన్నికలను పరిశీలిస్తే.. ఎస్సీ, ఎస్టీ, బీసీ, రెడ్డి వర్గాలు కాంగ్రెస్ వైపు నిలిచాయని అర్థం చేసుకోవచ్చు. తెలంగాణ సెంటిమెంట్ లేకపోవడంతో బీఆర్ఎస్ ఘోర పరాజయాల్ని చవిచూసింది. సెంటిమెంట్‌తో ఆడుకుంటున్నారని ప్రజలు కూడా గమనించారు. ఆయా కులాల వారిని ఆదరించడంలో వారికి పెద్దపీట వేయడంలో విఫలం అయ్యారు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో తెలుగుదేశం పార్టీ బలంగా ఉండటానికి కారణం అన్నివర్గాల మద్దతే కారణం. విప్లవాత్మక నిర్ణయాలు, బీసీ నేతలకు అవకాశాలు కల్పించడం ద్వారా ఆ పార్టీకి మద్దతుగా ఉండేలా చూసుకున్నారు. ఇప్పుడు ఆ పార్టీ ఉనికి లేకపోవడంతో బీసీ వర్గాలు ఇతర పార్టీల వైపు మళ్లాయి. వీరిని ఆకట్టుకోవడంలో కేసీఆర్ నిర్లక్ష్యాన్ని కాంగ్రెస్ అనుకూలం గా మల్చుకుంది. కేసీఆర్ మళ్లీ బీసీలను ఆకట్టుకుని బీఆర్ఎస్ ఓటు బ్యాంక్ గా మార్చుకునేందుకు ఇప్పుడు ప్రయత్నిస్తున్నారు. అయితే దెబ్బతిన్న వర్గాలు అంతత్వరగా నమ్మి మళ్లీ కెసిఆర్ దగ్గరకు రావు. వారిలో నమ్మకం కల్పిస్తేనే ఇది సాధ్యం అవుతుంది. తమకోసం పార్టీ ఏమైనా చేస్తుందన్న భరోసా ఉంటే ప్రజలు వెన్నంటి ఉంటారు.

## ఉత్సాహంగా రంజాన్ పండగ

### నెలరోజుల ఉపవాస దీక్షలకు సెలవు

**హైదరాబాద్:** పవిత్రమైన రంజాన్ మాసం ముగింపు సందర్భంగా ఈదుల్ ఫితర్ జరుపుకోవడం ద్వారా పవిత్ర రంజాన్ మాసం ముగిసింది. ఈ నెలరోజుల కఠిన ఉపవాసంలో అనుసరించిన సన్మార్గాన్ని యేడాదంతా కొనసాగించాలని మహ్మద్ ప్రవక్త ఆదేశం. ఆ మేరకు అతి పవిత్ర రంజాన్ మాసం ముగిసింది. పవిత్రత అన్నది ప్రతి మతంలోనూ ఉంటుంది. ఆచార వ్యవహారాలు కూడా ఓ క్రమపద్ధతిలో మనిషిని నిలబెడుతాయి. ఇందుకు ముస్లింల ఉపావాసలు సాగించే రంజాన్ ప్రత్యక్ష ఉదాహరణ. ఓ నియమబద్ధమైన జీవితానికి ఇది తార్కారణంగా నిలుస్తుంది. ఇంతటి అల్లాహ్‌తో మన సంబంధాలు మరింత దృఢం చేసుకొనే అవకాశాన్ని రంజాన్ అందించింది. అల్లాహ్‌ను మన్నింపు కోరుకోవడానికీ, మనం ఎలాంటి స్థితిలో ఉన్నామో విశ్లేషించుకోవడానికీ, మన జీవిత లక్ష్యం, మన జీవిత గమ్యం గురించి ఆలోచించడానికీ, దైవాదేశాల ప్రకారం మన జీవితాల్ని చక్కదిద్దుకోవడానికీ అవసరమైన అవకాశాన్ని రంజాన్ మాసం కల్పించింది. ఆ అవకాశాన్ని మనం ఎంతవరకూ ఉపయోగించుకున్నామన్నది ఆలోచించుకోవడానికి ఈ నెల రోజులు ప్రతి ఒక్కరూ దీనిని సద్వినియోగం చేసుకోవడం ద్వారా భగవంతుడి ఆదేశాలను పాటిస్తారు.

# సామాజిక మార్పు కోసం జగన్ అడుగులు

ఒక పదార్థం గుణాత్మకమైన మార్పు కోసం అనేక పరిణామాత్మక మార్పు అనంతరం గుణాత్మకమైన మార్పు జరుగుతోంది. నూతన సమాజం ఏర్పాటు జరగాలంటే అంతకు ముందు అనేక సంఘ సంస్కరణలు, సామాజిక ఉద్యమాలు, వర్గ పోరాటాలు, ఆచరణాత్మకమైన కార్యచరణ అనంతరమే సమ సమాజ నిర్మాణానికి పునాదులు వడతాయి. ఇది చారిత్రక సత్యం. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జగన్ ప్రభుత్వం చేపట్టిన అనేక సంక్షేమ పథకాలు సామాజిక సంస్కరణలో భాగంగానే చూడాల్సి ఉంటుంది. ఆధిపత్య వర్గం నుంచి వచ్చిన పుచ్చలపల్లి సుందరయ్య, రావి నారాయణ రెడ్డి, తరిమెల నాగిరెడ్డి, చంద్ర పుల్లారెడ్డి తదితరులు పేదల పక్షాన పోరాడినట్టుగా యోగి వేమన, కందుకూరి వీరేశలింగం లాంటి అనేక మంది ఆధిపత్య కుటుంబాల నుంచి వచ్చినప్పటికీ కింది కులాల మార్పు కోసం నిలబడినట్టుగా చెబుతున్నప్పుడు జగన్మోహన్ రెడ్డి తన పాలనలో తీసుకొచ్చిన సంస్కరణలను పేదల పక్షపాతిగా ఎందుకు అభివర్ణించకూడదు. జగన్మోహన్ రెడ్డిని వారితో పోల్చడం నా ఉద్దేశ్యం కాదు. ఆయన పాలనలో చేసిన బలహీన వర్గాల సంక్షేమం కోసం చేస్తున్న కృషిని మాత్రమే చూడాలని నా ఉద్దేశ్యం. అక్షరం, ఆరోగ్యం, ఆదాయం, అధికారం లేని జాతులు ఆకాశమే హద్దుగా ఎదగాలనే తపన, కృషి చేయని జాతులు కనుమరుగు అవుతాయని రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చెప్పిన సత్యం.

### విద్యా రంగంలో జరుగుతున్న కృషి ...

ప్రపంచ వ్యాప్తంగా అనేక రంగాలు శరవేగంగా ముందుకు పోతున్నాయి. కాలంతో పాటు పరుగెత్తకుంటే మానవ మనుగడ తిరోగమనంలో ఉండటం ఖాయం. విద్యా రంగంలో జగన్ ప్రవేశపెట్టిన సంస్కరణలు, సంక్షేమ పథకాలు కచ్చితంగా బలహీన వర్గాలకు ఉపయోగపడటమే కాకుండా, భవిష్యత్తుపై ఆశలు కల్పిస్తాయి అనడంలో ఎలాంటి సందేహం లేదు. ఆంగ్ల విద్యా బోధన, అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన విద్యా అవకాశాలు కల్పించడం ఓ మైలురాయి. ఈ పరిణామాలను నిలువరించాలని తప్పుడు సూత్రీకరణలు, అభూత ప్రచారాలు చేస్తున్నారు. కోర్టు మెట్లు కూడా ఎక్కిన చరిత్ర బలహీన వర్గాల వ్యతిరేక శక్తుల్లో కన్పిస్తోంది. కేవలం ప్రభుత్వ బడుల్లో మాత్రమే అభ్యసించే విద్యార్థులకు చేయూత నివ్వడమే కాకుండా, ప్రయివేటు విద్య అభ్యసించే వారికి కూడా జగన్ ప్రభుత్వం భరోసా కల్పించింది. అమ్మ ఒడి, గోరు ముద్ద, విద్యా దీవెన, విద్యా వసతి, విదేశీ విద్యా భరోసా లాంటి పథకాలను విజయవంతంగా అమలు చేస్తున్నారు. నాడు.. నేడు పేరుతో ప్రభుత్వ బడుల రూపు రేఖలు మార్చే ప్రక్రియను వేగవంతం చేశారు. మౌళిక వసతులు, భౌగోళిక పరిస్థితులు మారితే విద్యార్థుల మానసిక, ఆరోగ్య పరిస్థితులు బాగుంటాయని మెరుగైన సేవలు అందించే చర్యలు చేపట్టారు. ఈ మొత్తం కృషి ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీల జీవితాలలో గొప్ప మార్పులు తీసుకొస్తాయి. తరతరాలుగా విద్యకు, జ్ఞానానికి దూరంగా నెట్టివేయబడి, వివక్షతకు గురైన జాతులకు గొప్ప చేయూత. ట్రిబుల్ ఐటి సీట్లలో రిజర్వేషన్లు కల్పించడం, ఉన్నత విద్యాభ్యాసానికి ఫీజు రీఎంబర్స్మెంట్ కొనసాగించడం, బాల్యంలోనే డిజిటల్ విద్యా బోధన, టాబ్లు అందించి విద్యారంగంలో సమూల మార్పులకు శ్రీకారం చుట్టారు. విమనాశ్రయం చూడని జాతులకు పూర్తి స్థాయిలో ఉచితంగా విదేశీ విద్యా అవకాశాలు కల్పించడం బహుజనుల జాతులకు గొప్ప వరం లాంటిది.

### వైద్యో నారాయణ :

భారత రాజ్యాంగంలో పొందుపర్చిన ఉచిత విద్య, ఉచిత వైద్యాన్ని చట్టబద్దం చేసి బాబాసాహెబ్ అంబేద్కర్ ఆలోచనలను పూర్తి స్థాయిలో అమలుకు పూనుకోవడం శుభ సూచికం. నాడు.. పేరుతో ప్రభుత్వ ఆసుపత్రుల రూపు రేఖలను మార్చిన ఘనత జగన్ ప్రభుత్వానికే దక్కుతోంది. ఇంటింటికి వెళ్లి వైద్య సేవలను అందించే చర్యలు చేపట్టారు. అత్యవసర పరిస్థితులకు అంబులెన్స్ సౌకర్యం కల్పించడం, ఆరోగ్య శ్రీ పథకం ద్వారా రూ.25 లక్షలకు పెంచడమే కాకుండా వందలాది వ్యాధులను ఈ స్కీంలోకి తీసుకురావడం ఈనారోగ్యులకు, అభాగ్యులకు నిజంగా వరం లాంటిదే. కిడ్నీ రోగులకు ఉచిత వైద్య సేవలతో పాటు పింఛన్ సౌకర్యం కల్పించడం ఇది ముమ్మాటికి ప్రభుత్వాలు అంటే సేవ అని నిరూపించిన కార్యచరణ. ప్రపంచ అంతా కరోనా కష్ట కాలంలో ప్రజలకు అండగా ఉండాల్సిన రాజకీయ పార్టీలు బాధ్యతారహితంగా వ్యవహరిస్తే బాధితులకు, వారి కుటుంబాలకు నేను అండగా ఉన్నానని నిలబడిన నాయకుడు జగన్మోహన్ రెడ్డి. లక్షలాధి మంది వాలంటీర్ల ద్వారా వైద్య సేవలు అందించిన ఘనత జగన్ ప్రభుత్వానికే దక్కుతోంది. ప్రజలకు మరింత వైద్య సేవలను అందించడానికి ఖాళీలను భర్తీ చేయడమే కాకుండా, అదనపు పోస్టులను క్రియేట్ చేసి నియామకం జరిపారు. అంబులెన్స్ సౌకర్యాలను పెంచారు.

### మాస్టర్ కీ కు తొలి మెట్టు

తరతరాలుగా బానిసలుగా, పరాజితులుగా వెట్టివేయబడిన జాతులు పాలకులుగా మారనప్పుడే సామాజిక న్యాయం సిద్ధిస్తోంది. సమ సమాజ నిర్మాణానికి పునాదులు అవుతాయి. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో ఓట్లు, సీట్లు అనేవి రాజకీయ చదరంగంలో భాగమే కావొచ్చు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి బహుజన కులాలకు ముఖ్యంగా గుర్తింపుకు నోచుకోని అనేక చిన్న చిన్న, పెద్ద సంఖ్యలో నున్న బలహీన వర్గాలకు నాయకత్వం లో గుర్తింపు లభించింది. అనేక మందికి రాష్ట్ర జిల్లా స్థాయి నామినేటెడ్ పదవులు ఇవ్వడంతో వారు నాయకులుగా ఎదిగే అవకాశం కల్పించారు. ఓర్లిగవ్వ లేని చరిత, గిరిజన కులాల వారిని చట్ట సభలలోకి పంపడమే కాకుండా కీలకమైన మంత్రులుగా నియామకం చేయడం మహనీయుడు కాన్సీరాం చెప్పిన మాస్టర్ కి కి తొలి మెట్టు అవుతోంది. ఈ కార్యచరణకు పూనుకోవడానికి ముందు జగన్ అనేక అవహేళనలు, అవమానలు, అలకలను ఎదుర్కొని అవకాశాలు ఇవ్వడం బహుజన నాయకత్వానికి గొప్ప చేయూత అవుతోంది. ఈ భరోసా ద్వారా బహుజన కులాల్లో అస్తిత్వం, ఆత్మగౌరవం పెరగడంతో పాటు వాళ్లను నమ్ముకున్న ప్రజలకు అధికాలానికి దగ్గర చేయడానికి మార్గం సుగమం అవుతోంది. మాన్యశ్రీ కానీరాం కలలు గన్న సమాజ నిర్మాణానికి బాటలు వేస్తోందని అనడంలో ఎలాంటి సందేహం లేదు. బహుజనుల అభ్యున్నతికి కృషి చేస్తున్న వారు ఎవరైనప్పటికీ తప్పనిసరిగా అభినందించాల్సిందే.



డాక్టర్ సిసి వీరస్వామి
ప్రముఖ రాజకీయ, సామాజిక విశ్లేషకులు
94944 46262

# ఎపిని దుర్మార్గ పాలన నుంచి రక్షించుకోవాలి

**రాక్షస పాలనకు చరమగీతం పాడాల్సిందే**
**చెత్తమీదా పన్ను వేసిన ఘనుడు జగన్**
**అధికారంలోకి రాగానే మెగా డిఎస్సీ నిర్వహిస్తాం**
**అంబాజీపేల ప్రచారంలో చంద్రబాబు నిప్పులు**

అంబాజీపేట: దుర్మార్గమైన వైసీపీ ప్రభుత్వం నుంచి ఏపీని కాపాడటానికే తెలుగుదేశం `జనసేన` బీజేపీ మూడు పార్టీలు కలిసి ఏపీ సార్వత్రిక ఎన్నికల్లో పోటీ చేస్తున్నాయని తెలుగుదేశం జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఐదేళ్ల రాక్షస పాలనకు చరమగీతం పాడాలని పిలుపునిచ్చారు. వైసీపీ పాలనలో నిత్యావసర వస్తువుల ధరలు, పన్నులు పెంచారని మండిపడ్డారు. చెత్త మీద కూడా పన్ను వేసిన చెత్త ముఖ్యమంత్రి జగన్ అని ఎద్దేవా చేశారు.గురువారం నాడు అంబాజీపేటలో చంద్రబాబు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ భారీ బహిరంగ సభ నిర్వహించారు. ఈ సభలో వైసీపీ ప్రభుత్వం, సీఎం జగన్ పై చంద్రబాబు తీవ్ర విమర్శలు గుప్పించారు. కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత బీసీలను ఆర్థికంగా బలోపేతం చేస్తామని హామీ ఇచ్చారు. మంచి నీళ్లు అడిగితే కోనసీమ వాసులు కొబ్బరి నీళ్లు ఇచ్చే మంచి సంస్కరం ఇక్కడ ఉందని కానీ కోనసీమ జిల్లాలో ప్రజల మధ్య విద్వేషం రెచ్చగొట్టేలా జగన్ కుట్రలు పన్నారని ధ్వజమెత్తారు. గన్ ఒక్క డీఎస్సీ ఇవ్వలేదని , ఉద్యోగాలు ఊసేలేదని ఆవేదన వ్యక్తం చేశారు. జగన్ అన్ని రంగాలను కోలుకోలేని దెబ్బ తీశారని ఆందోళన వ్యక్తం చేశారు. పోలీసులకు ఇవ్వాల్సిన నిధులను ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. దళితులకు సంబంధించిన 27 సంక్షేమ పథకాలు జగన్ రద్దు చేశారని విరుచుకుపడ్డారు. దళితులకు విదేశీ విద్య రద్దు చేశారన్నారు. 6 వేల మంది దళితులపై కేసులు పెట్టారని వాపోయారు. మోసానికే బ్రాండ్ అంబాసిడర్ జగన్.. ఎన్ని ఉద్యోగాలు ఇచ్చారో చెప్పగలరా?అని ప్రశ్నించారు. 186 మంది దళితులను హత్య చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. మాదిగలకు ఎమ్మెల్సీ ఇచ్చి సామాజిక న్యాయం చేస్తామని భరోసా ఇచ్చారు. కాపులకు న్యాయం చేస్తామని మాటిచ్చారు. అంబేద్కర్ కోనసీమ జిల్లాలో వరదల సమయంలో ప్రజలకు ఇబ్బంది లేకుండా చర్యలు చేపడతామని చెప్పారు. కొబ్బరి పరిశ్రమలు ఏర్పాటుచేసి పూర్వ వైభవం తీసుకువస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారు. ఈ ఎన్నికలు లాంఛనమే.. కూటమే గెలుస్తుందని తెదేపా అధినేత చంద్రబాబు అన్నారు. కూటమి అధికారంలోకి రాగానే తొలి సంతకం మెగా డీఎస్సీపైనే అని స్పష్టం చేశారు. రాష్ట్రానికి ఇది చాలా కీలక సమయం.. ఐదేళ్ల నరకానికి, సంక్షోభానికి, సమస్యలకు చెక్ పెట్టే సమయం వచ్చిందన్నారు. చట్టబద్ధంగా కులగణన చేపడతాం. బీసీలకు న్యాయం చేసే బాధ్యత తీసుకుంటా. సబ్ ప్లాన్ ద్వారా బీసీలను ఆర్థికంగా పైకి తీసుకొస్తాం. స్థానిక సంస్థల్లో బీసీలకు 34శాతం రిజర్వేషన్లు తీసుకొస్తాం. ఆదరణ పథకం కింద రూ.5వేల కోట్లు ఖర్చు చేస్తాం. చట్టసభల్లో బీసీ రిజర్వేషన్ల కోసం పోరాడుతాం. వరికి గిట్టుబాటు ధర కల్పిస్తాం, కొబ్బరి ఆధారిత పరిశ్రమలను అభివృద్ధి చేస్తాం. వైకాపా పాలనలో ఏ ఒక్క కుటుంబానికి న్యాయం జరగలేదు. సిద్ధం.. సిద్ధం అంటున్న వారికి యుద్ధం ఇద్దామని పవన్ చెప్పారు. మూడు జెండాలు వేరైనా లక్ష్యం ఒక్కటే. రాష్ట్రాన్ని నిలబెట్టేందుకు ప్రజలు సహకరించాలని చంద్రబాబు విజ్ఞప్తి చేశారు



## ఉగ్రవాద నిర్మూలనకు మేం సిద్ధం

**పాక్‌లోనూ ఉగ్రవాదాన్ని తుదముట్టించగలం**

**అందుకు సిద్ధమేనా : పాక్‌కు రాజ్‌నాథ్ సూచన**

**న్యూఢిల్లీ:** ఉగ్రవాద నిర్మూలన మీకు చేతకాకపోతే..మాతో చేతులు కలపండి..మేం సాయం చేస్తాం..ఉగ్రవాదాన్ని అణచివేస్తామని పాక్‌కు కేంద్ర రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ హెచ్చరించారు. దేశంలో ఎన్నికల వాతావరణం నెలకొని ఉందని, ఇలాంటి పరిస్థితుల్లో భారత్ పై దుష్ప్రచారం చేసేవారికి తగిన గుణపాఠం చెబుతామని చైనా, పాకిస్థాన్‌లకు రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ హెచ్చరించారు. ప్రధాని మోదీ అధికారంలో ఉండగా భారతదేశం నుంచి ఒక్క అంగుళం భూమినీ ఆక్రమించలేరని అన్నారు. ఉగ్రవాద భారాన్ని పాకిస్థాన్ భరించాల్సి వస్తుందని దాయాది దేశానికి వార్నింగ్ ఇచ్చారు. పీఓకే ఇండియాదేనని స్పష్టం చేశారు. ఉగ్రవాదాన్ని నియంత్రించలేమని పాకిస్థాన్ భావిస్తే ఉగ్రవాద నిర్మూలనకు భారతదేశం సహకరించడానికి సిద్ధంగా ఉందని వెల్లడిరచారు. సంభాల్‌లో జరిగిన బహిరంగ సభలో మంత్రి రాజ్ నాథ్ సింగ్ పాల్గొన్నారు. దేశం సురక్షితమైన చేతుల్లో ఉందని, ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు. జమ్మూ కశ్మీర్ నుంచి ఆర్టికల్ 370ని తొలగించినప్పటి నుంచి వేర్పాటువాదం, రాళ్ల దాడి వంటి ఘటనలు జరలేదని చెప్పారు. కశ్మీర్ ప్రశాంతంగా ఉందని, తమనూ కశ్మీర్‌లో భాగం చేయాలని పీఓకే ప్రజలు చెప్పే అవకాశం ఉందని రాజ్ నాథ్ వివరించారు. ఇటీవల అరుణాచల్ ప్రదేశ్‌లోని పలు ప్రాంతాల పేర్లను చైనా మార్చేసింది. ఇది తీవ్ర దుమారం రేపింది. పేర్లు మార్చినంత మాత్రానా చైనాకు ఒనగూరేది ఏమీ లేదని భారత మంత్రులు ఘాటుగా స్పందించారు. చైనా స్థలాల పేర్లను భారత్ మారిస్తే అవి భారత్‌గా మారతాయా అని రాజ్ నాథ్ సూటిగా ప్రశ్నించారు.

## భర్తకు భరణం చెల్లించాల్సిందే

### బాంబే హైకోర్టు కీలక తీర్పు

ముంబయి: అనారోగ్యం కారణంగా ఇంటికే పరిమితమైన మాజీ భర్తకు నెలవారీ భరణం కింద రూ.10వేలు చెల్లించాల్సిందేనని ఓ మహిళను బాంబే హైకోర్టు ఆదేశించింది. గురువారం ఇందుకు సంబంధించి కీలక తీర్పు వెలువరించింది. భర్త అనారోగ్యం కారణంగా బతకడమే కష్టంగా మారింది. తనకు భార్య భరణం చెల్లించాలని కోరుతూ భర్త బాంబే హైకోర్టును ఆశ్రయించాడు. ఈ పిటిషన్‌పై విచారించిన హైకోర్టు.. మహిళ తన మాజీ భర్త అనారోగ్యం కారణంగా జీవనోపాధి పొందే స్థితిలో లేడనే విషయాన్ని మహిళ గుర్తించడం లేదని హైకోర్టు తన ఉత్తర్వుల్లో పేర్కొంది. భర్త తనను తాను పోషించుకోలేక పోతున్నందునా ఉద్యోగం చేస్తున్న భార్య భరణం చెల్లించాల్సి ఉంటుందని హైకోర్టు స్పష్టం చేసింది. హిందూ వివాహ చట్టంలోని నిబంధనల్లో భార్యాభర్తల బంధం ఎంతో పవిత్రమైందని చెబుతారని జస్టిస్ షర్మిలా దేశ్‌ముఖ్‌తో కూడిన సింగిల్ బెంచ్ పేర్కొంది. అంటే కష్ట సుఖాల్లో భార్యాభర్తలు ఒకరికొకరు తోడుగా ఉండాలని అర్థమని వివరించింది. అసలేమైందంటే.. మహారాష్ట్రకి చెందిన ఇద్దరు దంపతులు విడిపోయారు.తన మాజీ భర్తకు నెలవారీ భరణం కింద రూ.10 వేలు చెల్లించాలని సివిల్ కోర్టు 2020 మార్చిలో ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ఉత్తర్వులను సవాలు చేస్తూ సదరు మహిళ దాఖలు చేసిన పిటిషన్‌ను కొట్టివేస్తూ ధర్మాసనం గురువారం తీర్పు వెలువరించింది. కుటుంబ న్యాయస్థానం దంపతులకు విడాకులు మంజూరు చేయడంతోపాటు తన మాజీ భార్య నుంచి నెలవారీ భరణం కోరుతూ భర్త దాఖలు చేసిన పిటిషన్‌ని స్వీకరించింది. అనారోగ్యం కారణంగా తాను పని చేయలేకపోతున్నానని, అందువల్ల బ్యాంక్ మేనేజర్‌గా ఉద్యోగం చేస్తున్న తన మాజీ భార్య నుంచి భరణం పొందడానికి అర్హుడని బాధితుడు పేర్కొన్నారు. ఇప్పటికే గృహ రుణం చెల్లించడంతోపాటు ఇద్దరు పిల్లల పెంపకం తదితర బాధ్యతలు ఉన్నందున మాజీ భర్తకు భరణం చెల్లించే స్థితిలో లేనని ఆమె కోర్టులో వాదించింది. 2019లో ఉద్యోగానికి రాజీనామా చేశానని, ఆ సమయంలో ఎలాంటి ఆదాయ వనరులు లేవని ఆ మహిళ పేర్కొంది. అయితే ఉద్యోగం లేకుండా తాను, పిల్లలను ఎలా చూసుకుంటుందో మహిళ వెల్లడిరచాల్సిన అవసరం ఉందని హైకోర్టు అభిప్రాయపడిరది. ప్రస్తుతం మహిళ తాను సంపాదిస్తున్న విషయాన్ని వివాదం చేయడం తగదని.. మహిళ తనకు ఉద్యోగం లేదని చూపించడానికి ఎలాంటి సాక్ష్యాలను సమర్పించలేదని జస్టిస్ దేశ్‌ముఖ్ చెప్పారు. అలాంటప్పుడు భర్తకు భరణం సమర్పించడంలో ఉన్న అభ్యంతరం ఏంటో మాజీ భార్య చెప్పాలని సూచించారు. అనారోగ్యంతో ఉన్న మాజీ భర్తకు ప్రతి నెల రూ.10 వేలు ఇవ్వాల్సిన బాధ్యత భార్యపై ఉందని చెబుతూ కోర్టు తీర్పు వెలువరించింది.

# జ్యోతిరావు పూలే అందరికి ఆదర్శ ప్రాయులు

## జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 11 నినాదం న్యూస్:** గురువారం కలెక్టరేట్ సమావేశం మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహాత్మా జ్యోతిరావు పూలే 198వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కలెక్టర్ మాట్లాడుతూ మహిళలకు విద్యను అందించేందుకు అహర్నిశలు శ్రమించిన మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం సంతోషంగా ఉందని తెలిపారు. సామాజిక కార్యకర్త, మేధావి, కులాలకు అతీతంగా బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం, వారిలో ఆత్మ స్థైర్యం కల్పించి హక్కుల కోసం పోరాడి సాధికారతకు కృషి చేశారన్నారు. తన భార్య సావిత్రిబాయి పూలేతో కలిసి భారత దేశంలో మహిళలకు విద్యను అందించేందుకు పాఠశాలలను ప్రారంభించి విద్యను సమాన హక్కుగా మహిళలకు అందించేందుకు కృషి చేశారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, బిసిడిఓ కే.ఉపేందర్, ఎ.ఓ అమరేందర్ కృష్ణ, ఏబిసిడిఓ, భీమరాజు, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్ కలెక్టరేట్, బి.సి వెల్ఫేర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కాగ్నా నది నీటిని వాడుకునేలా
# చర్యలు చేపట్టండి

### మిషన్ భగీరథ అధికారులకు సూచించిన జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 11 నినాదం న్యూస్:** వికారాబాద్ జిల్లాలో ప్రజలకు నీటి కష్టాలు రాకుండా వేసవి నీ దృష్టిలో పెట్టుకొని అత్యవసర సమయాల్లో ప్రజలకు త్రాగు నీటిని అందించేందుకు కాగ్నా నది నీటిని వాడుకునేలా చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులకు సూచించారు. గురువారం తాండూర్ పరిసర ప్రాంతం లోని కగ్నా నది సమీపంలోని పంపు హౌస్ ను అదనపు కలెక్టర్ క్షేత్రస్థాయిలో ఆకస్మికంగా వెళ్లి పరిశీలించారు. వేసవిలో మిషన్ భగీరథ నీరు అనుకోని పరిస్థితుల్లో నిలిచిపోయినట్లయితే ప్రజలకు త్రాగునీరు కు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యామ్నాయంగా కాగ్న నీటిని వాడుకునేందుకు విలుగా చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులకు సూచించారు. కాగ్న నదిలో పేరుకుపోయిన చెత్త చెదరని ఎప్పటికప్పుడు తొలగించాలని మున్సిపల్ అధికారు లకు సూచించారు. అదనపు కలెక్టర్‌తోపాటు మిషన్ భగీరథ తాండూర్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నాగేశ్వరరావు, డిఈ శశాంక్ మిత్రాలు ఉన్నారు.

# కొల్చారంలో రంజాన్ వేడుకలు



**కొల్చారం ఏప్రిల్ 11 ( నినాదం న్యూస్):** మండల కేంద్రమైన కొల్చారంలో రంజాన్ వేడుకలు ముస్లిం సోదరులు ఘనంగా జరుపుకున్నారు. గత నెల రోజులుగా ఉపవాస దీక్షలు చేస్తూ గురువారం ఉదయాన్నే స్థానమాచరించి చిన్నపెద్ద తేడా లేకుండా ముస్లిం సోదరులు అందరూ మసీదు వద్దకు వెళ్లి భక్తిశ్రద్ధలతో ముస్లిం సోదరులు అల్లాను ప్రార్థించారు. కొల్చారం ఈద్గా వద్ద ఇమామ్ ఈసాక్ ప్రార్థనల అంతరం శాంతి సందేశాన్ని ఇచ్చారు.అంతరం ప్రసిద్ధ షేఖ్ షాబొద్దిన్ దర్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేసి ఒకరిఒకరు ఆలింగనం చేసుకొని పండగ శుభాకాంక్షలు తెలిపుకున్నారు. ఈసాక్, అరిఫోద్దీన్, సాధక్ అలీ,ఖదీర్ ,సమీర్,మున్ను లు మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. కొల్చారంతోపాటు రంగంపేట, చిన్న ఘనా పూర్,వరిగుంతం, అంసానిపల్లి గ్రామాల్లో ముస్లిం సోదరులు ఈద్గాలతోపాటు మస్జీద్ ల వద్ద సామూహిక ప్రార్థనలు జరిపారు.

## ముస్లిం సోదరులకు బిఆర్ఎస్
# నాయకుల శుభాకాంక్షలు



**మల్కాజిగిరి, ఏప్రిల్ 11(నినాదం న్యూస్):** పవిత్ర రంజాన్ పర్వదినం సందర్భంగా ముస్లిం సోదరులకు వారి కుటుంబ సభ్యులకు గురువారం మల్కాజిగిరి బిఆర్ఎస్ నాయకులు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో ఉపేందర్, నీలం సతీష్, బాబు పాటిల్, బాలకిషన్ తదితరులు పాల్గొన్నారు.

# దాహార్తిని తీర్చడం దైవానికి చేసిన సేవతో సమానం

## ఎమ్మెల్యే కేపీ. వివేకానంద





**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 11 (నినాదం న్యూస్):** వేసవికాలంలో రహదారుల వెంబడి చలివేంద్రాలు ఏర్పాటు చేయడంతో వాహనదారులు, పాదచారులకు దాహమును తీర్చడంతోపాటు దైవానికి చేసిన సేవతో సమానమని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ తెలిపారు.కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం సర్కిల్ 127 – రంగా రెడ్డి నగర్ డివిజన్ గాంధీనగర్ లోని ఠాగూర్ స్కూల్ వద్ద బండారి ఉమారాణి జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఎమ్మెల్యే ముఖ్య అతథిగా హాజరై ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ వేసవి కాలంలో చలివేంద్రాల ఏర్పాటుకు స్వచ్ఛంద సంస్థలు దాతలు మరింత మంది ముందుకు వచ్చి ఎక్కువ సంఖ్యలో చలివేంద్రా లను ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ బి విజయ శేఖర్ గౌడ్, కుత్బుల్లాపూర్ బిఆర్ఎస్ పార్టి యూత్ అధ్యక్షులు దూదిమెట్ల సోమేష్ యాదవ్, సీనియర్ నాయకులు జల్దా లక్ష్మీనాద్, అబ్దుల్ ఖాదర్, సతీష్ గట్టొజి, కార్తీక్ గౌడ్, బాలు నేత, రమ్మిగౌడ్, భిక్షపతి, ఆనంద్, కిరణ్, మంజూరు, అల్లాద్దీన్, బాబి చౌదరి, డివిజన్ అద్యక్షులు పుప్పాల భాస్కర్, ఠాగూర్ హై స్కూల్ కరస్పాండెంట్ బండారి సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# జ్యోతిరావు పూలే గొప్ప సంఘ సంస్కర్త

### సూరారం కాలనీ తెలుగుతల్లినగర్‌లో పూలె విగ్రహానికి పూల మాల వేసి ఘనంగా నివాళ్లు అర్పించిన సురేష్ రెడ్డి



**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 11 (నినాదం న్యూస్):** సమాజంలో జరుగుతున్న అంటరానితనం రూపుమాపుటకు స్త్రీ విద్యను ప్రోత్సహించుటకు జ్యోతిరావు పూలే చేసిన సేవలు వెలకట్టలేనివని సుభాష్ నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ గుడిమెట్ల సురేష్ రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా సురేష్ రెడ్డి మాట్లాడుతూ జ్యోతిరావు గోవిందరావు పూలే (11 ఏప్రిల్ 1827 – 28 నవంబర్ 1890) మహారాష్ట్రకు చెందిన భారతీయ సామాజిక కార్యకర్త, వ్యాపా రవేత్త, కుల వ్యతిరేక సంఘ సంస్కర్త,రచయిత అన్నారు. సమాజంలో నెలకొన్న అంటరానితనం, కుల వ్యవస్థ నిర్మూలన, మహిళలు, అణగారిన కులాల ప్రజలకు విద్యను అందించడంలో ఆయన చేసిన కృషితో సహా అనేక రంగాలకు విస్తరించింది. కార్యక్రమంలో దళిత సంఘ నేతలు, నాయకులు పాల్గొన్నారు.

# మాజీ డిసిసి అధ్యక్షులు కేఎం ప్రతాప్‌ను కలిసిన ఎమ్మెల్సీ మహేందర్ రెడ్డి



**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 11 (నినాదం న్యూస్):** ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి, కుత్బుల్లాపూర్‌లోని రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు కెఎం ప్రతాప్ నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు, యువ నేస్తం ఫౌండేషన్స్ వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీ కెపి విశాల్ గౌడ్, వివిధ కాలనీల, బస్తీల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యం

## మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్





**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 11 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి తన లక్ష్యమని మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ రాష్ట్ర నేత కూన శ్రీశైలం గౌడ్ తెలిపారు. గురువారం గాజులరామారంలోని తన కార్యాలయంలో పలు సంఘాల ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, వివిధ బస్తీలకు చెందిన ప్రజలు కూన శ్రీశైలం గౌడ్ ను కలిసి కాంగ్రెస్ పార్టీలో చేరిన సందర్భంగా అభినందనలు తెలియజేశారు. పలు సంక్షేమ సంఘాల ప్రతినిధులు, వివిధ బస్తీలకు చెందిన ప్రజలు స్థానికంగా నెలకొన్న సమస్యలను శ్రీశైలంగౌడ్ దృష్టికి తీసుకొచ్చారు. సమస్యలపై స్పందించిన ఆయన సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరించేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.

# దీపదాస్ మున్షీ సమక్షంలో నిజాంపేట్ కార్పొరేటర్లు చేరిక





**కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 11 (నినాదం న్యూస్):** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కుత్బుల్లాపూర్ నియోజక వర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్‌కు చెందిన పలువురు కార్పొరేటర్లు గురువారం ఏఐసీసీ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ దీపదాస్ మున్సి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ 13వ డివిజన్ కార్పొరేటర్ ఆవుల పావని జగన్ యాదవ్, సీనియర్ నాయకులు ఆవుల జగన్ యాదవ్,14వ డివిజన్ కార్పొరేటర్ కర్నేటి రాజేశ్వరీ వెంగయ్య చౌదరీ, సీనియర్ నాయకులు బాల వెంగయ్య చౌదరీ, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బిఆర్ఎస్ పార్టీ జెనరల్ సెక్రెటరీ నాగరాజ్ యాదవ్,ఆర్గనైజింగ్ సెక్రటరీ మహేందర్ రెడ్డి, కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరారు. ఏఐసిసి సెక్రెటరీ,తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇంచార్జ్ దీపదాస్ మున్ని కాంగ్రెస్ పార్టీలో చేరిన వారందరికీ కండువాలు కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గత పదేళ్లుగా బిఆర్ఎస్ పార్టీ తెలంగాణ రాష్ట్రాన్ని అన్నీ విధాలుగా దివాళా తీసి వారి కుటుంబం మాత్రం వేల కోట్లు దోచుకున్నదని తెలంగాణ ఉద్యమకారులను కూడా పట్టించుకోలేదని,ఇప్పుడు ఫలితాన్ని అనుభవిస్తున్నారని తెలిపారు.అందుకే బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అందరూ పార్టీని వీడుతున్నారని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలనను ప్రజలందరూ స్వాగతిస్తున్నారని,ఆ ఫలితాలు రాబోయే పార్లమెంట్ ఎన్నికల ఫలితాల ద్వారా నిరూపితం అవుతుందని తెలిపారు. కార్యక్రమంలో మల్కాజిగిరి పార్లమెంట్ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు, కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ ఇంచార్జ్ కోలన్ హనుమంత్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ ,మేయర్ దంపతులు కోలన్ నీలా గోపాల్ రెడ్డి, ఫ్లోర్ లీడర్ కార్పొరేటర్ ఆగం పాండు ముదిరాజ్, కార్పొరేటర్లు చిట్ల దివాకర్, సురేష్ రెడ్డి,ఏనుగుల శ్రీనివాస్ రెడ్డి,సీనియర్ నాయకులు శ్రీ కోలన్ గోపాల్ రెడ్డి,ఏనుగుల శ్రీకాంత్ రెడ్డి,ఆవుల జగదీష్ యాదవ్,వెంగయ్య చౌదరీ,రమేష్ యాదవ్,సుదర్శన్ రెడ్డి, సుబ్బారెడ్డి,తలారి సాయి ముదిరాజ్,యువ కిరణ్,మధుసూదన్ రెడ్డి,సీనియర్‌నాయకులు, యువ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు,ఇతర ముఖ్యులు పాల్గొన్నారు.

# రంజాన్ వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 11 (నినాదం న్యూస్):** రంజాన్ పర్వదినం సందర్భంగా మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ రంగారెడ్డి నగర్ 127 డివిజన్, గాంధీనగర్‌లోని ఈద్గా మహమ్మదీయలో ముస్లిం సోదరులు నిర్వహించిన పవిత్ర రంజాన్ ప్రార్థనల్లో పాల్గొన్నారు. శ్రీశైలంగౌడ్ మాట్లాడుతూ ఈద్–ఉల్–ఫితర్ వేడుకలను ముస్లింలందరూ ఆనందంగా జరుపుకొని అల్లా దీవెనలు అందుకోవాలని ఆకాంక్షించారు. నెలరోజుల కఠిన ఉపవాస దీక్షల అనంతరం జరుపుకునే ఈ రంజాన్ పండుగను ముస్లింలు అందరూ తమ కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో సంతోషంగా జరుపుకోవాలని ఆయన కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఖాజా మియా, బాబు మియా, జలీల్, మహ్మద్ అన్సార్, పాషా, వాజీద్, షాకీర్, ఫుర్కాన్, జావీద్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళల విద్యకు మార్గదర్శకులు పూలే దంపతులు

## జిల్లా ఎస్పీ కోటి రెడ్డి



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 11 నినాదం న్యూస్:** మహాత్మా జ్యోతిరావు పూలే జన్మదినం సందర్భంగా జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ కోటిరెడ్డి వారి సిబ్బందితో పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఎస్పీ మాట్లాడుతూ జ్యోతిరావు పూలే అంటరానితనం, కుల వ్యవస్థ నిర్మూలన కొరకు, మహిళలకు విద్యను అందించడం లో ఆయన చేసిన కృషి అనేకం. పూలే దంపతులు ఆయన భార్య భారతదేశం లో మహిళల విద్య కు మార్గదర్శకులు. అణగారిన వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం, వారికీ విద్యను అందించడం కొరకు పూలే అహర్నిశలు కష్టపడటం జరిగింది. నేటి యువతరం పూలే గురించి తెల్సుకొని ఆయన అడుగుజాడలలో నడుచుకోవాలని ఎస్పీ తెలిపినారు. ఇట్టి కార్యక్రమం లో ఏ ఆర్ డిఎస్పి వీరేష్, డిఎస్ బి ఇన్స్పెక్టర్ రాజు, ఆర్ ఐ డేవిడ్, ఆర్ఎస్ఐలు, సిబ్బంది తదితరులు పాల్గొనడం జరిగింది.

# పూలే ఆశయ సాధనలో ముందుకు సాగుదాం

## స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 11 నినాదం న్యూస్:** వికారాబాద్ జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి మాత్మ జ్యోతిబాపూలే జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలతో నివాళులర్పించారు, మాత్మ జ్యోతిబా పూలే ఆశయ సాధనలో మనమందరం ముందుకు సాగాలని తెలంగాణ ప్రభుత్వం ఆ దశగా ముందుకు సాగుతోందని పేద వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేస్తుందన్నారు, తెలంగాణ రాష్ట్ర ప్రజలకు వికారాబాద్ జిల్లా ప్రజలకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేస్తూ వికారాబాద్ లో ముస్లిం సహోదరులతో కలిసి రంజాన్ వేడుకల్లో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు అర్ధ సుధాకర్ రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ సత్యనారాయణ, సీనియర్ నాయకులు పిలారం మల్లేశం, పెండ్యాల అనంతయ్య, యువ నాయకులు సతీష్ రెడ్డి, రంగరాజ్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## సమాజంలో అన్నివర్గాల వారికి
# సమాన అవకాశాలు



**మెదక్‌ప్రతినిధి, ఏప్రిల్ 11 ( నినాదం న్యూస్):** మహిళల విద్య అభివృద్ధి కోసం మహిళలకు సమాజంలో సమాన అవకాశాలు కొరకు జ్యోతిబాపూలే చేసిన కృషి నేటి సమాజానికి స్ఫూర్తి అని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ కొనియాడారు. గురువారం కలెక్టర్ సమావేశ హాలులో వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిబాపూలే 198 జయంతి కార్యక్రమాన్ని నిర్వహించటం జరిగింది. కలెక్టర్ సంబంధిత అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ జ్యోతి ప్రజ్వలన చేసి పూలమాలలతో ఘనంగా నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ జ్యోతిరావు పూలే 198 జయంతి కార్యక్రమాన్ని ఇంత ఘనంగా నిర్వహించుకోవడం జరిగిందని బాలికల విద్యను ప్రోత్సహిస్తూ ఆడపిల్లలు చదువు కోవాలి అనే విధానాన్ని అమలులోకి తీసుకువచ్చి మొదటిగా జ్యోతిబా పూలే సతీమణి సావిత్రిబాయి పూలే గారికి విద్య నేర్పించి తద్వారా సమాజానికి విద్యను అందించిన స్ఫూర్తి ప్రదాత మహాత్మ జ్యోతిబాపూలే అని కొనియాడారు. సమాజంలో అన్ని వర్గాల వారికి సమాన అవకాశాల కోసం విశేషకృషి చేశారని సమాజంలో సమానత్వం, అందరూ విద్య నేర్చుకోవాలి మహాత్మా జ్యోతిబాపూలే నేటి సమాజానికి స్ఫూర్తి ప్రధాతగా చరిత్ర్ లో నిలిచిపోతారని చెప్పారు.అటువంటి మహానీయుల త్యాగాల ఫలితమే ఇప్పుడు మన సమాజం అనుభవిస్తుందని అన్నారు. మన రాజ్యాంగంలో మహిళల రక్షణ వారి హక్కులు ప్రాధాన్యత సంతరించుకుంటున్నాయని వివరించారు. మెదక్ జిల్లా కలెక్టర్‌గా రాకముందు వివిధ జిల్లాల్లో సబ్ కలెక్టర్, జాయింట్ కలెక్టర్, అనంతరం అదిలాబాద్ కలెక్టర్గ్గా కూడా పని చేశానని మహిళ ఐఏఎస్ ఆఫీసర్లు వద్ద పనిచేసి మంచి అధికారిగా మారడానికి వారిచ్చిన సలహాలు సూచనలు నాకు ఎంతగానో ఉపయోగపడ్డాయని చెప్పారు.ఏ విధమైన కమ్యూనికేషన్ లేని సమయంలో సమ సమాజ స్థాపనకు మహాత్మా జ్యోతి బాపూలే చేసిన సేవలు ఆదర్శనీయమన్నారు. సమానత్వం దేశంలో సామాజికంగా, ఆర్థికంగా అన్ని విధాలుగా వెనుకబడిన ప్రజల సమగ్ర అభివృద్ధి కోసం జ్యోతిబా పూలే విశేషంగా కృషి చేశారని అన్నారు. కుల,వర్ణ, లింగ వ్యవస్థలకు మరియు సాంఘీక దురాచారాలకు వ్యతిరేకంగా పోరాడిన యోధులు అని మరియు దళిత, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి కొరకు జ్యోతిబా పూలే చేసిన కృషి ఎనలేనిది వివరించారు.వివిధ సంక్షేమ వసతి గృహాలలో పనిచేస్తున్న నాలుగో తరగతి ఉద్యోగులను శాలువా ప్రశంసా పత్రంతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో వెనుకబడిన తరగతుల సహాయ సంక్షేమ అధికారి నాగరాజుగౌడ్, తెలంగాణ నాన్ గెజిటెడ్ అసోసియేషన్ అధ్యక్షులు నరేందర్, టీఎన్జీవోస్, జనరల్ సెక్రెటరీ రాజ్ కుమార్, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు అనురాధ, వసతి గృహ సంక్షేమ అధికారులు, బాల బాలికలు తదితరులు పాల్గొన్నారు



# మణుగూరులో రంజాన్ వేడుకలు

## ఎన్నికల కోడ్‌తో మౌనంగా ప్రచారం..







**మణుగూరు ఏప్రిల్ 11 ( నినాదం న్యూస్) :** పాప విముక్తి అనంతరం దయ ప్రేమ దాతృత్వం భిన్నత్వంలో ఏకత్వం చాటిచెప్పిన ముస్లింలు గురువారం అలింగనంతో ఈద్ ముబారక్ శుభాకాంక్షలు తెలుపుతూ రంజాన్ వేడుకలను మణుగూరులో ఘనంగా నిర్వహించుకున్నారు వేడుకలను పురస్కరించుకుని రాజకీయ నాయకులు స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాజీ ఎమ్మెల్యే ఎమ్మెల్యే రేగా కాంతారావు ఈద్ ముబారక్ సందర్భంగా ముస్లింలతో అలింగనం చేస్తూ ఒకరినొకరు శుభాకాంక్షలు తెలుపుతున్నారు. పట్టణంలో అన్ని మసీదులలో ముస్లిం సోదరులు ఒకరినొకరు ఆ లింగం చేసు కుంటూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఉదయం నుంచి మసీదులలో ప్రార్థనల లో పాల్గొన్న ముస్లిం సోదరులు ముస్లిం పెద్దలు ఈద్ ముబారక్ పండగ గురించి అల్లా బోధించిన బోధనల గురించి మత పెద్దలు వివరించారు. ప్రతి ముస్లిం సోదరులకు ఉపవాసాలు సమయంలో చింతన దానాలు ధర్మాలు ఇవన్నీ ప్రతి ముస్లిం జీవితం సార్థ కథకు దేవుడు ఇచ్చిన వరం. రంజాన్ చివరి రోజు ఈద్-ఉల్-ఫితర్ పండుగ ను ముస్లింలు ఘనంగా జరుపుకున్నారు . పట్టణంలో ముస్లిం సోదరులు ఇచ్చే ఇఫ్తార్ విందులో పాల్గొన్న రాజకీయ నాయకులు మసీదులో ముస్లిం లు ధరించే శాంతికి చిహ్నం టోపీలు పెట్టుకొని ప్రార్థన లో పాల్గొని అనంతరం విందు ఆరగించారు. రాజకీయాలకు మతాలకు అతీతంగా జరుపుకునే రంజాన్ వేడుకలు మణుగూరు పట్టణంలో వింత పరిస్థితులను సూచిస్తుంది. ఒకపక్క ఎన్నికల వేడి మరోపక్క రాజకీయ పరిస్థితులు మధ్య మసీదులలో రాజకీయ నేతలు ఎన్నికల కోడ్ ఉందని జాగ్రత్తలు తీసుకున్నారు. ముస్లిం సోదరులు అలింగం చేసుకుంటూ తద్వారా మౌనంగా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించుకు న్నారు. ఎక్కడ కూడా అల్లా చెప్పిన మాటలు జవదాటకుండా మౌనంగా తమ విధులు నిర్వహించుకుంటూ. అల్లా చెప్పిన విధంగా మాపై ప్రేమ అనురాగాలు దాతృత్వం దానధర్మంగా మీ మద్దతు మాకే ఉండాలని ధార్మిక భాషలో చెప్పగానే చెబుతున్నారు. ఒకవైపు ముస్లిం సోదరులు ఆనందాలు మరోవైపు రాజకీయ నాయకుల ప్రకటనలతో ఈ యాడాది రంజాన్ వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు.

# విజయవంతంగా లక్ష్మీబాయి విద్యాయాత్ర

## ప్రిన్సిపల్ రమణమ్మ



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 11 నినాదం న్యూస్:** పీఎంశ్రీ కార్యక్రమం 400మంది విద్యార్థినిలువికారాబాద్ జిల్లా కేంద్రంలోని ఎన్నేపల్లి సంఘం లక్ష్మీబాయి గురుకుల బాలికల పాఠ శాల కళాశాల విద్యార్థినిలు చేపట్టిన విద్యా విహారయాత్ర విజయవంతంగా ముగిసింది. ప్రిన్సిపల్ డాక్టర్ గోపిశెట్టి రమణమ్మ ఆధ్వర్యంలో పీఎం శ్రీ కార్యక్రమంలో భాగంగా జరిగిన ఈ విద్యాయాత్రలో ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాదులో ముఖ్యమైన స్థలాలు పురాతన కట్టడాలు గుర్తింపు ప్రదేశాలు ఇలా చాలా రకాల విద్యా సంబంధిత ప్రదేశా లను చూసి మరెన్నో అంశాలను నేర్చుకున్నారు. విద్యార్థులు తెలుగు ఆంగ్లం సైన్స్ సోషల్ వంటి పాఠ్యాంశాలలో ఉపాధ్యాయులు తరగతి గదుల్లో బోధించిన అంశాలను కల్లారా దగ్గరుండి చూసి నట్లు విద్యార్థులు తమనుభూతులను చెప్పుకున్నారు. గోల్కొండ సాలార్జంగ్ మ్యూజియం బిర్లా సైన్స్ మ్యూజియం లుంబిని పార్క్ తదితర ప్రదేశాలను విద్యా యాత్రలు సందర్శించారు. ఈ విద్యాయాత్ర క్షేత్ర సందర్శనగా ఉపయోగపడిందని విద్యాయాత్ర గురించి విద్యార్థులు అభిప్రాయ పడ్డారు. కొన్ని ప్రదేశాల్లో ప్రిన్సిపల్ రమణమ్మ ఆయా సబ్జెక్టుల ఉపాధ్యాయులు తరగతి పాఠ్యాంశాల్లోని సందర్భాలను విద్యార్థులకు తరగతుల వారీగా విద్యార్థులు బోధించారు. ఈ విద్యాయాత్రలో 5వ తరగతి నుంచి తొమ్మిదవ తరగతులకు చెందిన 400 విద్యార్థినిలు, 20 మంది ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు.

# పూలే ఆశయ సాధనకు కృషి



**జవహర్ నగర్ ఏప్రిల్ 11 ?నినాదం న్యూస్)** మున్సిపల్ కార్పోరేషన్‌లో మహనీయుల ఉత్సవ కమిటీ అధ్యక్షులు మండల సురేందర్, ప్రధాన కార్యదర్శి మొగిలిపాక పరశురాం ఆధ్వర్యంలో నిర్వహించిన మహాత్మ జ్యోతిబాపూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ యొక్క కార్యక్రమానికి మేయర్ దొంతగాని శాంతి కోటేశ్ గౌడ్ డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ కార్పొరేటర్లు అన్ని రాజకీయ పార్టీల అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు కుల,ప్రజా, సంఘాల అధ్యక్షులు ప్రజలు మహిళలు అధికసంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.వక్తలు మాట్లాడుతూ బడుగు బలహీన , అణగారిన వర్గాల జీవితాలు బాగుపడాలంటే మహాత్మ జ్యోతిరావు పూలే త్యాగాలను గుర్తు చేసుకుని వారి ఆశయ సాధన కోసం పోరాడాలని నేటి సమాజంలో ప్రతి ఒక్కరు ఇంగ్లీష్ విద్యను అభ్యసించి ఎన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మహాత్మ జ్యోతిభా పూలే ఆశయాలను త్యాగాలను కొనియాడారు మరో రెండు మూడు నెలల్లో సావిత్రి బాయి, మహాత్మ పూలే విగ్రహాలను జవహర్‌నగర్‌లో ఏర్పాటు చేస్తామని మహనీ యుల ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు.

# ముగిసిన రంజాన్ ప్రార్థనలు



**జవహర్ నగర్ ఎప్రిల్ 11(నినాదం న్యూస్)** కార్పొరేషన్‌లోగల ఆయా ఈద్గాల్లో రంజాన్ ఈదుల్ ఫితర్ ప్రార్థనలు ప్రశాంతంగా జరిగాయి. వెంకటేశ్వర కాలనీ లోని పాత ఈద్గా, అంబేద్కర్ నగర్ ఈద్గా, మల్కారం ఈద్గా, అరుంధతి నగర్ ఈద్గా, ఫరా నగర్ ఈద్గా, మల్కారం ఈద్గా, వికలాంగుల కాలనీ ఈద్గాలలో ప్రార్థనలు జరిగాయి. దేవుడి ఆజ్ఞలను తప్పకుండా అనుసరించాలని శాంతియుతమైన ప్రేమతో అన్ని సమస్యలను పరిష్కరించుకోవాలని అల్లాహుతాలా అన్ని వర్గాల ప్రజలకు అండగా ఉండి మంచి జరిగేలా కరుణించాలని ప్రార్థించారు. కార్యక్రమాలు ఎలాంటి గందరగోళం లేకుండా ప్రశాంతంగా ప్రార్థనలు ముగియడానికి సహకరించిన పోలీసు అధికారులకు జవహర్ నగర్ ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ అధ్యక్షులు, కార్యదర్శి ఎండి పాషా మియా టీ కాలేష ధన్యవాదాలు తెలిపారు.



# బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పూలే

## అణచివేతకు వ్యతిరేకంగా పోరాడిన యోధుడు



**ఖమ్మం ప్రతినిధి (నినాదం న్యూస్):** జ్యోతిరావు పూలే బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి అని బీఆర్ఎస్ పార్టీ ఖమ్మం పార్లమెంటరీ నియోజకవర్గ అభ్యర్ధి నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు. జ్యోతిరావు పూలే జయంతిని పురష్కరించుకుని గురువారం ఖమ్మం శ్రీశ్రీ సర్కిల్‌లోని పూలే విగ్రహానికి నామ నాగేశ్వరరావు, మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్,ఎమ్మెల్సీ తాతా మధు పూలమాల వేసి,ఘనంగా నివాళులర్పించి, ఆయన సమాజానికి అందించిన సేవలను స్మరించుకున్నారు. బహుజనులు,వెనుబడిన వర్గాల వారి సమానత్వం కోసం, అణగారిన వర్గాల వారి అభ్యున్నతి కోసం తన జీవితాన్ని ధారపోసిన మహనీయుడని అన్నారు.నామ నాగేశ్వరరావు మాట్లాడుతూ పూలే మహిళా సాధికారత ఉద్యమాలకు ఆధ్యుడని , మహిళల అభ్యున్నతికి ఎనలేని సేవలందించారని అన్నారు. భారతీయ సమాజానికి ఆయన ఎనలేని సేవలు అందించిన గొప్ప సంఘ సంస్కకర్త అని కొనియాడారు. కుల,అంటరానితనం నిర్మూళనకు కృషి చేసిన మహనీయుడని అన్నారు.అట్టడుగు వర్గాలు, కులాలు, నిరక్షరాస్యత, మహిళలపై సామాజిక దురాచారాలకు వ్యతిరేకంగాను, వారి హక్కుల కోసం పోరాడారని అన్నారు. కుల వ్యతిరేక ఉద్యమం నడిపి, మహిళ విద్యను మరింత ముందుకు తీసుకుపో యేందుకు పూలే చేసిన కృషికి విస్తృత గుర్తింపు లభించిందన్నారు. తన సతీమణి సావిత్రీబాయి పూలేని చదివించడంతో పాటు ఆమెనే ఉపాధ్యాయురాలిగా చేసి, పాఠశాలను స్థాపించి,విద్యను మహిళలకు అందించారని అన్నారు. అట్టడుగు వర్గాల వారి కోసం ప్రత్యేకించి పాఠశాలలు స్థాపించి, వారి ఉన్నతికి అవిశ్రాంతంగా శ్రమించారని అన్నారు.సామాజిక సంస్కరణలపై , స్త్రీ విముక్తి కోసం ఆయన రాసిన రచనలు , వ్యాసాలు ఎంతో ఉత్తేజపర్చాయని అన్నారు. అణిచివేత లేని సమ సమాజం కోసం పూలే నిరంతరం పోరాడిన గొప్ప సామాజిక వేత్త అని అన్నారు.సామాజిక ఉద్యమానికి తన జీవితాన్ని అంకితం చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ, పార్టీ జిల్లా నాయకులు తాళ్లూరి జీవన్ , నగర అధ్యక్షులు పగడాల నాగరాజు, కార్పొరేటర్ వలరాజు, పార్టీ జిల్లా నాయకులు ఆర్జేసీ క్రిష్ణ,బచ్చు విజయకుమార్, చిత్తారు సింహాద్రి యాదవ్, గోడ్డేటి మాధవరావు , వాకదాని కోటేశ్వర రావు, మోరంపూడి ప్రసాద్, నామ సేవా సమితి నుంచి పాల్వంచ రాజేశ్, కృష్ణప్రసాద్,సరిపూడి గోపి తదితరులు పాల్గొన్నారు.

# విద్య ప్రాధాన్యతను సమాజానికి చాటి చెప్పిన పూలే

## కేవీపీఎస్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు ఎం కృపాసాగర్



**మల్కాజిగిరి, ఏప్రిల్ 11(నినాదం న్యూస్):** మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా గురువారం మల్కాజిగిరిలోని కేవీపీ ఎస్ కార్యాలయంలో కేవీపీఎస్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్య క్షులు ఎం కృపాసాగర్ ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. తెలంగాణా ఆల్ పెన్ష నర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్య క్షులు పి నారాయణరెడ్డి అధ్యక్షత వహించి మాట్లాడుతూ మన దేశ స్వాతం త్ర్య నికి సుమారు వంద సంవత్సరాలకు ముందు 18వ శతాబ్దంలో మన దేశంలో ఉన్న సాంఘీక దురాచారాలకు వ్యతిరేకంగా పోరాడిన గొప్ప సంగ సంస్కర్త మహాత్మా జ్యోతిరావు పూలే. ఆనాటి దురాచారాలకు మూల కారణం మనిషికి విద్య లేకపోవడం వల్ల అని గ్రహించి ఆరోజుల్లో ఎటువంటి వసతులు లేని సమ యంలో ప్రజలకు విద్యనందించడానికి ఏంతో కృషి చేశారు. విద్యలేని వాడు వింత పశువు అన్నాడు. తన సొంత డబ్బుతో పాఠశాలలు ఏర్పాటు చేసి ఉచిత విద్యను అందించేం దుకు కృషి చేశారు. ఆనాడు ఆయనకున్న విద్య పట్ల ప్రాధాన్యత నేడు మన పాలకులకు లేదు. నేడు విద్య అంగట్లో సరుకుగా మార్చేశారు. కేవీపీఎస్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు ఎం కృపాసాగర్ మాట్లాడుతూ ఆనాడు హిందూ మతంలో అమలవుతున్న ధర్మశాస్త్రాలు పేరుతో ఆశాస్త్రీయమైన మూఢనమ్మకాలను ప్రజల్లో అమలు చేస్తూ, నిచ్చెన మెట్ల కుల వ్యవస్థ, కొందరికే విద్య,సతీసహగ మనం, బాల్యవివాహం,వితంతువులకు శిరోముం డనం లాంటి దూరాచారాలను పూలే ఆనాడే ఎదు రించాడు. తర్వాత కాలంలో ఎందరో సంఘసంస్కర్తలు ఆనాటి సనాథన ధర్మం లోని దూరాచారాలకు వ్యతిరేకంగా పోరాటం చేసి మనుషులంతా ఒక్కటే,అందరికి సమాన హక్కులు, మూఢనమ్మకాలకు తావులేకుండా శాస్త్రీయ పరంగా రాజ్యాంగాన్ని ఏర్పాటు చేసుకుని దేశం ముందుకు పోసాగింది.కానీ గత పది సంవత్సరాలుగా అధికారంలో వున్న గత పది సంవత్సరాలుగా అధికారంలో వున్న పాలకులు రాజ్యాంగాన్ని మార్చాలంటున్నారు. కులవ్యవస్థ వుండలంటున్నారు. శాస్త్రీయంగా నడపాల్సినది మతపరంగా నడిపిస్తున్నారు. ఆశాస్త్రీయమైన మూఢనమ్మకాలను ప్రభుత్వం స్వయంగా ప్రజల్లో నేర్పిస్తున్నారు. పాఠశాల పుస్తకాలలో పాత్యంశాలనే మార్చేస్తున్నారు.ఈరకంగా దేశాన్ని వెనక్కి తీసుకెళ్తున్నారు. ప్రజలు అన్ని గమనిస్తున్నారు.ప్రభుత్వానికి సరైన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విజయ్ కుమార్, మురళీమోహన్, ప్రదీప్ దాస్ గుప్తా, కొండల్, సూర్యకుమార్, శ్రీనివాస్, నరసింగరావు, మోహన్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పూలే జయంతి వేడుకలు

## నివాళులర్పించిన స్ఫూర్తి గ్రూప్ సభ్యులు



**కాప్రా, ఏప్రిల్ 11(నినాదం న్యూస్):** మహత్మ జ్యోతిరావు పూలే 197వ జయంతి సందర్భంగా గురువారం తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం స్ఫూర్తి గ్రూప్ సభ్యుల ఆధ్వర్యంలో సైనిక్ పురి చౌరస్తాలోని మహత్మ జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద సంస్మరణ సభను నిర్వహించారు. ముఖ్యఅతిథి తెలంగాణ ప్రజా సంస్కృతిక కేంద్రం రాష్ట్ర గౌరవాధ్యక్షులు రాములు,కోమటి రవి, జెచంద్రశేఖర్,మల్లేశంలుపాల్గొ ని పూలే విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పిం చారు.ఈ కార్యక్రమానికి స్ఫూర్తి గ్రూప్ బాధ్యులు గొడుగు యాద గిరిరావు అధ్యక్షత వహించారు. రాములు మాట్లాడుతూ పూలే ఆనాడు సామాజిక వివక్షలకు వ్యతిరేకంగా గొప్పగా పోరాడా రని, తను కూడా వివక్షను ఎదుర్కొని చదువుకోటానికి ఎన్ని ఆటంకాలు వచ్చినా ముందుకే సాగారని చెప్పారు. అంటరానితనం బడుగు బలహీన వర్గాలు చదువు నిరాకరించబడిన తరుణంలో తన భార్య సావిత్రిబాయి పూలే ను తర్ఫీదు చేసి అంట రాని కులాల పిల్లలకు ముఖ్యంగా ఆడపిల్లలకు విద్యను బోధించారని అంతేకాకుండా అనేక విద్యాసంస్థలు ఏర్పాటు చేసి పీడిత ప్రజలకు విద్యను అందించడంలో ఎంతో గొప్ప కృషి చేశారన్నారు. అంతేకాకుండా బాల్య వివాహాలకు వ్యతిరేకంగా పోరాటం కాకుండా వితంతువులకు ఆశ్రయము కల్పించి కుటుంబీకుల దాష్టికాలకు బలైపోయిన తల్లులకు ఆదరణ కల్పించి వారి పిల్లలను కూడా పెంచి పెద్ద చేసిన గొప్ప మానవతావాది అని అన్నారు. అనేక సంఘసంస్కరణలను చేసి మహాత్ముడు అనిపించుకున్నారు. జ్యోతిరావు పూలేను ఆనాడి బ్రాహ్మణ భావజాలంతో ఉన్న సనాతన వాదులు ఎన్నో కష్టనష్టాలు గురి చేశారన్నారు. ప్లేగు వ్యాధి వచ్చినప్పుడు ప్రజలకు సేవలు చేసి దానికే బలైన గొప్ప సంఘసంస్కర్త జ్యోతిరావు పూలే. నేడు పాలకులు నేడు భారత ప్రజలు నిర్మించుకున్న రాజ్యాంగాన్ని పూర్తిగా ధ్వంసం చేసి సనాతన మనువాదాన్ని కొత్త రాజ్యాంగంగా రూపొందించుకోవాలని ప్రయత్నిస్తున్నారని దానికి వ్యతిరేకంగా గట్టిగా పోరాడాలని అన్నారు. ప్రసాద్ బాబు, సిహెచ్ నాగేశ్వరరావు, ప్రసాద్ బాబు, కోమటి రవి, మల్లేశం, నరసింహారావు, సిహెచ్ నాగేశ్వరరావు పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎన్ శ్రీనివాస్, మురారి, వెంకటేశ్వరరావు, సంపత్, హెచ్ వి స్వామి, సిహెచ్ నాగేశ్వరరావు వెంకటసుబ్బయ్య, జి శివరామకృష్ణ, ఆర్ఎస్ఆర్ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు

# పూలేకి ఘన నివాళులు



**ఖమ్మం ఏప్రిల్11, ( నినాదం న్యూస్):** మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా ఖమ్మం శ్రీశ్రీ సర్కిల్ నందు గల జ్యోతిరావు పూలే గారి విగ్రహానికి మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ గారు, ఎమ్మెల్సీ తాతా మధు గారు, ఎంపీ నామా నాగేశ్వర రావు గారు, మేయర్ పునుకొల్లు నీరజ గారు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఆధునిక భారతదేశంలో సామాజిక న్యాయం, మహిళా సాధికారత ఉద్యమాలకు ఆద్యుడు పూలే అని వారు ప్రసంసించారు. చదువులతోనే సమన్యాయం, అభివృద్ధి సాధ్యమని నమ్మిన మహాత్ముడు అని చెప్పుకొచ్చారు. మహాత్మా జ్యోతిరావు పూలే మార్గంలోనే తాము పయనిస్తున్నమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజి సుడా ఛైర్మన్ బచ్చు విజయ్ కుమార్, రాజేసీ కృష్ణ , తాళ్లూరి జీవన్ కుమార్, దేవబక్తుని కిషోర్ బాబు, మోరంపూడి ప్రసాద్, కృష్ణ ప్రసాద్ , సరిపూడి గోపి, పార్టీ పట్టణ అధ్యక్షులు పగడాల నాగరాజు, ముస్లిం మైనార్టీ నాయకులు తాజుద్దీన్ , ఫిరోజ్ కార్పొరేటర్ మక్బూల్ తదితరులు పాల్గొన్నారు. .

# కారేపల్లిలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించిన పోలీసులు




**కారేపల్లి, ఏప్రిల్ 11 (నినాదం న్యూస్):** ఓటు హక్కును ప్రతి ఒక్కరూ ఆయుధంగా మలుచుకొని ప్రశాంతమైన వాతావరణంలో ఓటు హక్కు వినియోగించుకోవా లని కారేపల్లి సిఐ తిరుపతిరెడ్డి, ఎస్ఐ రాజారాం అన్నారు. కారేపల్లి మండల కేంద్రంతోపాటు గేట్ కారేపల్లి, మేకల తండా, మంగల్ తండాతో పాటు ఆయా గ్రామాలలో ఓటర్లు తమ ఓటు హక్కును ప్రశాంత వాతావరణంలో ఉపయోగించుకునేలా ఓటర్లకు ఆత్మవిశ్వాసం కలిగేలా గురువారం మిలటరీ బలగంతో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. సిఐ తిరుపతిరెడ్డి మాట్లాడుతూ.. కారేపల్లి మండల కేంద్రం తో పాటు మండలంలోని 41 గ్రామపంచాయతీలలో పార్లమెంట్ ఎన్నికలు అర్హులైన ప్రతిఒక్కరూ తమ ఓటును సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. తమరు వేసే ఓటును ప్రతిఒక్కరు ఆయుధంగా మలుచుకుని సరైన మార్గంలో నడుచుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎస్సై రాజారాం, పోలీస్‌సిబ్బంది, మిలటరీ బలగం తదితరులు పాల్గొన్నారు..

# భక్తిశ్రద్ధలతో రంజాన్

- మతసామరస్యాన్ని చాటిన ఈద్-ఉల్-ఫితర్ పర్వదినం
- ఈద్గాలు, మసీదులలో ప్రత్యేక నమాజులు
- ఈద్గాల నమాజుల్లో పాల్గొన్న మంత్రి తుమ్మల , ఎంపి నామా, మాజీ మంత్రి పువ్వాడ, ఎమ్మెల్సీ మధు,రాయల నాగేశ్వరరావు







**ఖమ్మం, ఏప్రిల్ 11,(నినాదం న్యూస్):** పవిత్ర రంజాన్ మాసంలో కఠోర నిష్టతో 30రోజుల రోజా ఉపవాస దీక్షల అనంతరం చంద్రవంక దర్శనంతో గురువారం ఈద్-ఉల్-ఫితర్ పర్వదిన వేడుకలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.ఈద్గాలు, మసీదులలో జరిగిన ప్రత్యేక పర్వదిన నమాజులలో ఆధ్యాత్మిక శోభ వెల్లివిరిసింది. మతసామరస్యాన్ని చాటి చెబుతూ ఈ పర్వదినం వేడుకలు ఊరురా ఘనంగా జరిగాయి. మిత్రుల ఆత్మీయ ఆ లింగనాలు, సేమ్యాలు, బిందు భోజనాలతో ఆత్మీయ అనుబంధాన్ని పంచుకున్నారు. ఖమ్మం నగరంలోని ఉమెన్స్ కళాశాల వద్ద ఉన్న ఈద్గా, గొల్లగూడెం ఈద్గా, అన్ని మసీదులలో గురువారం ఉదయం నిర్వహించిన రంజాన్ నమాజులో భక్తులు ఆధ్యాత్మిక చింతనతో పాల్గొన్నారు. ఉదయమే ఈద్గాల వద్దకు చేరుకున్న నమాజీలు క్రమశిక్షణతో వరుసగా మోకాళ్లపై ఉండి ఇమామ్లా ఆదేశాల ప్రకారం ప్రత్యేక నమాజులో పాల్గొన్నారు. నమాజ్ అనంతరం ఒకరికొకరు ఆత్మీయ ఆలింగణం చేసుకొని ఈద్ ముబారక్ తెలుపుకున్నారు. పేదలకు దానధర్మాలు చేశారు. మసీదులలో తమ పూర్వీకుల సమాధుల వద్దకు వెళ్లి అంజలి ఘటించారు. అనంతరం కులమత వర్గ భేదాలకు అతీతంగా తమ మిత్రులను ఇండ్లకు ఆహ్వానించి సేమ్యా పాయసం ఇచ్చి విందు భోజనాలతో ముస్లింలు తమ ఆత్మీయ అనుబంధాన్ని చాటుకున్నారు. మతసామరస్యాన్ని చాటి చెబుతూ ఈ పర్వదినం అందరిలో ఐక్యతను నింపింది. ఖమ్మం నగరంలోని గొల్లగూడెం ఈద్గా వద్ద జరిగిన ఈద్-ఉల్-ఫితర్ నమాజ్ లో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పాల్గొన్నారు. రంజాన్ పర్వదినం ప్రతి కుటుంబంలో సుఖ సంతోషాలు వెల్లివిరియాలని ఆకాంక్షించారు. ఐక్యతను , స్నేహ భావాన్ని, మతసామరస్యానికి ఈ పర్వదినం ప్రతీకగా నిలిచిందని మంత్రి తుమ్మల తెలియజేశారు. ఈ నమాజులో మత పెద్దలతో పాటు ఎంపీ నామా నాగేశ్వరరావు, రాష్ట్ర గిడ్డంగుల శాఖ ఛైర్మన్ రాయల్ నాగేశ్వరరావు, ఎమ్మెల్సీ మధు, వివిధ డివిజన్ల కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు. గొల్లగూడెం ఈద్గాలో జరిగిన ప్రత్యేక నమాజ్ కు నగరంలోని వివిధ డివిజన్ల నుంచి, పలు పరిసర గ్రామాల నుంచి ముస్లింలు భారీ సంఖ్యలో హాజరయ్యారు. స్థానిక ఉమెన్స్ కళాశాల వద్ద ఉన్న ఈద్గాలో జరిగిన ప్రత్యేక నమాజులో మత పెద్దలు నమాజును భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ నమాజులో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన నమాజీలు పాల్గొన్నారు. ప్రత్యేక నమాజులో మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, ఎస్బిఐటి విద్యాసంస్థల ఛైర్మన్ ఆర్ జె సి కృష్ణ , స్థానిక కార్పొరేటర్ పసుమర్తి రామ్మోహన్, పి నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# సర్వమత ఐక్యతకు ప్రతీక రంజాన్..

- కోదాడలో ఘనంగా రంజాన్ వేడుకలు...

**కోదాడ, ఏప్రిల్ 11 (నినాదం న్యూస్)**
రంజాన్ పండుగ అందరి జీవితాల్లో సుఖ సంతోషాలు కలుగ జేయాలని కోదాడ పెద్ద మసీదు ఇమాం మౌలానా అబ్దుల్ ఖాద్రి రషాదీ అన్నారు. గురువారం రంజాన్ పండుగ సందర్భంగా సాలర్జంగ్ పేట ఈద్గా లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి మాట్లాడారు.రంజాన్ లో పాటించిన నైతిక జీవనం కొనసాగించాలని కోరారు. అల్లా దీవెనల తోనే రంజాన్ మాస ఉపవాస దీక్షలు విజయ వంతం అయ్యాయన్నారు. ముస్లిం సోదరులు ఒకరికి ఒకరు ఆ లింగనం చేసుకొని శుభాకాంక్షలు తెలుపుతున్నారు. ఈ కార్యక్రమంలో బాబు చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మౌలానా మహమ్మద్ అహ్మద్ నద్వి, హమీద్ మౌలానా కౌన్సిలర్లు మథర్ సాహెబ్,షఫీ, షాబుద్దీన్ మైనార్టీ నాయకులు అల్తాఫ్ హుస్సేన్,బాజాన్ ,నయీమ్, ఖాజమైనోద్దీన్,బాగ్దాద్, బాషమియా, ఎజాజ్,ముస్తఫా, శంమీ , బాబా,మాజారోద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

**ఈద్గా వద్ద ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు**
కోదాడ పట్టణ పరిధిలోని సాలార్జంగ్ పేట ఈద్గా వద్ద ముస్లిం సోదరులకు కోదాడ మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని ప్రమీల శ్రీనివాస్ వైస్ చైర్మన్



కందుల కోటేశ్వరరావు నాయకులు సిహెచ్ లక్ష్మీనారాయణ రెడ్డి వంగవీటి రామారావు పారసీతయ్య కౌన్సిలర్ గంధం గిరి సైదా నాయక్ సిపిఎం నాయకులు ముత్యాలు ముస్లిం సోదరులకు రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. అల్లా దయతో అందరూ సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు.

**బాబు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పేదలకు నిత్యవసర సరుకులు పంపిణీ**
రంజాన్ పర్వదినం పురస్కరించుకొని బాబు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 2000 మంది పేదలకు నిత్యవసర సరుకుల కిట్లను పంపిణీ చేసినట్లు బాబు



చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మౌలానా మహమ్మద్ అహ్మద్ నద్వి తెలిపారు. గత పది సంవత్సరాలుగా బాబు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పేదలకు నిత్యవసర సరుకులు పంపిణీ తో పాటు నీటి ఎద్దడి నివారణకు ఉమ్మడి రాష్ట్రవ్యాప్తంగా బోరు నిర్మాణాలు చేపట్టినట్లు తెలిపారు. రంజాన్ మాసం మొత్తం పేదలకు అనేక సహాయ కార్యక్రమాలు పెద్ద ఎత్తున నిర్వహించామన్నారు. బాబు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. పేదల సంక్షేమమే చారిటబుల్ ట్రస్ట్ లక్ష్మన్నారు విద్యా వైద్యం నిత్యవసరాలు కనీస అవసరాలు తీర్చడమే బాబు చారిటబుల్ ట్రస్ట్ లక్ష్యంగా పేర్కొన్నారు.

## నిజాం పాలనకు వ్యతిరేకంగా పోరాడిన వీరవనిత ముత్తమ్మ

- సీపీఐ పార్టీ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ సభ్యులు తమ్మెర విశ్వేశ్వర్ రావు



**తొర్రూరు, ఏప్రిల్ 11 (నినాదం న్యూస్)**
నిజాం నిరంకుశ చర్యలకు వ్యతిరేకంగా ఉద్యమించిన వీర వనిత మొగుళ్లపల్లి ముత్తమ్మ అని.. ముత్తమ్మ మరణం సిపిఐ పార్టీకి తీరని లోటు అని సిపిఐ పార్టీ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ సభ్యులు తమ్మెర విశ్వేశ్వరరావు అన్నారు. గురువారం తొర్రూరు మండలంలోని వెంకటపురం గ్రామానికి చెందిన తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు మొగుళ్ళపల్లి ముత్తమ్మ పార్థివ దేహానికి ఎర్రజెండా కప్పి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా విశ్వేశ్వరరావు మాట్లాడుతూ ఆనాడు తెలంగాణ సాయుధ పోరాటంలో కొండపల్లి గోపాల్ రావు నాయకత్వంలో మొగుళ్ళ పల్లి మల్లయ్య, పురుషోత్తం తదితరులతో కలిసి రజాకారులకు వ్యతిరేకంగా పోరాడి, జాల్నా జైలులో జైలు జీవితం గడిపిన వ్యక్తులు... తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కావాలని, తెలంగాణ ప్రజలకు నైజాం నవాబు నుండి విముక్తి పొందాలని, నైజాం నిరంకుశ చర్యలకు వ్యతిరేకంగా పోరాడిన వ్యక్తి మొగుళ్ళపల్లి మల్లయ్య, ముత్తమ్మ లు.ఆనాటి సాయుధ పోరాట ఫలితంగా తెలంగాణ ప్రాంత విముక్తి చెందడం జరిగిందని... .అటువంటి పోరాట యోధురాలు మరణించడం కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటు అని అన్నారు. నివాళులర్పించిన వారిలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు కామ్రేడ్ ఓమ బిక్షపతి, జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ఘనపురం లక్ష్మణ్, అమ్మపురం గ్రామ సిపిఐ పార్టీ నాయకులు పబ్బోజుఏకాంత చారి, వెంకటాపురం గ్రామ మాజీ సర్పంచ్ శీలం లింగన్న గౌడ్ తదితరులు ఉన్నారు.

## అక్రమ వడ్డీ ఫైనాన్స్ వ్యాపారస్తులపై పోలీసుల దాడులు

- 12 మందిపై కేసులు నమోదు. రూ. 3,71,240, పలు డాక్యుమెంట్లు స్వాధీనం

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 11 (నినాదం న్యూస్)**
ప్రజల అవసరాలను ఆసరాగా చేసుకుని అధిక వడ్డీ వసూలు చేస్తూ, సామాన్యులను ఇబ్బంది పెడుతున్న వ్యాపారులపై జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే ఆదేశాలతో బుధవారం రాత్రి జిల్లాలోని భూపాలపల్లి, కాటారం, మహాదేవ్‌పూర్‌లో ఏకకాలంలో పలు అక్రమ వడ్డీ, ఫైనాన్స్ వ్యాపారుల ఇల్లు, కార్యాలయాలపై భూపాలపల్లి, కాటారం డిఎస్పీల ఆధ్వర్యంలో 12 బృందాలతో పోలీసులు దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో 193 ప్రామిసరీ నోట్లు, 93 ఏటీఎం కార్డులు, 61 ఖాళీ చెక్కులు, 28 బ్యాంకు పాసు బుక్కులు, 109 బ్యాంకు చెక్కులు, 13 బాండ్ పేపర్లు, 11 పట్టా పాస్ బుక్కులు, రూ.3,71 240 స్వాధీనం చేసుకొని, 12 మందిపై కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతూ పేద ప్రజల నుండి అధిక వడ్డీ వసూలు చేసే అక్రమ వ్యాపారులు పై కఠిన చర్యలు తప్పవని, కేసులు నమోదుతో పాటు తగిన చర్యలు చేపడతామని హెచ్చరించారు. అక్రమ వడ్డీ ఫైనాన్స్ వ్యాపారులు చేస్తున్న ఆర్థిక మోసాలను తట్టుకోలేక కొందరు బాధితులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తమ దృష్టికి వచ్చిందని, ఎస్పి పేర్కొన్నారు. అక్రమ మార్గాల ద్వారా, అధిక వడ్డీ ద్వారా, అమాయక ప్రజల



నుండి డబ్బులు వసూలు చేస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని ఎస్పీ అన్నారు. బాధితులు వడ్డీ వ్యాపారుల వివరాలు పోలీసులకు తెలియజేయాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచడంతోపాటు సమగ్ర విచారణ జరిపి న్యాయం చేస్తామన్నారు. అలాగే ప్రజలు అనుమతులు లేని వడ్డీ, ఫైనాన్స్ వ్యాపారస్తులను నమ్మవద్దని కోరారు. ఈ దాడుల్లో భూపాలపల్లి డిఎస్పి ఏ. సంపత్ రావు, కాటారం డిఎస్పి జి. రామ్మోహన్ రెడ్డి, భూపాలపల్లి, కాటారం, మహదేవ్పూర్, ఇన్స్పెక్టర్లు నరేష్ కుమార్, నాగార్జున రావు, రాజేశ్వర్ రావు, సిసిఎస్ ఇన్స్పెక్టర్ రవీందర్, భూపాలపల్లి కాటారం సబ్ డివిజన్ పరిధిలోని ఎస్ఐలు పాల్గొన్నారు.

## నినాదం కథనానికి స్పందన...

- చెరువు శిఖం భూములు ఆక్రమిస్తే పీడీ యాక్ట్ నమోదు చేస్తాం...
- చెరువులో అక్రమ మట్టి తవ్వకాలు జరిపిన తీవ్రమైన చర్యలు తీసుకుంటాం..
- ప్రజలకు ఉపయోగపడే వనరులు గ్రామ ఊర చెరువులు...
- కోదాడ ఎమ్మార్వో సాయి గౌడ్

**కోదాడ, ఏప్రిల్ 11 (నినాదం న్యూస్)**
నినాదం కథనానికి అధికారులు స్పందించారు. కబ్జాకు గురవుతున్న కోదాడ పెద్ద చెరువు అనే వార్త శీర్షికను నినాదం బుధవారం ప్రచురించింది. ఈ కథనానికి అధికారులు స్పందించారు. కోదాడ ఎమ్మార్వో సాయి గౌడ్, ఎన్ఎస్పిఏఈ విశ్వనాథ్ కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్న సంఘటన స్థలాన్ని గురువారం పరిశీలించారు. ప్రొక్లైన్ సహాయంతో మట్టిని తొలగించారు. ఆక్రమించేందుకు ప్రయత్నించిన వారిపై విచారణ చేసి చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సందర్భంగా



తహసిల్దార్ మాట్లాడుతూ...ప్రజలకు, రైతులకు, జంతువులకు నీటి అవసరాలు తీర్చే గ్రామ ఊర చెరువులను , శిఖం భూములను ఆక్రమించేందుకు ప్రయత్నిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని పీ డి యాక్ట్ నమోదు చేస్తామని హెచ్చరించారు. అనుమతులు లేకుండా మట్టి తవ్వకాలు జరిపిన కఠినమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. గ్రామ ఊర చెరువులను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ఎక్కడైనా ఆక్రమణలకు పాల్పడితే తమ దృష్టికి తీసుకురావాలని తప్పనిసరిగా చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

## మహాత్మా జ్యోతి బాపులే జయంతి వేడుకలు

- నివాళులు అర్పించిన ఉద్యోగులు, సిబ్బంది

**వరంగల్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 11 (నినాదం న్యూస్)**
మహాత్మా జ్యోతి బాపులే 197 వ జయంతి నీ పురస్కరించుకొని బల్దియా ప్రధాన కార్యాలయం లోని కౌన్సిల్ హాల్ లో గురువారం ఏర్పాటు చేసిన కార్యక్రమం లో ఉన్నతాధికారులు సిబ్బంది జే ఏ సి నాయకులు ఔట్ సోర్సింగ్ డ్రైవర్స్ యూనియన్ నాయకులు పాల్గొని పూల మాలలు సమర్పించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ రవీందర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశం లో అధికారులు మాట్లాడుతూ అంటరానితనం, కులవ్యవస్థ నిర్మూలనతో పాటు మహిళోద్ధరణకు కృషి చేసిన సామాజిక తత్వవేత్త, ఉద్యమకారుడు, మహనీయుడు సంఘసేవకుడు మహాత్మా జ్యోతి బాపులే అని, దిగువ కులాల ప్రజలకు సమాన హక్కులను పొందాలని సత్య శోధక్ సమాజ్ (సొసైటీ ఆఫ్ సీకర్స్ ఆఫ్ ట్రూత్) ను ఏర్పాటు చేశారని,విద్య యొక్క విశ్వీకరణను సమర్థించిన మొదటి సంస్కర్త బాపూలే అని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో హార్టికల్చర్ అధికారి రమేష్, సూపరిండెంట్ ఆనంద్, జేఏసీ అధ్యక్షులు గౌరీ శంకర్, ప్రధాన కార్యదర్శి గోల్కొండ శీను, మోరే రమేష్, డ్రైవర్స్ అవుట్సోర్సింగ్ యూనియన్ అధ్యక్షులు దేవేందర్, ప్రసాద్ ప్రధాన కార్యదర్శి, నాగుల శ్రీకాంత్ కోశాధికారి,



దొడ్డిపాటి రాజేందర్, జవాన్ అశోక్, ఫిల్టర్ బెడ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## సింగిల్ విండో చైర్మన్ సస్పెండ్ విషయంలో అధికార పార్టీకి ఎదురుదెబ్బ

**చౌటుప్పల్, ఏప్రిల్ 11 (నినాదం న్యూస్)**
తాను అవినీతికి పాల్పడ్డానని అధికార దాహంతో అధికార పార్టీ నాయకులు తనను సింగిల్ విండో చైర్మన్ పదవి నుండి డిస్మ్వాలిఫై చేయించిన, సహకార ట్రిబ్యునల్ కోర్టులో తాను ఎటువంటి అవినీతి చేయలేదని కేవలం నిరాదార ఆరోపణలతో ఫిర్యాదు చేశారని అభియోగిస్తూ కోఆపరేటివ్ ట్రిబ్యునల్ కోర్టు ఇచ్చిన తీర్పు అధికార పార్టీ నాయకులకు చెంపపెట్టు లాంటిదని మీడియా సమావేశంలో తెలిపిన చౌటుప్పల్ బిఆర్ఎస్ నాయకుడు సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి అనంతరం ప్రెస్ మీట్లో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి మాట్లాడుతూ నెలరోజుల క్రితం నాపై తప్పుడు ఆరోపణలు చేస్తూ అధికార పార్టీ వైస్ ఛైర్మన్ చెన్నగోని అంజయ్య కోఆపరేటివ్ అధికారులకు ఫిర్యాదు చేయగా ఎటువంటి విచారణ జరపకుండా తనను సస్పెండ్ చేశారని, దీనిపై బిఆర్ఎస్ చైర్మన్ కోఆపరేట్ ట్రిబ్యునల్ కోర్టుకు వెళ్ళగా వారు నాపై నిరాధార ఆరోపణలు చేశారని వారు చేసిన అభియోగాలను కొట్టివేస్తూ తిరిగి సింగిల్ విండో చైర్మన్ గా ఎన్నికయ్యానని తెలిపారు.జిల్లా మంత్రి, నియోజకవర్గ ఎమ్మెల్యే ఒత్తిడితో అధికారులు ఏకపక్ష నిర్ణయం తీసుకున్నారని, అవిశ్వాసం పెట్టాలంటే సుమారు తొమ్మిది మంది డైరెక్టర్ల అభియోగాలు ఉండాలని కేవలం ఒకే ఒక్క కాంగ్రెస్ డైరెక్టర్ ఇచ్చిన ఫిర్యాదుతో నన్ను సస్పెండ్ చేశారని ఆవేదన వ్యక్తం చేస్తూ.. 750 మెట్రిక్ టన్నుల గోదాం కట్టడానికి 57 లక్షల రూపాయల తో అదనంగా 6,86,375 రూపాయలతో (63,86,375) మొత్తం బిల్డింగ్ నిర్మాణం చేయడం జరిగింది. రెండు ఉన్న కొనుగోలు కేంద్రాలను 20 వరకు పెంచమని అందులో విధులు నిర్వహించడానికి అందరి అభిప్రాయం మేరకే నూతన ఉద్యోగులను తీసుకున్నామని, అయినా వారికి మేము బ్యాంకు రూపేనా జీతాలు అందించామని దీనిని కూడా రాజకీయం చేస్తూ నాపై తప్పుడు అభియోగం చేశారు వీటన్నిటిలో నాపై ఫిర్యాదు చేసిన వైస్ చైర్మన్ చేన్నగోని అంజయ్య సంతకం ఉండడం కూడా విశేషం..
కోపరేట్ ట్రిబ్యునల్ కోర్టు వీటన్నిటిని పరిగణలో తీసుకొని నాపై చేసిన ఆరోపణలు నిరాధార ఆరోపణలుగా చేస్తూ తిరిగి నన్ను నియమించారు. తాను చైర్మన్‌గా ఎన్నికైన నాలుగు సంవత్సరాలలో రాజకీయాలకు అతీతంగా సొసైటీని అభివృద్ధి చేశాను. కోటి రూపాయల సొసైటీ వ్యాపారాన్ని 12 కోట్లకు చేర్చాను. రైతులకు ఎన్నో విధాలుగా సహాయం చేశానని ఎరువుల విషయంలో ఏ ఒక్క రైతు రోడ్డు ఎక్కలేదు గన్ని బ్యాగులు సమయానికి కొనుగోలు కేంద్రాల కు అందించి పూర్తిస్థాయిలో ధాన్యాన్ని



కొనుగోలు చేశాము. రైతుల పంట రుణాలు, ఎడ్యుకేషన్ రుణం తీసుకొచ్చానని ఉమ్మడి నల్గొండ జిల్లా స్థాయిలో సొసైటీలలో చౌటుప్పల్ సొసైటీ ని మొదటి స్థానంలో నిలిపానని, నాపై కొందరు రాజకీయ దురుద్దేశంతో నా ప్రతిష్ట దిగజర్చేందుకు తప్పుడు ఆరోపణలు చేశారని దీనిలో భాగంగా నేను అవినీతి చేశానని సామాజిక మాధ్యమాల్లో కూడా పోస్టులు పెట్టారని వారిపై కూడా పరువు నష్టం దావా వేస్తానని తెలిపారు.

## రంజాన్ ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్న మంత్రి కొండా



**వరంగల్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 11 (నినాదం న్యూస్)**
వరంగల్ తూర్పు నియోజకవర్గంలో నిర్వహించిన రంజాన్ వేడుకల్లో అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ పాల్గొన్నారు. ఖిలా వరంగల్, పోతన నగర్ ఈద్గాల్లో ముస్లింల సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి సురేఖ ముస్లిం సోదర, సోదరీమణులను ఉద్దేశించి మాట్లాడుతూ నెల రోజుల పాటు కఠోర ఉపవాస దీక్షలు చేపట్టి గురువారం పండుగ జరుపుకుంటున్న ముస్లిం సోదర, సోదరీమణులందరికీ మంత్రి శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ముస్లింల అభ్యున్నతికి, వారి సంక్షేమానికి కట్టుబడి ఉందని మంత్రి స్పష్టం చేశారు. మంత్రిగా ఈద్గా ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొనటం సంతోషాన్నిచ్చిందని అన్నారు. రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని అల్లాను ప్రార్థించినట్లు మంత్రి తెలిపారు.

**స్పృహ తప్పిన బాలుడికి మంత్రి సురేఖ సపర్యలు**
పోతన నగర్ ఈద్గాలో ప్రార్థనలు జరుగుతున్న సమయంలో ఎండ తీవ్రతతో స్పృహ తప్పిపోయిన బాలుడికి మత్రి సురేఖ సపర్యలు చేశారు. కూల్ డ్రింక్ తాగించి, బాలుడు కోలుకున్న తర్వాత రంజాన్ శుభాకాంక్షలు తెలిపి, కాసేపు ముచ్చటించారు.

**ఉర్సు దర్గా పీఠాధిపతి ఆతిథ్యాన్ని స్వీకరించిన మంత్రి సురేఖ**
రంజాన్ పండుగను పురస్కరించుకొని మంత్రి కొండా సురేఖ ఉర్సు దర్గా పీఠాధిపతి ఉబేద్ బాబా నివాసంలో ఆతిథ్యాన్ని స్వీకరించారు.ఉర్సు దర్గా పీఠాధిపతి ఉబేద్ బాబా, వారి తండ్రి నవీద్ బాబా, ఇతర కుటుంబ సభ్యులకు మంత్రి సురేఖ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రంజాన్ ప్రత్యేక వంటకమైన షీర్ ఖుర్మాను మంత్రి సురేఖ స్వీకరించారు.

**ఖుర్షీద్ హోటల్ యజమాని ఇంట్లో మంత్రికి ఆతిథ్యం**
అనంతరం మంత్రి సురేఖ మండిబజార్ లోని ఖుర్షీద్ హోటల్ యజమాని ఖుర్షీద్ ఆహ్వానం మేరకు వారి ఇంటిని సందర్శించి, ఆతిథ్యాన్ని స్వీకరించారు. రంజాన్ పండుగను పురస్కరించుకొని ఖుర్షీద్ కుటుంబ సభ్యులు మంత్రి కి సాదర స్వాగతం పలికి, నూతన వస్త్రాలను ప్రదానం చేశారు. మంత్రి సురేఖ వారికి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమాల్లో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, తెలంగాణ ఫైనాన్స్ కమిషన్ ఛైర్మన్ సిరిసిల్ల రాజయ్య, కడియం కావ్య తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక సమ సమాజ నిర్మాణానికి పూలే మార్గంలో నడుద్దాం

**వరంగల్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 11 (నినాదం న్యూస్)**



వరంగల్ జిల్లా కె వి పి ఎస్ కమిటీ ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే 197వ జయంతిని ఘనంగ నిర్వహించటం జరిగినది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ప్రధాన కార్యదర్శి ఆరూరి కుమార్ వరంగల్ ములుగు రోడ్ జంక్షన్ లోని జ్యోతి రావ్ పూలే విగ్రహానికి పూలమాలతో నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు కెవిపిఎస్ ఏప్రిల్ నెల మహనీయుల మాసంగా ప్రకటించుకుని, అనేక సామాజిక చైతన్య కార్యక్రమాలు చేయటం అభినందనీయమని అన్నారు. పూలే అంబేడ్కర్ జయంతుల స్ఫూర్తితో కుల వివక్ష వ్యతిరేక ఉద్యమాన్ని సామాజిక న్యాయం కోసం పోరాటాలు కొనసాగించాలని అన్నారు.రాజ్యాంగం రిజర్వేషన్లు, ప్రభుత్వ రంగ సంస్థలు, రక్షణ ప్రైవెట్ రంగంలో రిజర్వేషన్ల, సాధనకు సామాజిక ఉధ్యామాలు నడపలన్నారు.దళిత గిరిజన బలహీన వర్గాలకు క్రమంగా రిజర్వేషన్లు దూరమయ్యే ప్రమాదం ఉందని, మహాత్మా జ్యోతీ రావ్ పూలే స్ఫూర్తితో కులరహిత సమాజం కోసం సామజిక న్యాయాన్ని మత సామరస్యాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర కమిటీ సభ్యులు జిల్లా సహాయ కార్యదర్శి ఉసిల్ల కుమార్, జిల్లా సభ్యులు ఇనుముల ఎలిషా, వెంకటలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

మహనీయుడు జ్యోతిరావు పూలే ఆశయ సాధనకు కృషి చేయాలి
కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా సహాయ కార్యదర్శి డొనుక దర్గయ్య.


## బహుజన మహనీయుడు జ్యోతిరావు పూలే జయంతి వేడుక




**తొర్రూరు, ఏప్రిల్ 11 (నినాదం న్యూస్)**
బహుజనుల ఆరాధ్య దైవం మహనీయుడు జ్యోతిరావ్ పూలే ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా సహాయ కార్యదర్శి డొనుక దర్గయ్య పిలుపునిచ్చారు. గురువారం అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం కృషిచేసిన మహనీయుడు సంఘసంస్కర్త జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దర్గయ్య మాట్లాడుతూ బహుజనుల అభివృద్ధి చెందాలంటే అది ఒక విద్యాతోనే సాధ్యమని తెలిసి విద్యాలయాలు నిర్మించి పేద బడుగు బలహీన వర్గాల ప్రజలు చదువుకోవడానికి కృషిచేసిన మహనీయుడు జ్యోతిరావు పూలే అని కొనియాడారు. మహిళలకు కూడా తన సహచరి సావిత్రిబాయి పూలే తో కలిసి విద్య నేర్పించిన మహోన్నత వ్యక్తి అని అన్నారు. బహుజనులంతా సంఘటితంగా పోరాటాలకు సిద్ధమై బహుజన రాజ్యాధికార మే లక్ష్యంగా ముందుకు సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం నాయకులు తిమ్మిడి రవి తదితరులు ఉన్నారు.

## ఫూలేకు నివాళులర్పించిన కలెక్టర్

**నిజామాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 11 (నినాదం న్యూస్)**



మహాత్మా జ్యోతిబా పూలే 198వ జయంతిని పురస్కరించుకుని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు ఘనంగా నివాళులర్పించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో జ్యోతిబాపులే చిత్రపటానికి కలెక్టర్ పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా జ్యోతిరావు పూలే అందించిన సేవలను, ముఖ్యంగా మహిళల విద్యాభివృద్ధి కోసం అనితరసాధ్యమైన రీతిలో కొనసాగించిన కృషిని గుర్తు చేసుకున్నారు. పూలే జయంతి కార్యక్రమంలో కలెక్టర్ క్యాంప్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## బీద విద్యార్థినికి సైకిల్ అందజేత




**మిర్యాలగూడ, ఏప్రిల్ 11 (నినాదం న్యూస్)**
జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో మిర్యాలగూడలో 8వ తరగతి అభ్యసిస్తున్న సాయి సింధు అనే బీద విద్యార్థినికి దాత అల్లాని వెంకటేశ్వర్లు శ్రీదేవి దంపతులు ఎనిమిది వేల రూపాయల విలువైన సైకిల్ ను అందజేశారు. రోటరీ క్లబ్ మిర్యాలగూడ ఆధ్వర్యంలో గవర్నర్ సందర్శన సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఈ సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎన్. విజయ్ కుమారి మాట్లాడుతూ దూరం నుండి పాఠశాలకు వస్తున్న విద్యార్థినికి సైకిల్ అందజేయడం అభినందనీయమని గతంలో కూడా జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించారు సేవా తత్పరులు అల్లాని వెంకటేశ్వర్లు శ్రీదేవిని అభినందించారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ ప్రతినిధులు పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రంజాన్ పర్వదినానికి ప్రత్యేక ప్రార్థనలు చేసిన వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే



**వరంగల్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 11 (నినాదం న్యూస్)**
ముస్లింలకు అత్యంత పవిత్రమైనటువంటి రంజాన్ పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని గురువారం హన్మకొండ బొక్కల గడ్డ ఈద్గాలో వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అంతరరం ఈద్గాలో విచ్చేసినటువంటి ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ ఈద్-ఉల్-ఫితర్ సందర్భంగా ముస్లింలు తమ పవిత్ర ప్రార్థనలతో అల్లా దీవెనలు పొందాలని కోరారు. మత సామరస్యాన్ని లౌకిక వాదాన్ని కాపాడేందుకు తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. అల్లా దీవెనలతో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, ప్రజలంతా కలిసి మెలిసి సుఖసంతోషాలతో జీవించాలని అల్లాను ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ముస్లిం సోదరులు, తదితరులు పాల్గొన్నారు.

## రైతులను ఇబ్బందులకు గురి చేయవద్దు...

- మిల్లులకు వచ్చే దాన్యం త్వరితగతిన దించాలి..
- తరుగు పేరుతో రైతులను మోసం చేయవద్దు..
- ప్రభుత్వ నిబంధనలు అతిక్రమిస్తే మిల్లర్లపై చర్యలు తప్పవు
- అడిషనల్ కలెక్టర్ బిఎస్ లక్ష్మి..



**కోదాడ, ఏప్రిల్ 11 (నినాదం న్యూస్)**
రైతులను ఇబ్బందులకు గురి చేయకుండా మిల్లులకు వచ్చే ధాన్యం త్వరగా దించుకోవాలని అడిషనల్ కలెక్టర్ బి ఎస్ లక్ష్మి అన్నారు. కోదాడ పట్టణ పరిధిలోని తమ్మరబండ, కొమరబండ గ్రామాల్లో రైస్ మిల్లులను అడిషనల్ కలెక్టర్ బి ఎస్ లక్ష్మి గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ధాన్యం కొనుగోళ్లపై పలు సూచనలు చేశారు.రైతులకు ఇబ్బందులు కలుగకుండా చూడాలన్నారు. తూకాలలో ఎటువంటి తేడా రావద్దని తెలిపారు రైతులు. ధాన్యం మధ్య దళారులకు అమ్మి మోసపోవద్దని ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో సిహెచ్ సూర్యనారాయణ, కోదాడ తహసిల్దార్ సాయి గౌడ,రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలి

- పసుపు బోర్డు పేరుతో అర్వింద్ మళ్లి గెలవాలని చూస్తున్నారు
- బీఆర్ఎస్ ఎంపి అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్

**నిజామాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 11 (నినాదం న్యూస్)**
కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీ ల పేరుతో ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చి ప్రజలను మోసం చేస్తుందని , ప్రజలు ఇప్పటికైనా 6 గ్యారంటీలను ఇవ్వని ప్రభుత్వాన్ని నిలదీస్తూ పసువు బోర్డు ఇవ్వని అరవింద్ ను నిలదీయాలని బాజిరెడ్డి గోవర్ధన్ అన్నారు. గురువారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని దుబ్బ ఎంకే గార్డెన్ లో నిర్వహించిన ఎంపి ఎన్నికల సన్నాహక సభ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే గణేష్ బిగాల అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిఆర్ఎస్ ఎంపి అభ్యర్థి , మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ హాజరయ్యారు. ఈ సంధర్భంగా బాజిరెడ్డి, బిగాల గణేష్ గుప్తాలు మాట్లాడుతూ ఆరు గ్యారంటీల పేరుతో ప్రజలను మభ్యపెట్టిన ఘనత



కాంగ్రెస్ కే దక్కిందని, కెసిఆర్‌ని ఎందుకు గెలిపించుకోలేదని ప్రజలు ఆవేదన చెందుతున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో నీరు లేదు, కరెంటు కోతలు మాత్రమే ఉన్నాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత రైతులకు నీరు అందక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని, నీరు లేక కరెంటు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు అని పేర్కొన్నారు. కళ్యాణ్ లక్ష్మి, షాదీ ముబారక్ కేసీఆర్ ప్రభుత్వం ఇచ్చిన డబ్బులను అందిస్తున్నారని, తులం బంగారం ఇప్పటివరకు ఎవరికైనా ఇచ్చారా అనేక సమస్యలతో ప్రజలు బాధలు పడుతుంటే ప్రజల సమస్యలు పరిష్కరించకుండా చోద్యం చూస్తున్నారన్నారు. బిజెపి ప్రభుత్వం ఎంపీగా ఉన్న అరవింద జిల్లాకు చేసింది ఏమీ లేదని, పసుపు బోర్డు పేరుతో ఎంపీగా గెలిచిన అరవింద్ మళ్లీ అదే పేరుతో గెలవాలని చూస్తున్నారన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఎందుకు గెలవలేదు అని ప్రజలు ఆలోచన చేస్తున్నారని, కెసిఆర్ ని ఎందుకు గెలిపించుకోలేక పోయామని మదన పడుతున్నారని తెలిపారు. అందుకే నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన తనను గెలిపిస్తే డిల్లీలో గొంతును వినిపిస్తనన్నారు. కాంగ్రెస్, బిజెపి ప్రభుత్వాలకు ఎంపీ సీట్లతో బుద్ధి చెప్పాల్సిన అవసరం వచ్చిందన్నారు. ఈ కార్యక్రమం లో మేయర్ దండు నీతూ కిరణ్, విజి గౌడ్ ,సిర్ప రాజు,దారం సాయిలు, సుజిత్ ఠాకూర్,సుదాం రవిచందర్ సత్యప్రకాశ్, ప్రభాకర్ రెడ్డి,ఎనగందుల మురళి, పంచరెడ్డి సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## మహిళల విద్య కోసం పోరాటం చేసిన మహోన్నత వ్యక్తి ఫూలే

- ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షులు వరదభట్టు వేణురాజ్



**నిజామాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 11 (నినాదం న్యూస్)**
మహాత్మ జ్యోతిబా పూలే జయంతి సందర్భంగా ఎన్ ఎస్ యు ఐ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు వరదభట్టు వేణు రాజ్ జిల్లా కాంగ్రెస్ పార్టీ భవన్ లో జ్యోతిబాపూలే చిత్రపటానికి పూలమాలవేసి అనంతరం వినాయక నగర్ లోని ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వేణు రాజ్ మాట్లాడుతూ భారతదేశంలో మహిళలకు విద్యలో సమాన హక్కు లేదని భావించి జ్యోతిబాపూలే ఆయన భార్యకు విద్యను నేర్పి మహిళలకు విద్యను అభ్యసించే విధంగా పాఠశాలలు ఏర్పాటు చేయడం జరిగిందని, మహిళల విద్య కోసం పోరాటం చేయడం జరిగిందని అన్నారు. కేవలం అగ్రకులాల వారికి పరిమితమైన విద్యను బడుగు బలహీన వర్గాల ప్రజలకు కూడా అందే విధంగా కృషి చేసిన వ్యక్తి జ్యోతిబాపూలే అని, సమాజంలో సమానత్వం రావాలంటే విద్య ద్వారానే జరుగుతుందని విద్య కొరకు కృషి చేసిన వ్యక్తి జ్యోతిబాపూలే అని ఆయన అన్నారు .స్త్రీలకు ఆత్మధైర్యం కల్పించి వారి హక్కుల కోసం పోరాడే సాధికారత కల్పనకు కృషి చేసిన మహనీయుడని,భారతదేశంలో కుల వివక్షకు వ్యతిరేకంగా పోరాడిన గొప్ప వ్యక్తి జ్యోతిరావు పూలే అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ యుఐ జిల్లా ఉపాధ్యక్షులు వరుణ్, చింటూ, మాజీ ఎస్సి నాయకులు రాజ్ గగన్, యూత్ కాంగ్రెస్ నాయకులు మహేందర్, రోహిత్, బాబులు, రేవంత్, అక్షయ్, శివ , టీ.వరుణ్ రాజ్, టీ. ప్రణయ్ రాజ్, శ్రీనివాసచారి, హరికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రంజాన్ వేడుకలు



**కోదాడ, ఏప్రిల్ 11 (నినాదం న్యూస్)**
ముస్లింలు అత్యంత పవిత్రంగా భావించే రంజాన్ పర్వదిన వేడుకలు అనంతగిరి మండలం ఖానాపురం గ్రామంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ముస్లింలు చిన్న పెద్ద అనే తేడా లేకుండా నూతన వస్త్రాలు ధరించి ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఖానాపురం మైనార్టీ యూత్ అధ్యక్షుడు షేక్ సుభాని స్వగృహం వద్ద రంజాన్ వేడుకలలో గౌడ సంఘం జిల్లా నాయకులు ఉయ్యాల వీరయ్య గౌడ్ ,గుండు వేలాద్రి గౌడ్ పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.

## జీవన్ రెడ్డికి ఓటు వేస్తే ఇందూరు అంధకారమే..

- చాయ్ పే చర్చలో ఎంపీ అరవింద్ ధ్వజం

**నిజామాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 11 (నినాదం న్యూస్)**
కేవలం ఎన్నికలు వచ్చినప్పుడే కాంగ్రెస్ పార్టీకి మైనార్టీలు గుర్తుకొస్తారని, వారిని ఓటు బ్యాంకు కోసమే కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ఉపయోగించుకుంటున్నాయని నిజామాబాద్ బిజెపి ఎంపీ అభ్యర్థి ధర్మపురి అరవింద్ విమర్శించారు. గురువారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని దుబ్బ ప్రాంతంలో జరిగిన ఛాయ్ పే చర్చ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలతో నరేంద్ర మోడీ పాలనపై అభిప్రాయాన్ని తెలుసుకున్నారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ చేసే కోసపూరిత అబద్ధపు వాగ్దానాలు ఆచరణ సాధ్యం కానీ ప్రకటనలపై ప్రజలకు అర్థమయ్యేలా వివరించారు. కేంద్రంలో బిజెపిని గెలిపిస్తే రైతు సంక్షేమానికి మోడీ ప్రత్యేక కృషి చేయనున్నట్లు ఆయన తెలిపారు. అదేవిధంగా వ్యవసాయ ఆధారిత పరిష్కారం ఏర్పాటుకు నిజామాబాద్ సరైన ప్రదేశమని మూడోసారి బిజెపిని గెలిపిస్తే దేశం అన్ని విధాల అభివృద్ధి చెందుతుందని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అవినీతికి కొమ్ముకాస్తూ ఉందన్నారు. మోడీ రాకముందు వరి మద్దతు ధర 1300 రూపాయలు ఉంటే మోడీ వచ్చాక 2000 రూపాయలు దాటిందన్నారు. గతంలో బిజెపి అధికారంలో లేకముందు జిల్లా కేంద్రంలో కేవలం ఒకే



ఒక రైల్వే బ్రిడ్జి ఉండేదని తాను వచ్చాక జిల్లా వ్యాప్తంగా ఏడు బ్రిడ్జిలను తీసుకురావడం జరిగిందని వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీ అవినీతి కారణంగానే చక్కర పరిశ్రమలు తెలుసుకోవడం లేదని మండిపడ్డారు. కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి జీవన్ రెడ్డి ముస్లింలకు సైతం ఇవ్వాలని ఆందోళన చేశారని గుర్తు చేశారు. వారికి పౌరసత్వంలో ఇస్తే ఇక ప్రపంచవ్యాప్తంగా ప్రత్యేకంగా ముస్లిం దేశాలు ఎందుకని ఆయన ప్రశ్నించారు. కార్యక్రమంలో అర్బన్ ఎమ్మెల్యే సూర్యనారాయణ గుప్తా, సీనియర్ నేత పోతాంకర్ లక్ష్మీనారాయణ, కార్పొరేటర్ పంచరెడ్డి ప్రవళిక శ్రీధర్ లతోపాటు పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జ్యోతిరామ్ పూలే ఆశయ సాధనకు కృషి చేయాలి



**కోదాడ, ఏప్రిల్ 11 (నినాదం న్యూస్)**
బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మేధావి సంఘ సృష్టికర్త బాపూ జ్యోతిరామ్ పూలే జయంతి వేడుకలను గురువారం చిలుకూరు మండలం రామాపురం గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సంఘం అధ్యక్షులు ఇనుగుర్తి వెంకటరమణ , నియోజకవర్గ బీసీ సంఘ సంఘం అధ్యక్షులు నిగడాల వీరయ్య ,జిల్లా ప్రధాన కార్యదర్శి కాంగ్రెస్ పార్టీ నాయకులు రాయబారపు వెంకటేశ్వర్లు ,మండల పార్టీ ముస్లిం మైనార్టీ నాయకులు షేక్ హస్న , రామాపురం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు నల్లబోతు సత్యనారాయణ, సర్పంచ్ మీసాల గంగయ్య లింగయ్య , తిపిరి శెట్టి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## రక్తదాత నాగేందర్‌కు సన్మానం

**నిజామాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 11 (నినాదం న్యూస్)**
నగరంలోని వినాయక్ నగర్ లో గల బస్వా గార్డెన్ లో 50 సార్లు రక్తదానం చేసి గవర్నర్ ద్వారా అభినందనలు పొందిన కస్తూరి నాగేందర్ ను జేసీఐ ఇందూర్ ఆధ్వర్యంలో శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా జేసీఐ ఇందూర్ అధ్యక్షుడు కే. మనోజ్ కుమార్ మాట్లాడుతూ నాగేందర్ 50 సార్లు రక్తదానం చేసి ఎంతో మందికి ప్రాణం పోయడం ఆదర్శనీయమన్నారు. ఇతని స్ఫూర్తి తో నేడు మరికొందరు రక్తదానం చేస్తున్నారన్నారు. అనంతరం ఇటీవల జేసీఐ ఆధ్వర్యంలో ఇందూర్ రెడ్ క్రాస్ సంస్థ లో రక్త దానం చేసిన వారికీ అభినందిస్తూ సర్టిఫికెట్ లు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమం లో జేసీఐ



జోన్ ఆఫీసర్ నయన్, ప్రధాన కార్యదర్శి వినోద్ నాయక్, కోశాధికారి, సందీప్, ప్రాజెక్ట్ చైర్మన్ జైపాల్, , సభ్యులు డాక్టర్ అమర్ నాథ్,ప్రవీణ్, రామ్మోహన్, తదితరులు పాల్గొన్నారు.

## కుంభం రాములు మృతి బాధాకరం



**చింతపల్లి, ఏప్రిల్ 11 (నినాదం న్యూస్)**
డిండి మండలం కందుకూరు గ్రామానికి చెందిన కుంభం రాములు మృతి బాధాకరమని నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.గురువారం కందుకూరు గ్రామంలో రాములు మృతి దేహానికి పూల మాల వేసి నివ్వాలర్పించారు. అనంతరం రాములు కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించారు.ఆయన వెంట అంజల్ రావు, సూరి,వెంకటయ్య తదితరులు ఉన్నారు.

## ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఘనంగా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

**మల్హర్ రావు, ఏప్రిల్ 11 (నినాదం న్యూస్)**
మల్హర్ రావు మండల కేంద్రమైన తాడిచెర్లలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కేసారపు నరేష్ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే గారి 198వ జయంతి వేడుకలు ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఈ విధంగా కేసారపు నరేష్ మాట్లాడుతూ సమాజంలో కులపరమైన వివక్షణం అన్యాయాలను రూపుమాపడానికి తన జీవితాన్ని దార పోసిన మహాత్మ జ్యోతిరావు పూలే గారి ఆశయాలు కొనసాగించాలని



కోరుకుంటున్నాం. ఈ కార్యక్రమంలో ఇందారపు సాగర్, ఇందారపు రామయ్య, ఇందారపు రమేష్, కే సారపు అరుణ్, ఇందారపు దీక్షిత్, అరుణ్, హేమంత్, బబ్లు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యను అందించడంలో కృషి చేసిన మహోన్నతుడు ఫూలే

**నిజామాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 11 (నినాదం న్యూస్)**
ప్రజలకు విద్యను అందించడంలో ఎంతో కృషి చేసిన మహోన్నతుడు మహాత్మ జ్యోతిబాపూలే అని జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు కెంపుల నాగరాజు అన్నారు. మహాత్మ జ్యోతిబాపూలే జయంతి సందర్భంగా నిజామాబాద్ నగరం లోని జ్యోతిబాపూలే చౌరస్తా వద్దగల అమరవీరుల పార్కులో జ్యోతిబాపూలే విగ్రహానికి జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు కెంపుల నాగరాజు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాత్మ జ్యోతిబాపూలే ప్రజలకు విద్యను అందించడంలో ఎంతో కృషి చేసిన మహోన్నతుడని, ఆయన తో పాటు సతీమణి అయినటువంటి సావిత్రిబాయి పూలే తో కలిసి మహిళలకు విద్యను అందించారని, ఫులే బాలికల కోసం మొదటి పాఠశాలను 1848లో పూణేలో ప్రారంభించారు అని అన్నారు. అతను వితంతువుల కోసం ఒక గృహాన్ని స్థాపించారు అని, భారతదేశ బాలికల కోసం ఒక పాఠశాల ప్రారంభించిన మొట్టమొదటి స్థానిక భారతీయులు అని అన్నారు. అంటరానితనం, కులవ్యవస్థ నిర్మూలనతో పాటు మహిళోద్ధరణకు కృషి చేసిన మహనీయుడు అని అన్నారు. ఫులే తన అనుచరులతో కలిసి, దిగువ కులాల ప్రజలకు సమాన హక్కులను పొందటానికి సత్యశోధక్ సమాజ్ ను ఏర్పాటు చేశారు. అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం, సామాజిక సంస్కరణ ఉద్యమంలో ఫులే ఒక మహనియుడు అని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ రాష్ట్ర ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి రేవంత్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎనుగందల మురళి, జిల్లా బీసీ నాయకులు శివ



ముదిరాజ్, కస్తూరి కృష్ణ, పి.సురేష్, కుర్లె శివ, విద్యార్థి విభాగం జిల్లా నాయకుడు ప్రతాప్, జిల్లా అధికార ప్రతినిధి అమంద్ ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల ఆరోగ్య రీత్యా డంపింగ్ యార్డ్‌ను తరలించాలి

- సిపిఎం నగర కార్యదర్శి గుడికందుల సత్యం



**కరీంనగర్, ఏప్రిల్ 11 (నినాదం న్యూస్)**
ఈరోజు సిపిఎం నగర కమిటీ ఆధ్వర్యంలో కాలిపోయి దట్టమైన పొగ వస్తున్న డంపింగ్ యార్డ్ ను సందర్శన చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం నగర కార్యదర్శి గుడికందుల సత్యం మాట్లాడుతూ, ప్రతి సంవత్సరము వేసవి లో డంపింగ్ యార్డ్ తగలబడి పోతుందని,దీని మూలంగా దట్టమైన పొగ వ్యాపించి నగర ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నా రని,మున్సిపల్ అధికారులు,నగరమేయర్ శాశ్వత పరిష్కారం చూపించకపోవడం సిగ్గుచేటని అన్నారు. కేవలం కాలిపోయి పొగ వస్తున్నప్పుడు తూతూ మంత్రంగా పర్యటనలు చేసి చేతులు దులుపుకుంటున్నారని శాశ్వతంగా డంపింగ్ యార్డ్ ను తరలించడంలో ఎందుకు నిర్లక్ష్యం వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వర్షాకాలంలో తడిసినప్పుడు తీవ్రమైన దుర్వాసన వస్తుందని, వేసవిలో కాలిపోయి పొగ రావడం మూలంగా ఆటోనగర్, అలుగునూర్,హౌసింగ్ బోర్డు, కోతి రాంపూర్, కట్టరాంపూర్ భగత్ నగర్,పాత బజార్ కాలనీవాసులు ఊపిరాడక అనారోగ్యానికి గురవుతున్నారని, బాటసారులకు దారి కనిపించక ప్రమాదాలు జరుగుతున్న ప్రభుత్వ అధికారులు స్పందించకపోవడం సిగ్గుచేటని అన్నారు. పక్కనే కోట్లాది రూపాయలు వెచ్చించి తడి చెత్త, పొడి చెత్త తో కంపోస్ట్ తయారు చేస్తామని షెడ్లు నిర్మించి నిరుపయోగంగా వదిలేశారని, కంపోస్ట్ తయారు చేస్తామని చెప్పి కేటాయించిన కోట్లాది రూపాయలు ఎవరి జేబులు నింపుకున్నారని ప్రశ్నించారు. స్మార్ట్ సిటీగా ఎంపికైన నగరంలో సంవత్సరానికి కేంద్ర ప్రభుత్వం 100 కోట్లు, రాష్ట్ర ప్రభుత్వం,100 కోట్లు కేటాయిస్తుందని గొప్పలు చెబుతున్న పాలకులు 200 కోట్ల రూపాయలను ఎక్కడ పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నగర ప్రజల పైన ఇంటి పన్ను, నల్ల పన్ను, రోడ్డు పన్ను అని పన్నుల మీద పన్నులు వేస్తున్న మున్సిపల్ అధికారులు,నగర ప్రజలకు ఎందుకు సౌకర్యాలు కల్పించడం లేదని ప్రశ్నించారు. ఇప్పటికే కోవిడ్ మూలంగా ప్రజలకు శ్వాసకోస ఇబ్బందులు వచ్చాయని, డంపింగ్ యార్డ్ నుండి వచ్చే పొగ మూలంగా ప్రజలు ఊపిరాడక ఇబ్బందులు పడుతున్నారని, ఒకపక్క తీగల వంతెన,బృందావన కాలనీ, అహల్లాదకరమైన బోటింగ్ ఏర్పాటు చేస్తామని గొప్పలు చెప్పుకున్న పాలకులు పక్కనే ఉన్న డంపింగ్ యార్డ్ ను ఎందుకు తరలించడం లేదని అన్నారు. ఇప్పటికైనా నగర మేయర్ స్పందించి వెంటనే డంపింగ్ యార్డ్ ను తరలించాలని, డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నగర కమిటీ సభ్యులు పున్నం రవి,జి. తిరుపతి,కొంపెల్లి సాగర్, నాయకులు కోనేటి నాగమణి, ఆర్.శ్రీనివాస్,కనకరాజు, చెలికాని శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రంజాన్ వేడుకలు



**వెల్గటూర్, ఏప్రిల్ 11 (నినాదం న్యూస్)**
ఉమ్మడి వెల్గటూర్ మండలంలో గుల్లకోట, జగదేవ్ పేట, శాఖపూర్, అంబారిపేట,పాతగుడూర్ గ్రామాలలోని ఈద్గాల వద్ద అత్యంత పవిత్రమైన రంజాన్ (ఈద్-ఉల్-ఫితర్) పండుగను పురస్కరించుకుని పెద్దఎత్తున ముస్లిం-మైనార్టీ సోదరులు నమాజ్ నిర్వహించారు. ఈ మాసంలో పవిత్ర దివ్య ఖురాన్ గ్రంథం ఆవిర్భావం జరిగినందున ముస్లిం-మైనార్టీ ప్రజలు అత్యంత పవిత్రమైనదిగా భావించి నెల రోజుల పాటు కఠోరమైన ఉపవాస దీక్షలు చేపట్టి నెలవంక దర్శనమియ్యడంతో ఈద్ ను జరుపుకోవడం ప్రత్యేకత. శాఖపూర్ గ్రామంలో నిర్వహించిన ఈద్ వేడుకల్లో మాజీ మంత్రి భారాస పార్టీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ హాజరై ముస్లీం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఉమ్మడి మండల పరిషత్ కో-ఆప్షన్ సభ్యులు మహ్మద్ రియాజ్,ఇమామ్,మౌజాన్,సదర్,ముస్లీం మతపెద్దలు మహ్మద్ సలీం,రఫీ, ఫకీరోద్దిన్,అనీఫ్, అల్లీ,రహీం, అబ్దుల్లా, అలీం, అబ్బాస్, దస్తగిరి, అంకూస్, హఫీజ్, తాజ్, ప్యార్ మియా, నజీర్, బాబర్, సాదిక్ ఉమ్మడి మండల ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ శ్రీనివాస్‌కు ఘన సన్మానం



**జమ్మికుంట, ఏప్రిల్ 11 (నినాదం న్యూస్)**
హుజురాబాద్‌కు చెందిన డాక్టర్ పోతరాజు శ్రీనివాస్ ఇటీవల ఫెలో షిప్ ఇన్ క్లినికల్ కార్డియాలజీ పూర్తి చేసిన సందర్భంగా గురువారం హుజురాబాద్ పెరిక సంఘం నాయకులు హుజురాబాద్ లోని శ్రీ దుర్గ హాస్పిటల్ లో డాక్టర్ శ్రీనివాస్ ను మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పుష్ప గుచ్చాలు అందించి, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మీస రమేష్, బండి రమేష్, అంకతి శ్రీనివాస్, ఆకుల వెంకటరాజం, భారత ప్రభాకర్, భారత రజనీకాంత్, ముక్కెర కనకయ్య, పోతరాజు వీరయ్య, ఉగ్గె పరమేశ్వర్, మీస తిరుమలేష్, పోతరాజు ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# కరాటేతో ఆత్మ విశ్వాసం..ఆత్మస్థైర్యం..

- ఆల్ఫోర్స్ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ వి. నరేందర్ రెడ్డి



**జగిత్యాల, ఏప్రిల్ 11 (నినాదం న్యూస్)**
జగిత్యాల జిల్లా మల్యాల రోడ్ లోని ఆల్ఫోర్స్ స్కూల్ లో ఒకినావా మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో గురువారం ఈ విద్యా సంవత్సరం కరాటే లో శిక్షణ పొందిన విద్యార్థిని, విద్యార్థులకు కలర్ బెల్ట్ అప్ గ్రేడింగ్ టెస్ట్, సర్టిఫికెట్స్ ల ప్రధానోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆల్ఫోర్స్ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ వి నరేందర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ వి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ కరాటే అనేది అతి ప్రాచీనమైన యుద్ధ విద్య అని అన్ని యుద్ధ విద్యలకు కరాటే మాతృ కళ అని అన్నారు. అలాగే కరాటే నేర్చుకొని అందులో సాధించే సర్టిఫికెట్స్ ద్వారా భవిష్యత్తులో ఉన్నత విద్య, ఉన్నతమైన ఉద్యోగాలు స్పోర్ట్స్ రిజర్వేషన్ కోటాలో సాధించడానికి అవకాశం ఉంటుందని విద్యార్థులకు తెలియజేశారు. అంతేకాకుండా విద్యార్థిని విద్యార్థులకు కరాటే లోని మెలకువలు వాటిని సాధించే ప్రక్రియలలో క్రమశిక్షణ అలాగే సమాజంలో జరిగే విపత్కర పరిస్థితులను ఎలా ఎదుర్కోవాలో ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు వివరించారు. మల్యాల ఆల్ఫోర్స్ బ్రాంచ్ కి చెందిన విద్యార్థులు జిల్లా స్థాయి, రాష్ట్ర స్థాయి, జాతీయ స్థాయి కరాటే పోటీల్లో పాల్గొనటమే కాకుండా పథకాలు సాధించటం అభినందనీయమన్నారు. అలాగే అంతర్జాతీయ స్థాయిలో రానించాలన్నారు. ఈ కార్యక్రమానికి చీఫ్ ఎగ్జామినర్ గా తెలంగాణ రాష్ట్ర కరాటే అసోసియేషన్ చైర్మన్ ఒకినావా మార్షల్ ఆర్ట్స్ అకాడమీ డిప్యూటీ గ్రాండ్ మాస్టర్ కె వసంత్ కుమార్ హాజరై పిల్లల యొక్క శక్తి సామర్థ్యాలు ప్రతిభా పాటవాలను పరీక్షించి అందులో ఉత్తమ ప్రతిభాపాటవాలు అత్యంత నైపుణ్యం కనబర్చిన పిల్లలకి బెల్టులు, సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆల్ఫోర్స్ స్కూల్ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయని ఉపాధ్యాయులు,కరాటే అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు, కోచ్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మతసామరస్యానికి ప్రతీక రంజాన్ పండగ

- ప్రముఖ డాక్టర్ జి. వంశీకృష్ణ



**జమ్మికుంట, ఏప్రిల్ 11 (నినాదం న్యూస్)**
మతసామరస్యానికి ప్రతీక రంజాన్ పండగ అని జమ్మికుంట పట్టణానికి చెందిన ప్రముఖ డాక్టర్ జి వంశీకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం రంజాన్ పండుగను పురస్కరించుకొని పట్టణానికి చెందిన ముస్లిం నాయకుడు తాజ్ ఇంటికి తేనీటి విందుకు హాజరైన సప్తగిరి హాస్పిటల్ డాక్టర్ జి వంశీకృష్ణ మాట్లాడుతూ ముస్లింలు ఎంతో భక్తి శ్రద్ధలతో ఉపవాస దీక్షను ఆచరించడం అది వారికే సాధ్యమని ఒకవైపు ఎండలు మండుతున్న కనీసం ఒక చుక్క నీరు కూడా తాగకుండా కఠిన నియమాలతో వారు పవిత్రంగా ఉపవాసం ఉండి రంజాన్ మాసంలో తమ భక్తిని చాటుకుంటారని ఇది అభినందనీయమని ఆయన అన్నారు. వారిని వారి కుటుంబ సభ్యులను ఆ అల్లా మంచిగా చూడాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సప్తగిరి హాస్పిటల్ అడ్మినిస్ట్రేటర్ సిరిసేటి అశోక్ కుమార్ గౌడ్ ముస్లిం నాయకుడు తాజ్ ఉన్నారు.

## మత సామరస్యానికి ప్రతీక రంజాన్



**జమ్మికుంట, ఏప్రిల్ 11 (నినాదం న్యూస్)**
ప్రపంచ దేశాలలో రంజాన్ పండుగను ముస్లిం సోదరులు అత్యంత కఠిన ఉపవాస దీక్షలతో క్రమశిక్షణతో నియమ నిబంధనలను పాటిస్తూ రంజాన్ మాసాన్ని పవిత్ర మాసంగా పరిగణిస్తూ ప్రార్థనలు చేయడం జరుగుతుందని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ వొడితల ప్రణవ్ అన్నారు. గురువారం రంజాన్ పండుగను పురస్కరించుకొని హుజూరాబాద్, జమ్మికుంట పట్టణంలోని ఈద్గాల వద్ద ముస్లిం సోదరులతో కలిసి రంజాన్ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ముస్లిం సోదరులకు ఈద్ ముబారక్ శుభాకాంక్షలు తెలియజేస్తూ ఒకరికొకరు ఆప్యాయ ఆ లింగనం చేసుకున్నారు. అనంతరం ప్రణవ్ మాట్లాడుతూ నా చిన్నతనం నుండి ముస్లిం సోదరులు జరుపుకునే రంజాన్ పండుగను దగ్గరగా ఉండి చూస్తున్నానని, ప్రతి ముస్లిం సోదరుడు తనకు ఎన్ని కష్టాలు ఉన్న రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలు చేసి మసీదులో ప్రత్యేక ప్రార్థనలు చేయడం శుభదాయకమన్నారు. హుజురాబాద్ నియోజకవర్గం లోని ముస్లిం సోదరులందరికీ మరొకసారి రంజాన్ పండుగ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ముస్లిం నాయకులతో పాటు కాంగ్రెస్ నాయకులు ఎండి సలీం కసు బోజుల వెంకన్న సుంకరి రమేష్ దేశిని కోటి స్థానిక కౌన్సిలర్లు దిడ్డి రాము కుతాడి రాజయ్య మైసా మహేందర్ పాతకాల అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# బిజిగిరి షరీఫ్‌లో ఘనంగా రంజాన్ వేడుకలు



**జమ్మికుంట, ఏప్రిల్ 11 (నినాదం న్యూస్)**
ఆత్మపరిశుద్ధి, పాపప్రక్షాళనం, దానధర్మాచరణము, విశ్వ మానవతా ప్రబోధము, స్నేహ సౌభాతృత్వం, శాంతి సామరస్యాలకు ప్రతీకగా జమ్మికుంట బిజిగిర్ షరీఫ్ గ్రామంలో దాదాపు వేలాది పైగా ముస్లింలు గురువారం నాడు ఆనందోత్సాహల మధ్య ఘనంగా రంజాన్ పండుగను జరుపుకున్నారు. దివ్య ఖురాన్ అవతరించిన రంజాన్ నెలసరి రోజాలను కఠిన నియామాలతో అత్యంత భక్తిశ్రద్ధలతో పాటించిన ముస్లింలు బుధవారం నాటి రాత్రి షవ్వాల్ నెల చంద్ర దర్శనంతో రోజాలను (ఉపవాసాలను) విరమించి రంజాన్ పండుగను సాంప్రదాయ బద్ధంగా జరుపుకున్నారు. పండుగా రోజున తయారుచేసిన తీపి వంటకం అయిన షిర్ ఖుర్మాను స్వీకరించిన అనంతరం నూతన వస్త్రాలు ధరించి స్థానిక ఈద్గా మైదానంలో ఈద్-ఉల్-ఫితర్ పండుగ ప్రత్యేక సామూహిక నమాజ్ ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట మండలం మాజీ కోఆప్షన్ సభ్యులు సయ్యద్ అంకుషావలి , సయ్యద్ సమీర్, ఈద్గా, దర్గా కమిటీ అధ్యక్షుడు మొహమ్మద్ ఇక్బాల్‌బీ దర్గా కమిటీ కార్యనిర్వాహణ అధ్యక్షుడు మొహమ్మద్ తౌఫిక్ హుస్సేన్, దర్గా కమిటీ కార్యదర్శి మహమ్మద్ జమాల్ అష్రఫ్, దర్గా కమిటీ కోశాధికారి మొహమ్మద్ మహమూద్, దర్గా కమిటీ సంయుక్త కార్యదర్శి మహమ్మద్ నయిముద్దీన్, సభ్యులు అహమ్మద్, లతీఫ్ హుస్సేన్? జలీల్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన వోడితల ప్రణవ్



**జమ్మికుంట, ఏప్రిల్ 11 (నినాదం న్యూస్)**
హుజురాబాద్ మున్సిపల్ పరిధిలోని బోర్నపల్లి గ్రామానికి చెందిన ముగ్గురు యువకులు ప్రమాదవశాత్తు ఇటీవల మృతిచెందగా వారి కుటుంబాన్ని పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన కాంగ్రెస్ పార్టీ హుజరాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ వోడితల ప్రణవ్. అలాగే ఎస్సార్ కళాశాల ప్రిన్సిపాల్ కుమారుడు అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబాన్ని పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన ప్రణవ్ బాబు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభం శుభం తెలియని ముగ్గురు యువకులు రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం ఆ కుటుంబానికి తీరని లోటు అని ఏమిచ్చిన ఆ కుటుంబానికి జరిగిన నష్టాన్ని కుర్చలేమని ఆ భగవంతుడు వారి కుటుంబ సభ్యులకు తోడుగా ఉండాలని ఆ దేవుడిని కోరుకున్నట్టు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కొల్లూరు కిరణ్ ఏ పుష్ప లత తదితరులు ఉన్నారు.

# పూలే ఆశయ సాధనకు కృషి చేస్తాం



**కరీంనగర్, ఏప్రిల్ 11 (నినాదం న్యూస్)**
మహాత్మా జ్యోతిబా పూలే 198వ జయంతి సందర్భంగా పురస్కరించుకొని నేడు కరీంనగర్ డిసిసి కార్యాలయం తో పాటు నగరంలోని శాతవాహన యూనివర్సిటీ వద్ద వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. మొదట కరీంనగర్ డిసిసి కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమానికి డిసిసి అధ్యక్షులు మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ , జిల్లా కాంగ్రెస్ బీసీ సెల్ అధ్యక్షులు పులి ఆంజనేయులు గౌడ్, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పురుమల్ల శ్రీనివాస్ తో కలిసి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. అనంతరం శాతవాహన యూనివర్సిటీ వద్ద జిల్లా పట్టణ బీసీ సెల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పూలే జయంతి కార్యక్రమానికి కవ్వంపల్లి సత్యనారాయణ , పురుమళ్ళ శ్రీనివాస్ నగర కాంగ్రెస్ అధ్యక్షులు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి హాజరై పట్టణ కాంగ్రెస్ బీసీ సెల్ అధ్యక్షులు బోనాల శ్రీనివాస్ తో కలిసి జ్యోతిభా పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు రప్పించడంతోపాటు పూలే సేవలను కొనియాడినారు. ఈ కార్యక్రమంలో నాయకులు కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి వైద్యులు అంజన్ కుమార్ మడుపు మోహన్ శ్రావణ్ నాయక్ మల్యాల సుజిత్ కుమార్ పురం రాజేశం పంజాల స్వామి గౌడ్ గుండాటి శ్రీనివాస్ ముల్కల ప్రవీణ్ జనగామ సతీష్ రావు దన్నా సింగ్ రామిడి రాజిరెడ్డి విక్టర్ కంకణాల అనిల్ కుమార్ గుప్తా వంగల విద్యాసాగర్ గంగుల దిలీప్ మామిడి అనిల్ కుమార్ మంద మహేష్ కొండా హరీష్ అంతగిరి వినయ్ నెల్లి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# డంపు యార్డును పరిశీలించిన కాంగ్రెస్ నాయకులు



**కరీంనగర్, ఏప్రిల్ 11 (నినాదం న్యూస్)**
వేసవి కాలం ఎండల తీవ్రతతో నగర శివారులోని డంప్ యార్డు లో మంటలు చెలరేగి విపరీతమైన పొగతో కూడిన కాలుష్యం రావడం వల్ల పరిసర ప్రాంతాలలో నివసిస్తున్న ప్రజలు సమీపంలో ఉన్నటువంటి రాజీవ్ రహదారిలో ప్రయాణిస్తున్న ప్రయాణికులు పడుతున్న ఇబ్బందులపై స్పందించిన రాష్ట్ర రోడ్డు రవాణా బీసీ సంక్షేమ శాఖ మాత్యులు మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాల మేరకు నేడు పిసిసి కార్యదర్శి వైద్యులు అంజన్ కుమార్, మాజీ కార్పొరేటర్లు ఆకారపు భాస్కర్ రెడ్డి, మాచర్ల ప్రసాద్, నడిపెల్లి అశోక్ రావు, మల్లికార్జున రాజేందర్, కట్ల సతీష్ డంపు యార్డును సందర్శించడం జరిగింది. మంటలు చెలరేగడం వలన కలుగుతున్న ఇబ్బందులకు గల కారణాలను పరిశీలించిన నాయకులు సమస్య తీవ్రతను మంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. స్పందించిన మంత్రి గారు వెంటనే జిల్లా కలెక్టర్ తో ఫోన్ లైన్ లో మాట్లాడడం జరిగింది, సమస్య పరిష్కారం విశ్లేషణ జరిపి వెంటనే చర్యలు చేపట్టాలని సూచించడం జరిగింది. మంటలు విస్తరించకుండా, వస్తున్న పొగ వల్ల ఎలాంటి ప్రమాదాలు జరగకుండా చూడాలని మున్సిపల్ కమిషనర్ ని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశించడం జరిగింది. అనంతరం డంప్ యార్డు ను పరిశీలించిన నాయకులు మాట్లాడుతూ గత 15 సంవత్సరాలుగా స్థానిక ఎమ్మెల్యే ఏం చేస్తుంది, గత పది సంవత్సరా లుగా స్థానిక టిఆర్ఎస్ కార్పొరేషన్ మేయర్ పాలకవర్గం మీరు కార్పొరేటర్లు ఏం చేస్తుంది, గత ఐదు సంవత్సరాలుగా కరీంనగర్ ఎంపీగా ఉన్నటువంటి మాజీ ఎంపీ వినోద్ కుమార్ ప్రస్తుత ఎంపీ బండి సంజయ్ ఇట్టి విషయంలో ఎందుకు చొరవ చూపలేదు, నగర అభివృద్ధి కోసం స్మార్ట్ సిటీ నిధులు తీసుకువచ్చామని గొప్పలు చెప్పుకొని వేసిన రోడ్లను తవ్వి మళ్ళీ వేయడం, చౌరస్తాల వద్దపాత ఐలాండ్ లు తీసేసి కొత్త ఐలాండ్ లు నిర్మించడం, తీసిన చోటే కొత్తగా పాత వీధి దీపాలు తీసేసి రంగురంగుల వీధి దీపాలు అమర్చడం తప్ప ప్రజల జీవన అభివృద్ధిలో ఏమైనా మార్పు తీసుకువచ్చారా, అంజన్ కుమార్ ప్రశ్నించారు. ప్రజల ఆరోగ్యంతో ఎందుకు చెలగాటమాడుతున్నారు అని బిజెపి బిఆర్ఎస్ ప్రజా ప్రతినిధులపై ధ్వజమెత్తారు. ప్రజా సంక్షేమంపై చిత్తశుద్ధి చూపని బిజెపి బిఆర్ఎస్ నేతలు ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసినారు. గత సంవత్సరం క్రితం బయో మైనింగ్ టెండర్ నిర్వహించినప్పటికీ ఎందుకు ఆ పనులు చేపట్టలేదని కాంగ్రెస్ పార్టీ పక్షాన ప్రశ్నించడం జరిగింది, బయోమైనింగ్ టెండర్ ఎవరికి ఇవ్వడం జరిగింది దానికోసం ఎన్ని నిధులు వెచ్చించడం జరిగింది. ఎందుకు ఆ పనులను ప్రారంభించలేదు ఇట్టి విషయంలో లోపాలు అధికారులుగా లేక గత పది సంవత్సరాలుగా పరిపాలిస్తున్న పాలకవర్గానిదా అనే వాస్తవాలు ప్రజలకు తెలియజేయవలసిన అవసరం ఉందని అంజన్ కుమార్ డిమాండ్ చేశారు. కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు గంగుల దిలీప్, రేకొండ సందీప్, రోల సతీష్, కొండ హరీష్, కట్కం కృష్ణ, కంకణాల అనిల్ కుమార్, గోపి, అరుణ్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## జగిత్యాలలో ఘనంగా రంజాన్ వేడుకలు

**జగిత్యాల, ఏప్రిల్ 11 (నినాదం న్యూస్)**



జగిత్యాల పట్టణంలోని మంచినీళ్ల బావి సమీపంలోని ఈద్గా మైదానంలో గురువారం ముస్లిం సోదరులు రంజాన్ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. వివిధ ప్రాంతాలకు చెందిన ముస్లిం సోదరులు ఈద్గా మైదానంకు చేరుకుని భక్తిశ్రద్ధలతో ప్రార్థన నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాకు చెందిన పలు పార్టీల నాయకులు ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రార్థనల అనంతరం ప్రధాన ఈద్గా మైదానంలో నిజామాబాద్ పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ ఎంపి అభ్యర్థి జీవన్ రెడ్డి ముస్లిం సోదరులను ఆలింగనం చేసుకుని శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్సీ వెంట మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్, కాంగ్రెస్ నాయకులు కూడా పాల్గొని ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. అటు వివిధ పార్టీల నాయకులు ఈ రంజాన్ మాసం ముస్లిం సోదరుల ఇళ్లలో శుభాలు తేవాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. రంజాన్ సందర్భంగా ముస్లిం కుటుంబాలు ఒకరినొకరు స్వీట్లు పంచుకొని శుభాకాంక్షలు తెలుపుతున్నారు.

# సమతుల ఆహారమే.. ఆరోగ్యానికి హామీ



**మన ఆరోగ్యానికి సమతుల ఆహారమే హామీ ఇస్తుంది. రోజువారీ భోజనంలో అన్నంతోపాటు ఐదు రకాల రంగురంగుల కూరగాయలను సమపాళ్లలో తీసుకోవాలని పోషకాహార నిపుణులు సూచిస్తున్నారు. ఇలా చేస్తే తినే పళ్లాన్నే కాకుండా మన జీవితాన్నీ రంగులమయం చేసుకోవచ్చు, ఆరోగ్యంగా బతికేయొచ్చు.**


**క్యారట్లు...** 128 గ్రాములు తీసుకోవాలి. వీటిలో విటమిన్ ఎ పుష్కలంగా ఉంటుంది. రోజువారీగా అవసరమైన ఎ విటమిన్‌లో 119 శాతం దీన్నుంచి లభిస్తుంది. క్యాన్సర్ నివారణకు వీటిలో ఉండే బీటా కెరోటిన్ అనే యాంటీ ఆక్సిడెంట్ దోహదపడుతుంది.

**పాలకూర..**
30 గ్రాములు తీసు కోవాలి. రోజువారీ విట మిన్ ఎ అవసరంలో 16 శాతం లభి స్తుంది. అలానే విటమిన్ కె 120 శాతం అందుతుంది. క్యా న్సర్ ముప్పును పాలకూర తగ్గిస్తుంది.

**బ్రకోలి...** 91 గ్రాముల బ్రకోలి నుంచి రోజువారీ విటమిన్ కె 77 శాతం లభిస్తుంది. విటమిన్ సి 90 శాతం అందుతుంది. అదనంగా ఫోలేట్, మాంగనీస్, పొటాషియం కూడా లభిస్తాయి. ఇది కూడా క్యాన్సర్ ముప్పును తగ్గిస్తుంది. గుండెజబ్బులకు సంబంధించిన ఇన్‌ఫ్లమేటరీ కారకాలను నియంత్రిస్తుంది.

**పచ్చి బటానీలు...**
160 గ్రాముల బటానీల్లో 9 గ్రాముల ఫైబర్, 9 గ్రాముల ప్రొటీన్ ఉంటుంది. ఎ, సి, కె విటమిన్లు, రిబోఫ్లెవిన్, థయామిన్, నియాసిన్ లాంటి బి కాంప్లెక్స్ విటమిన్లు, ఫోలేట్ సమృద్ధిగా ఉంటాయి. జీర్ణవ్యవస్థ ఆరోగ్యానికి, ట్యూమర్ల ముప్పు తగ్గడానికి పచ్చి బటానీలు దోహదపడతాయి.

**కేల్..**
21 గ్రాముల కేల్‌లో పొటాషియం, క్యాల్షియం, కాపర్, ఎ, బి, సి, కె విటమిన్లు అందుతాయి. రక్తంలో చక్కెర స్థాయులు, బీపీ, కొలెస్ట్రాల్ స్థాయులను ఇది తగ్గిస్తుంది.



## చికెన్ ఫ్రిడ్జ్‌లో పెడుతున్నారా?



నాన్ వెజ్ ప్రియులకు ఎక్కువగా చికెన్ అంటే ఇష్టం ఉంటుంది.. చికెన్ లో ప్రోటీన్స్ ఎక్కువగా ఉంటాయి.. అందుకే చాలా మంది చికెన్ ను తినడానికి ఆసక్తి చూపిస్తారు.. కొంతమంది రోజూ నాన్ వెజ్ ను తింటారు.. అలా తినడం వల్ల అనారోగ్య సమస్యలు వస్తాయని నిపుణులు చెబుతున్నా పెద్దగా పట్టించుకోరు.. అంతేకాదు రోజూ బయటకు వెళ్లి తెచ్చుకోవడం కష్టం అని తెచ్చుకొని ఫ్రిడ్జ్ లో దాచి పెట్టుకుంటారు.. చికెన్ ను ఫ్రిడ్జ్ లో పెట్టుకొని తినడం వల్ల అనారోగ్య సమస్యలు వస్తాయని నిపుణులు చెబుతున్నారు.. కొన్ని టిప్స్ పాటించాలని చెబుతున్నారు.. అవేంటో ఒక్కసారి చూసేద్దాం.. ఫ్రిడ్జ్?లో చికెన్? స్టోర్ చేయడమనేది ఎప్పటినుంచో వస్తుంది. ఎందుకంటే దీనిలో స్టోర్ చేయడం చాలా సులభం, సౌకర్యవంతంగా ఉంటుంది కాబట్టి. అయితే చికెన్?ను ఫ్రిడ్జ్?లో ఉంచవచ్చా.. లేదా? అది ఎంతకాలం సురక్షితంగా ఉంటుంది వంటి విషయాలు గురించి ఎప్పుడైనా తెలుసుకున్నారా? ఇప్పటికైనా తెలుసుకోండి.. చికెన్ వండకుండా ఫ్రిడ్జ్ లో పెట్టడం వల్ల రెండు రోజులు బాగానే ఉంటుందట.. అలాగే వండినదాన్ని పెడితే నాలుగు రోజులు ఉంటుందని చెబుతున్నారు.. 4 C కంటే తక్కువ ఉష్ణోగ్రతలలో బ్యాక్టీరియా నెమ్మదిగా వృద్ధి చెందుతుంది. కాబట్టి ఫ్రిజ్?లో చికెన్?ను స్టోర్ చేయడం వల్ల బ్యాక్టీరియా పెరుగుదల నెమ్మదిస్తుంది. చికెన్?ని గాలి చొరబడని కంటైనర్?లో ఉంచి ఫ్రిడ్జ్?లో పెడితే ఇంకా మంచిది.. ఇక కర్రీని కూడా అంతే అలానే నిల్వ ఉంచవచ్చునట.. అది బూడిద రంగులో లేదా ఆకుపచ్చ రంగులో మారితే ఆ చికెన్ చెడిపోయినట్లు గుర్తించాలి.. ఇక దాన్ని వెంటనే పడేయ్యడం మంచిది..

## గుమ్మడి గింజల ప్రయోజనాలు



గుమ్మడి గింజలు ఆరోగ్యానికి ఎంత మేలు చేస్తాయో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు.. శరీరానికి కావలసిన అన్ని పోషకాలు ఇందులో ఉన్నాయి.. ముఖ్యంగా మెదడు పనితీరు మెరుగు పరుస్తుంది..
జింక్, , ఓమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్ పుష్కలంగా ఉండటం వల్ల గర్భిణీ స్త్రీలకు గుమ్మడి గింజలు చాలా మంచివి.. ఎలా తీసుకుంటే మంచి ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయో ఇప్పుడు తెలుసుకుందాం..
ఓమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్ పుష్కలంగా ఉండటం వల్ల గర్భిణీ స్త్రీలకు గుమ్మడి గింజలు చాలా మంచివి వీటిలో అధిక శాతం మెగ్నీషియం ఉంటుంది. రక్తపోటు , కొలెస్ట్రాల్ స్థాయిలను నియంత్రించడంలో సహాయపడతాయి.. గుమ్మడి గింజల్లోని డయాబెటిక్ లక్షణాలను నియంత్రించే గుణాలు మధుమేహ వ్యాధిగ్రస్తులకు మేలు చేస్తాయి.మంచి నిద్రకు సహాయపడతాయి.. ఫైబర్ , ప్రోటీన్ పుష్కలంగా ఉండటం వల్ల గుమ్మడి గింజలు ఎక్కువ సేపు పొట్ట నిండిన భావన కలిగిస్తాయి..
బరువు తగ్గడానికి సహాయపడతాయి. ఎముకల ఆరోగ్యానికి గుమ్మడి గింజలు చాలా మంచివి.. సంతానలేమి సమస్యతో బాధపడే పురుషుల్లో స్పెర్మ్ నాణ్యతను మెరుగుపరచడానికి గుమ్మడి గింజలు సహాయపడతాయి.. జుట్టు సంరక్షణలో కూడా ఇవి సహాయ పడతాయి.. ఇంకా ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయి
నోట్ : సేకరించిన సమాచారం ఆధారంగా ఈ వార్తను పబ్లిష్ చేస్తున్నాము. ప్రయత్నించేముందు సంబంధిత నిపుణుల సలహాలను పాటించవలసిందిగా మనవి. తదుపరి జరిగే ఎలాంటి పరిణామాలకు ఎన్టీవీతెలుగు.కామ్ బాధ్యత వహించదు.

## యాలుకల ప్రయోజనాలు



ఉదయం ఖాళీ కడుపుతో వేడి నీళ్లను తీసుకుంటారు.. మరికొందరు వాటర్ మాత్రమే తీసుకుంటారు.. అయితే యాలుకలను తీసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలు ఏంటో చాలా మందికి తెలియదు.. పరగడుపున యాలుకలను తీసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలు ఏంటో ఇప్పుడు తెలుసుకుందాం.. మన వంటగదిలో పోపుల పెట్టేలో ఉండే సుగంధ ద్రవ్యాలలో యాలుకలు కూడా ఒకటి.. యాలకులను తరచుగా వినియోగించడం వల్ల ఎన్నో రకాల సమస్యల నుంచి బయటపడవచ్చు. ఇందులో విటమిన్స్ తో పాటు ఫైబర్, జింక్, ఐరన్, మాంగనీస్, మెగ్నీషియం లాంటి అనేక పోషక పదార్థాలు ఉన్నాయి. నోటి దుర్వాసన లాంటి సాధారణ సమస్యలతో పాటు గుండెపోటు లాంటి అసాధారణ సమస్యలను నివారించడంలో యాలకులు కీలకపాత్ర వహిస్తాయి అధిక బరువును తగ్గాలని అనుకొనేవారు యాలుకలను తీసుకొని వేడి నీటిని తీసుకుంటే సులువుగా బరువు తగ్గుతారు.. పరగడుపుతో యాలకులను తీసుకోవడం వల్ల పురుషులలో స్పెర్మ్ నాణ్యత మెరుగుపడుతుంది. స్పెర్మ్ కౌంట్ కూడా బాగా పెరుగుతుంది. లైంగిక సామర్థ్యాన్ని యాలుకలు మెరుగుపరుస్తాయి. అంతేకాదు విపరీతంగా బరువు ఉన్నవారు బరువు తగ్గడానికి రోజు ఖాళీ కడుపుతో యాలుకలను తీసుకోవడం ప్రయోజనాన్ని చేకూరుస్తుంది.. అలాగే స్త్రీల లైంగిక సామార్థ్యాన్ని మెరుగుపరుస్తుంది.. జీర్ణక్రియ సక్రమంగా జరుగుతుంది. గుండె ఆరోగ్యానికి కూడా యాలుకలు ఎంతో మేలు చేస్తాయి.
**నోట్ :** ఇంటర్నెట్‌లో సేకరించిన సమాచారం ఆధారంగా ఈ వార్తను పబ్లిష్ చేస్తున్నాము. ప్రయత్నించేముందు సంబంధిత నిపుణుల సలహాలను పాటించవలసిందిగా మనవి.

అవని

# తక్షణ శక్తికి..

**లంఖణం పరమౌషధం అంటారు. ఏదన్నా అనారోగ్యం వచ్చినప్పుడు ఒంట్లో శక్తి అంతా జీర్ణశక్తికి ఖర్చయిపోకుండా ఈ సూచన చేస్తారు. కానీ, ఇప్పటి రోజులు వేరు! ఉరుకుల పరుగుల జీవితంలో అనారోగ్యాన్ని తట్టుకుంటూనే రోజువారీ పనులకు కావల్సిన శక్తి అందుకోవాలి. అలాగని జీర్ణశక్తి మీద భారమూ పడకూడదు. దానికోసం ఉపయోగపడే కొన్ని ఆహార పదార్థాలు ఇవి**



**చికెన్ సూప్:** ఇందులోని అమైనో యాసిడ్స్ కఫాన్ని నియంత్రిస్తాయి. వాపును, గొంతులో గరగరను తగ్గించే గుణమూ దీనికి ఉంది.

**అల్లం టీ:** రోగ నిరోధక శక్తిని పెంచి, వికారాన్ని తగ్గించి,జీర్ణవ్యవస్థకు సాయం చేస్తుంది.

**అరటిపండు:** తేలికగా జీర్ణమవుతుంది. ఇందులోని విటమిన్ సి రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. ఒంట్లోని ఎలక్ట్రోలైట్స్‌ను సమతులంగా ఉంచుతుంది.

**ఆలుగడ్డ:** ఉడికించిన ఆలుగడ్డలు చక్కగా జీర్ణమవుతాయి. రుచిగానూ ఉంటాయి. వీటిలోని విటమిన్ సి, బి6 ఆరోగ్యాన్ని పుంజుకునేలా చేస్తాయి.

**అన్నం:** చాలామందికి తెలియకపోవచ్చు కానీ, అనారోగ్యంగా ఉన్నప్పుడు మెత్తగా పిసికిన అన్నాన్ని మించిన బలవర్ధక ఆహారం లేదు. త్వరగా జీర్ణమై తగినంత శక్తినిస్తుంది.

## ఎయిర్ ఫ్రైడ్ కోకోనట్ ష్రింప్

**కావలసిన పదార్థాలు:**
మైదాపిండి: అర కప్పు, మిరియాల పొడి: ఒక టీస్పూన్, ఉప్పు: తగినంత, బ్రెడ్ పొడి: ఒక కప్పు, ఎండు కొబ్బరి తురుము: అర కప్పు, గుడ్లు: రెండు, పచ్చి రొయ్యలు: ఒక కప్పు, మయోనీజ్: అర కప్పు, స్పైసీ చిల్లీ సాస్: ఒక టేబుల్ స్పూన్, థాయ్ స్వీట్ చిల్లీ సాస్: ఒక టేబుల్ స్పూన్.

తయారీ విధానం
ఒక పెద్ద గిన్నెలో మైదాపిండి, ఉప్పు, మిరియాల పొడి వేసి కలపాలి. మరో గిన్నెలో కొబ్బరి తురుము, బ్రెడ్ పొడి వేసి కలపాలి. మూడో గిన్నెలో గుడ్ల సొన వేయాలి. ఇప్పుడు శుభ్రం చేసుకున్న ఒక్కో రొయ్యను ముందుగా పిండి, తర్వాత కొబ్బరి మిశ్రమం, చివరగా గుడ్డు సొనలో ముంచి పక్కనపెట్టాలి. వాటన్నిటినీ ఎయిర్ ఫ్రైయర్ బాస్కెట్‌లో పెట్టి, 400 డిగ్రీల దగ్గర ఉడికించాలి. దానికి 10-12 నిమిషాల సమయం పడుతుంది. వీటిని మయోనీజ్, చిల్లీ సాస్ మిశ్రమంతో నంజుకుని తింటే రుచిగా ఉంటాయి. చక్కని సాయంకాల ఫలహారం ఇది.

మార్కెట్


## వాటార్ ఫ్యూయల్ వస్తోంది..!

### ట్రక్కులు, విమానాలు ఈ-ఫ్యూయల్‌తో నడుస్తాయా?

కాలిఫోర్నియాకు చెందిన ఇన్ఫినియం ప్రపంచంలోనే తొలి ఈ-ఫ్యూయల్ తయారీదారుగా అవతరించబోతున్నది. కార్బన్ దయాక్సైడ్ ఉపయోగించి ఇండస్ట్రియల్ స్కేల్ ఇంధనాన్ని ఉత్పత్తి చేసింది. ఓ మీడియా నివేదిక ప్రకారం.. కంపెనీకి చెందిన కార్పస్ క్రిస్టీ, టెక్సాస్ ఆధారిత ప్లాంట్ ఇలాంటి ఇంధనాన్ని పారిశ్రామిక స్థాయి ఉత్పత్తిని కాన్సెప్ట్ నుంచి వాస్తవికత వైపు తీసుకువెళ్లిన ప్రపంచంలోనే తొలి ప్లాంట్‌గా అవతరించనున్నది. పవన, సౌర విద్యుత్‌ను ఉపయోగించి నీటిని హైడ్రోజన్, ఆక్సిజన్‌గా మార్చే సాంకేతిక పరిజ్ఞానం ఉందని నివేదిక పేర్కొంది. ఇందులో హైడ్రోజన్‌ని రియాక్టర్‌కు పంపుతారు. అక్కడ ఇది %జూ%2 (కార్బన్ దయాక్సైడ్)తో కలుస్తుంది. అప్పుడు ఇది శిలాజ ఇంధనాన్ని పోలిన లక్షణాలను కలిగి ఉన్న సింథటిక్ ఇంధనంగా మారుతుంది. నివేదిక ప్రకారం.. ఇన్ఫినియం సుమారు 8,300 లీటర్ల ఎలక్ట్రోఫ్యూయల్ లేదా ఈ-ఇంధనాన్ని ఉత్పత్తి చేస్తుంది. యుఎస్ అంతటా వినియోగదారులకు సరఫరా చేయనున్నారు. 'పునరుత్పాదక ఇంధనం- కార్బన్ దయాక్సైడ్‌తో తయారైన స్వచ్ఛమైన ఇంధనం' అనే నినాదంతో ఉన్న ఈ సంస్థకు మైక్రోసాఫ్ట్ వ్యవస్థాపకుడు బిల్ మద్దతు ఇస్తున్నట్లు సమాచారం. అయితే, క్లీన్ ఎనర్జీపై పని చేస్తున్న ఆవిష్కర్తలను కలిసేందుకు గతంలో ఆయన టెక్సాస్‌కు వెళ్లారు. తన బ్లాగ్‌లో ఇందుకు సంబంధించిన వివరాలను ఆయన వెల్లడించారు. 'నేను కార్పస్ క్రిస్టీలోని మొదటి ప్లాంటును సందర్శిస్తున్నాను. అక్కడ వ్యర్థ కార్బన్ దయాక్సైడ్, పునరుత్పాదక శక్తిని ట్రక్కుల కోసం ఎలక్ట్రోఫ్యూయల్ లేదా ఇ-ఇంధనంగా మారుస్తున్నారు. ఇప్పటికే అమెజాన్‌తో ఒప్పందం కుదుర్చుకున్నారు. మీరు ఆ ప్రాంతంలో నివసిస్తుంటే మీరు ఇన్ఫినియం ఇ డీజిల్ పొందవచ్చు' అని బ్లాగ్‌లో పేర్కొన్నారు. ఇన్ఫినియం ప్రత్యేకత ఏమిటంటే.. ఇంధనాన్ని ఇప్పటికే ఉన్న ఇంజిన్ల కోసం వినియోగించవచ్చని బిల్‌గేట్స్ పేర్కొన్నారు. ట్రక్కులు, ఓడలు, విమానాల్లోనూ ఉంచవచ్చని గేట్స్ చెప్పారు. దీన్ని ట్రక్కులు, ఓడలు, విమానాలు కూడా వాడవచ్చని పేర్కొన్నారు.



## దిల్ సుఖ్ నగర్‌లో ఎలైట్ రెండో బ్రాంచ్ ప్రారంభం





**హైదరాబాద్ , (నినాదం న్యూస్) :** సీనియర్ ఇంటర్వెన్షనల్ పెయిన్ ఫిజిషియన్ డా. ప్రకాష్ గుడిపూడి ఆధ్వర్యంలో మణికొండ ప్రాంతంలో ప్రజలకు విశేష సేవలందిస్తున్న ఎలైట్ స్పైన్ అండ్ పెయిన్ మేనేజ్మెంట్ సెంటర్ ఇప్పుడు తమ సెంటర్ యొక్క 2వ బ్రాంచ్ ను నగరం లోని దిల్ సుఖ్ నగర్ లో ఈ నెల 11వ తేదీన ఉదయం తొమ్మిదిన్నర గంటలకు ప్రారంభించింది. దిల్ సుఖ్ నగర్ బ్రాంచ్ డైరెక్టర్ అండ్ క్లినికల్ హెడ్ డాక్టర్ మోహన్ ఎర్వాతో కలిసి డా. ప్రకాష్ గుడిపూడి బ్రాంచ్ నుంచి ప్రారంభించారు. నగరంలోని తూర్పు ప్రాంతాలైన మలక్ పేట, అంబర్ పేట, ఉప్పల్, దిల్ సుఖ్ నగర్, ఎల్.బి. నగర్, హయత్ నగర్ ప్రజలకే కాకుండా సమీప ఉమ్మడి జిల్లాలైన రంగారెడ్డి, నల్లగొండ మరియు ఖమ్మం ప్రాంతాల ప్రజలకు కూడా మరింత చేరువుగా ఉంటుందని, ఆయా ప్రాంతాల వారికి సత్వర సేవలు అందించడానికి అవకాశం ఉంటుందని భావించి దిల్ సుఖ్ నగర్ లో తమ ఎలైట్ స్పైన్ అండ్ పెయిన్ మేనేజ్మెంట్ సెంటర్ ప్రారంభించినట్లు వ్యవస్థాపకులు మరియు డైరెక్టర్ ప్రకాష్ గుడిపూడి ఈ సందర్భంగా తెలియజేశారు. అనంతరం, దిల్ సుఖ్ నగర్ బ్రాంచ్ డైరెక్టర్ అండ్ క్లినికల్ హెడ్ డాక్టర్ మోహన్ ఎర్వా మాట్లాడుతూ తమ రెండవ బ్రాంచ్ ఐన దిల్ సుఖ్ నగర్ బ్రాంచ్ లో కూడా దీర్ఘకాలిక నొప్పి నివారణ కోసం ప్లాస్మా రీజనరేటివ్ థెరపీ వంటి అధునాతన పద్ధతుల ద్వారా చికిత్స అందించనున్నామని తెలిపారు. అధునాతన పరికరాలు ఉపయోగించి వైద్య సేవలు అందించనున్నామని వివరించారు. విస్తృతమైన అవగాహన, అత్యంత నైపుణ్యం కలిగిన సిబ్బంది తో, అత్యంత అధనాతన యంత్రాల సహాయంతో రోగులకు అత్యంత ఉత్తమమైన వైద్యం అందుబాటులో ఉండనుందని ఆయన స్పష్టం చేశారు. కాగా, మన రాష్ట్రంలోని అన్ని నొప్పి నివారణ కేంద్రాల కన్నా అత్యంత తక్కువ వ్యయంతో మరియు అందరికీ అందుబాటులో ఉండే విధంగా అత్యుత్తమ వైద్య సేవలు అందిస్తున్నామని డాక్టర్ గుడిపూడి తెలిపారు. అంతేకాకుండా తమ ఎలైట్ స్పైన్ అండ్ పెయిన్ మేనేజ్మెంట్ సెంటర్లో విజయవంతంగా 25 వేలకు పైగా రోగులకు చికిత్స అందించామనీ, 2018 లో ప్రారంభమైన తమ సెంటర్ నుండి అతి తక్కువ సమయంలోనే ఈ ఘనత సాధించామని పేర్కొన్నారు. ప్రారంభించిన ఐదు సంవత్సరాల్లోనే 25వేల చికిత్సలు పూర్తి చేయడం ఒక అరుదైన రికార్డ్ అని ఆయన అన్నారు. ఇది తమ కేంద్రం యొక్క విశ్వసనీయతకు, మేము అందిస్తున్న వైద్యం యొక్క నాణ్యతకు నిదర్శనమని ఆయన అన్నారు. ఎలైట్ తమ బ్రాంచ్ లను దక్షిణ భారతదేశం అంతటా విస్తరించాలని భావిస్తున్నామనీ, బెంగలూరు మరియు చెన్నై నగరాల్లో తమ ఎలైట్ సెంటర్స్ సేవలు త్వరలో ప్రారంభం కానున్నాయని ఈసందర్భంగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మహేష్ మరియు హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

# లక్ష్యం చేరని పథకం!

### జాతీయ ఉపాధి హామీ పథకంలో అధికారుల అలసత్వం! - నీరు గారి పోతున్న పథకం ఉద్దేశం!



**కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి (నినాదం న్యూస్)** మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లలో లక్ష్యానికి సుదూర తీరంలో ఉండిపోయింది వేసవికాలంలో కరువు, మెట్ట ప్రాంతాలలో కూలీలకు ఉపాధి కల్పించాలన్న సదుద్దేశంతో ఈ పథకం రూపాకల్పన చేశారు. అయితే అధికారుల అలసత్వం,నిర్లక్ష్యం కారణంగా అనుకున్న లక్ష్యాలను చేరుకోలేక పోతున్నది. క్షేత్రస్థాయిలో పనిచేసే సిబ్బంది ఉదాసీన వైఖరిని వలన పథకం నీరు గారి పోతున్నది. గ్రామీణ ప్రాంత రైతు కూలీలకు ఇతర ఆదాయ మార్గాలు లేకపోవడంతో,గతంలో యూపీఏ ప్రభుత్వం ఈ పథకం ప్రతిష్టాత్మకంగా చేపట్టడం జరిగింది. కరువు ప్రాంతాలలో కూలీలకు పని కల్పించాలన్న ఉద్దేశంతో ఉపాధి హామీ పథకం ఏర్పాటు చేసింది. ఈ పథకం ప్రారంభమైన రోజులలో సక్రమంగా కొనసాగిన ఆ తర్వాత పక్కదారులు పట్టింది. కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలో 15 మండలాలు ఉండగా కేవలం మూడు మండలాల్లో మాత్రమే లక్ష్యాన్ని అనుగుణంగా కొంత మేరకు పరవాలేదనిపించింది. మిగిలిన 12 మండలాల్లో లక్ష్యానికి సగం కూడా చేరుకోకపోవడంతో అదనపు జిల్లా కలెక్టర్ 12 మండలాల, మండల అభివృద్ధి అధికారులకు షో- కాజ్ నోటీసులను ఇచ్చారు. 34 మంది సాంకేతిక సహాయకులకు సైతం షో కజ్ నోటీసులు ఇచ్చినట్లు జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సురేందర్ తెలిపారు. కేవలం దాహెగాం,కౌటాల, తీర్యాని మండలాల్లో మాత్రమే అనుకున్న లక్ష్యానికి చెరువులో ఉండగలిగినాయి. దేశంలోనే అత్యంత వెనుకబడిన జిల్లాలలో కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా రెండవది అని కేంద్ర ప్రభుత్వం సంస్థ అయినటువంటి నీతి ఆయోగ్ పేర్కొన్నది. వెనుకబడిన ప్రాంతంలో ఈ పథకం వలన గ్రామీణ ప్రాంత కూలీలకు ఆదాయ వనరుగా ఉంటుందని వారి కనీస అవసరాలు తీర్చడానికి ఈ పథకం ఎంతో ఉపయోగపడుతుందని ఆశించి ఈ పథకాన్ని జిల్లాలో ఎంతో ప్రతిష్టాత్మకంగా కొనసాగిస్తున్నారు. జిల్లాలో 93 వేల పైచిలుకు జాబ్ కార్డు లు ఉండగా, 1 లక్ష 73 వేల పైగా కూలీలు నమోదయి ఉన్నారు. ప్రతి గ్రామంలో కనీసం సగటున 200 మంది కూలీలకు పని కల్పించాలన్న లక్ష్యంతో ఏర్పాటు చేయగా కేవలం గరిష్టంగా 79,000 మంది కూలీలకు పని కల్పించగలిగినారు. ప్రస్తుతం కేవలం 58,000 మంది కూలీలకు మాత్రమే ఉపాధి హామీ పథకంలో పని కల్పించగలుగుతున్నారు.. కరువు,మెట్ట ప్రాంతం దేశంలో అత్యంత వెనుకబడిన జిల్లాలో రెండవది అయిన కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లాలో అధికారుల పనితీరు నిరాశజనకంగా ఉన్నది. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం అధికారుల పనితీరు వలన ఏమాత్రం ఉపాధిని కల్పించలేకపోతున్నారు. ఈ పథకం అమలులో క్షేత్రస్థాయి సిబ్బంది అలసత్వం, ఉదాసీనత వలన నామమాత్రంగా కొనసాగుతున్నది. జాతీయ ఉపాధి హామీ పథకం అమలులో సిబ్బంది నిర్లక్ష్యం పై ఉన్నతాధికారులు కన్నెర్ర చేస్తున్నారు. జాతీయ ఉపాధి హామీ పథకం లక్ష్యానికి చేరువ కావాలంటే క్షేత్రస్థాయిలో సిబ్బంది పనితీరు మరింత మెరుగు పరుచుకోవాల్సిన అవసరం ఎంతయిన ఉన్నది. అదేవిధంగా వేసవికాలంలో ఉపాధి హామీ పనులు చేస్తున్న కూలీలకు సరైన సౌకర్యాలు కల్పించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చెబుతున్న వాస్తవానికి వారికి అటువంటి సౌకర్యాలు కల్పించడంలో అధికారులు విఫలమవుతున్నారు. పని ప్రదేశంలో నీడ సౌకర్యం, తాగునీరు, ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని ఉన్నతాధికారులు ఆదేశిస్తున్న వాటిని అమలు చేయడంలో క్షేత్రస్థాయి సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. జాతీయ ఉపాధి హామీ పథకంలో జరుగుతున్న నిర్లక్ష్యంపై ఉన్నతాధికారులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. గతంలో ఎన్నో సమీక్ష సమావేశాలు నిర్వహించి సిబ్బంది పనితీరు మెరుగుపరు చుకోవాలని సూచించిన, ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న విధంగా కిందిస్థాయి అధికారులు తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. ఈ విషయంపై ఉన్నతాధికారులు కిందిస్థాయి అధికారులకు షో- కాజు నోటీసులు జారీ చేసినట్లు సమాచారం. ఇకనైనా కిందిస్థాయి అధికారుల పనితీరులో మార్పు రాకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇప్పటికైనా జాతీయ ఉపాధి హామీ పథకం సిబ్బంది ప్రతి గ్రామం నుండి సగటున 200 మంది కూలీలకు ఉపాధి కల్పిస్తారని ఆశిద్దాం.



## పరమత సహనాన్ని పాటించే గొప్ప పండుగ రంజాన్

### -మంథని మున్సిపల్ చైర్మన్ పెండ్రి రమా సురేష్ రెడ్డి



**మంథని ఏప్రిల్ 11( నినాదం న్యూస్):**
మంథని మున్సిపల్ పరిధిలో మున్సిపల్ చైర్మన్ పెండ్రి రమా సురేష్ రెడ్డి రంజాన్ పండుగను పురస్కరించుకొని గురువారం ఉదయం ఈద్గా వద్ద ప్రార్థనలను చేసి ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసం ప్రారంభం నుంచి నెల రోజులు ఉపవాసం దీక్షలతో పాటు, దైవ ప్రార్థనలు చేయడం వల్ల గొప్ప ఆధ్యాత్మిక వాతావరణం ఏర్పడుతుందని తెలిపారు. కులమతాలకు అతీతంగా అన్ని మతాలను గౌరవించే సాంప్రదాయం కేవలం ఒక భారతదేశంలో మాత్రమే ఉందని అలాంటి దేశంలో మనమందరం అన్నదమ్ముల్లగా కలిసి ఒకరికనొకరు గౌరవించుకుంటూ, పరమత సహనాన్ని పాటిస్తూ, రంజాన్ పండుగను సంతోషంగా జరుపుకొని ఆ అల్లా దీవెనలను పొందాలని ఆకాంక్షించారు. రానున్న రోజుల్లో కొత్తగా ఏర్పడిన తమ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ముస్లిం సోదరులకు అన్ని రకాల సౌకర్యాలతో పాటు వారి అభ్యున్నతికి అత్యంత ప్రాధాన్యతను ఇస్తుందని ఆశాభావం వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దల తో పాటు మున్సిపల్ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## అణగారిన వర్గాల ఆశాజ్యోతి జ్యోతిరావు పూలే

### -విద్యుత్ శాఖ ఏ ఈ సిహెచ్ మల్లయ్య



**మంథని ఏప్రిల్ 11 (నినాదం న్యూస్):**
అణగారిన వర్గాల ప్రజలకు విద్యను అందించిన మహనీయుడు జ్యోతిరావు పూలే అని మంథని విద్యుత్ శాఖ ఏఈ సిహెచ్ మల్లయ్య అన్నారు. గురువారం మంథని డివిజన్ విద్యుత్ బి.సి మిత్రుల అధికారుల సమక్షంలో మహాత్మా జ్యోతీ రావ్ పూలే 197 వ జయంతి ఉత్సవాలు మంథని డివిజన్ ఆఫీసు లో మంథని కార్యవర్గం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన భార్యకు కూడా చదువు నేర్పించి ఆ కాలంలో మహిళలను కూడా ఎందరో విద్యావంతులను చేసిన గణత పూలేదని కొనియాడారు. ఇంతటి గొప్ప సంఘసంస్కర్తను స్మరించుకోవడం మన అందరి బాధ్యత అని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమానికి సలహాదారులు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సి. హెచ్ .మల్లయ్య, సామల శ్రీనివాస్, మంథని డివిజన్ సెక్రెటరీ బండారి మల్లేష్, కూనారపు నర్సింగ్, సుతారి శ్రీనివాస్, మార్గం లింగరెడ్డి, మల్లికార్జున్, వడ్లకొండ రమేష్, కామ శ్రీనివాస్ , కృష్ణమాచారి కార్యవర్గ సభ్యులు, మహిళా ఉద్యోగులు బి.సి విద్యుత్ ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొని పూలే ఘనంగా నివాళులర్పించారు.

## పూలే సేవలు చిరస్మరణీయం

### -నేటి సమాజం వాటిని ఆదర్శంగా తీసుకోవాలి



**మంథని ఏప్రిల్ 11 (నినాదం న్యూస్):**
వర్ణ వివక్షకు వ్యతిరేకంగా పోరాడిన పూలే త్యాగాలు, ఆయన సమాజానికి అందించిన సేవలు చిరస్మరణీయమని మంథని మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు. గురువారం మహాత్మా జ్యోతిరావు పూలే జయంతిని పురస్కరించుకొని ఆయనకు ఘనంగా నివాళులు అర్పించారు. సమాజంలో సగభాగం ఉన్న స్త్రీలు అభివృద్ధి చెందకపోతే, సమాజం అభివృద్ధి చెందదని భావించిన ఆయన దేశంలో మహిళ విద్యకు ఆద్యునిగా నిలిచారని కొనియాడారు. అంటరానితనం, కుల వ్యవస్థ నిర్మూలన, మహిళోద్ధరణకుపూలే నిరంతరం పాటు పడ్డారని తెలిపారు. సమ సమాజ స్థాపన కోసం తన జీవితమంతా పరితపించిన పూలేను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమములో మంథని మండల పట్టణ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

## పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు దిష్టిబొమ్మ దహనం



**పెద్దపల్లి, ఏప్రిల్ 11 (నినాదం న్యూస్):** పెద్దపల్లి నియోజకవర్గం లోని జూలపల్లి మండలంలో డి 83 ఎస్ఆర్ఎస్పి కెనాల్ ద్వారా నీళ్లు ప్రస్తుత ఎమ్మెల్యే విజయ రమణారావు నిర్లక్ష్యం వల్లనే రాకుండా పంటలు ఎండిపోతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేస్తూ గురువారం మండలం లోని రైతుల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే విజయ రమణారావు దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ జూలపల్లి మండల పరిధిలో వరి, మొక్క జొన్న పంట సాగునీరు లేక దాదాపుగా 500 ఎకరాలకు పైగా ఎండిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఆరుగాలం కష్టపడి పండించిన పంట చేతికందే సమయానికి నీరు లేక ఎండిపోతున్నాయని చివరి తడిగా ఒక వారం రోజులు నీళ్లు ఇస్తే పంటలన్నీ చేతికొస్తాయని కానీ ఎమ్మెల్యే పట్టించుకోవడం లేదంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. పెట్టిన పెట్టుబడులన్నీ నష్టపోయే పరిస్థితుల్లో రైతులు ఉన్నారని ఇప్పటికే 500 ఎకరాల వరకు ఎండిపోయాయని ఇప్పటికీ నీళ్లు ఇవ్వకుంటే పంటలు మొత్తం ఎండిపోయే పరిస్థితుల్లో ఉన్నాయంటూ ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చొరవ తీసుకొని డి 83 కెనాల్ ద్వారా నీటిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. నేటి విడుదల జరగకపోతే రైతుల ఆగ్రహానికి ప్రభుత్వం ఎమ్మెల్యే గురి కావలసి వస్తుందని ఈ సందర్భంగా వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతులు మల్లెత్తుల అంజి యాదవ్, ఆవుల రాజు యాదవ్, చుక్క స్వామి, గుంటి అశోక్, పోగొండ సంతోష్, మల్లయ్య, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అట్టడుగు కులాల రాజ్యాధికారమే ధ్యేయంగా ముందుకు సాగుతా

- మహనీయులును అవమానించిన చరిత్ర కాంగ్రెస్ది
- తెలంగాణలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం మళ్లీ భయభ్రాంతులుకు గురి చేస్తోంది
- రైతుల పక్షాన దీక్షలు చేస్తే అధికారులతో కేసులు పెట్టిస్తున్నరు..
- పెద్దపల్లి జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్



**మంథని ఏప్రిల్ 11 (నినాదం న్యూస్):**
సామాజిక విప్లవకారుడు మహాత్మాజ్యోతిబా పూలేను అవమానించిన చరిత్ర కాంగ్రెస్ పార్టీదని పెద్దపల్లి జిల్లా పరిషత్ చైర్మన్, బీఆర్ఎస్ పార్టీ మంథని నియోజకవర్గ ఇంఛార్జి పుట్ట మధూకర్ అన్నారు. మహాత్మా జ్యోతిబాపూలే 197 వ జయంతి సందర్భంగా మంథనిలోని ఆయన విగ్రహానికి పుట్ట మధూకర్ పూలమాల వేసి నివాళులర్పించి మహనీయుల స్ఫూర్తి దీక్ష స్వీకరించారు. ఆనంతరం ఆయన మాట్లాడుతూ.. ఏప్రిల్ మాసం అంటేనే మహనీయుల మాసంగా పిలుస్తున్నారన్నారు. ఈ మాసంలోనే దొడ్డి కొమురయ్య, బాబు జగ్జీవన్‌రామ్, జ్యోతిబాపూలే, డాక్టర్ బీఆర్. అంబేద్కర్ వంటి మహనీయులు జన్మించారన్నారు. వీరంతా సమాజం కోసం వారి జీవితాలను త్యాగం చేశారని, అలాంటి మహనీయులను స్మరించుకోవడం మనందిరి బాధ్యత అన్నారు. మహనీయుల చరిత్రను ఇంకా తెలుసుకోవడంతో పాటు సమాజానికి కూడా తెలియజేసేలా మహనీయుల స్ఫూర్తి దీక్షను తీసుకున్నానన్నారు. మహనీయుల స్ఫూర్తి దీక్షను ఈ నెల 14వ తేదీ వరకు కొనసాగిస్తామని, ఈ దీక్ష సందర్భంగా ప్రత్యేక డ్రెస్ కోడ్‌లోనే ఉంటూ ప్రజలకు అవగాహన కల్పిస్తామన్నారు. చదువు లేక పోవడం వల్లే అజ్ఞానంతో మనుషలం అనే విషయాన్ని మరిచి పోతున్నామని.. చదువు వల్ల అవమానాలు అర్థమవుతాయని 1848వ సంవత్సరంలో మహాత్మాజ్యోతిబాపూలేకు ఎదురైన ఒక సంఘటన మన దేశ భవిష్యత్తును మార్చిందన్నారు. ఈ దేశంలో అక్షరాలకు దూరంగా ఉంచబడిన బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సమాజానికి విద్యాదానం చేసిన గొప్ప వ్యక్తి మహాత్మా పూలే అని వివరించారు. డాక్టర్ బీఆర్. అంబేద్కర్ జ్యోతిబాపూలే చరిత్రన అద్యాయనం చేసి గురువుగా స్వీకరించారన్నారు. ఆయన ఆలోచనలు, ఆశయాలతో రాజ్యాంగంలో విద్యను హక్కుగా చేశారన్నారు. మంథని నియోజకవర్గంలో అధికంగా ఉన్న బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలు ఇంకా బానిసలుగా ఉండటానికి కారణం పూలే, అంబేద్కర్ చరిత్రలు తెలియక పోవడమేనన్నారు. దీని వల్ల 3 ఓట్లు ఉన్న ఒకే కుటుంబం రాజ్యమేలుతుందన్నారు. నాకు కుర్చీలు, అధికారం ముఖ్యం కాదని, మంథని నియోజకవర్గంలో అధికంగా ఉన్న జాతులకు రాజ్యాధికారం తీసుకు రావాలన్నదే నా లక్ష్యమన్నారు. మళ్లీ అధికారంలోకి వచ్చిన తరువాత భయభ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు. సాగునీరు లేక పంటలు ఎండుతున్న రైతుల పక్షాన దీక్షలు చేస్తే అధికారులతో కేసులు పెట్టిస్తున్నారన్నారు. అధికారులు శాశ్వతంగా ఒకే ఊరిలో ఉద్యోగం చేయరని.. ఉద్యోగం మాత్రమే శాశ్వతం అనే విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. ఎన్నో అక్రమాలు జరుగుతున్నాయని, వాటిని పట్టించుకోకుండా ఇలా వ్యవహరించడం సరికాదని ఇది సమాజానికి గొడ్డలి పెట్టులాంటిదన్నారు. తమకు కూడా రాజ్యాంగంలో ఉన్న హక్కుల గురించి తెలుసు అనే విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## సిఐటియు ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే 197వ జయంతి



**మంచిర్యాల ప్రతినిధి ఏప్రిల్ 11(నినాదం న్యూస్):**
సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్ ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావు పూలే197వ జయంతి వేడుకలు స్థానిక జిల్లా కేంద్రంలోని కార్యాలయంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్ మాట్లాడుతు మహాత్మ జ్యోతిరావు పూలే అంటరానితనం,కుల వ్యవస్థ నిర్మూలన,మహిళలు,అణగారిన కులాల ప్రజలకు విద్యను అందించడంలో ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని అన్నారు. ఆయన సతీమణి సావిత్రీబాయి పూలే భారతదేశంలో స్త్రీల విద్యకు మార్గదర్శకురాలని,నాటి చాంధస వాద సమాజం నుండి ఎదురైన ఇబ్బందులను ధైర్యంగా ఎదుర్కొన్నారని,దేశంలో లింగ వివక్షత, కుల వివక్షతపై, అంటరానితనం,సామాజిక అసమానతలపై దీర్ఘకాలికంగా పోరాటం సాగించారని అన్నారు. బాషా,మతం పేర్లతో ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టి,కార్పొరేట్లకు ఊడిగం చేసే నల్ల చట్టాలను రద్దు చేసేంతవరకు దేశంలోని యువత,ప్రజలు,కార్మికులు జ్యోతిరావు పూలే స్ఫూర్తితో ముందుకు నడవాలని,ఆయన ఆశయాలను కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు గొర్రె శ్రీనివాస్,కోడి సతీష్,గంధం శంకర్,దాసరి హరీష్,దొండ ప్రవీణ్,బొజ్జ శ్యాం తదితరులు పాల్గొన్నారు.

## జ్యోతిరావు పూలే జయంతిని నిర్వహించిన రామగిరి లావణ్య...!

### పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షురాలు రామగిరి లావణ్య



**గోదావరిఖని ఏప్రిల్ 10 (నినాదం న్యూస్) :** పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా ఉపాధ్యక్షురాలు. తాజా మాజీ సర్పంచ్ రామగిరి లావణ్య.అధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి నీ ఘనంగ నిర్వహించారు.లావణ్య మాట్లాడుతు భారత దేశ ప్రజలు కోసం అణగారిన వర్గాల కోసం విద్యాభివృద్ధి సామాజిక న్యాయం కోసం ఎన్నో పోరాటాల చేసిన గొప్ప మహానుభావులు మహాత్మ జ్యోతిరావు పూలే గారు అని లావణ్య అన్నారు ..మరియు భారత స్వాతంత్ర సమరయోధులు మిథుబెన్ హొర్ముష్జి పెటిట్ జయంతి నీ ఘనంగా నిర్వహించడం జరిగింది లావణ్య మాట్లాడుతు. ఉప్పు సత్య గ్రహం లో పాల్గొన్నారు ఎన్నో ఉద్యమాలు చేసి జైలు జీవితం గడిపిన మహిళ స్వతంత్ర్య సమరయోధురాలు అని లావణ్య అన్నారు. మరియు భారత స్వతంత్ర సమరయోధులురాలు కస్తూరి బాయి మోహన్ దాస్ గాంధీ జయంతి నీ ఘనంగా నిర్వహించడం జరిగింది భారతీయుల హక్కుల కోసం సత్య గ్రహం ఉద్యమం లో పాల్గొన్నారు. ఎన్నో ఉద్యమాలు నిర్బంధాలు ఎదుర్కొన్నారు అని లావణ్య అన్నారు..భారత స్వతంత్ర సమరయోధులు కాశీనాధుని నాగేశ్వరరావు వర్ధంతి నీ ఘనంగా నిర్వహించారు భారత స్వతంత్ర సమరయోధులు పాత్రికేయులు ఖద్దర్ ఉద్యమానికి మద్దతుగా నిలిచారు భారత స్వతంత్ర ఉద్యమం లో కీలక పాత్ర పోషించిన గొప్ప మహానుభావులు అని లావణ్య అన్నారు.

## కాళేశ్వరం ప్రాజెక్టు మీద చేసిన దోపిడీ అంతా బయటికి వస్తుంది

### కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర కో-ఆర్డినేటర్ శశిభూషన్‌కాచే



**మంథని, ఏప్రిల్ 11( నినాదం న్యూస్):**
కాళేశ్వరం ప్రాజెక్టు మీద చేసిన దోపిడి అంతా త్వరలోనే బయటికి వస్తుందని.. ఇందులో అక్రమాలకు పాల్పడిన వారందరికీ తగిన శిక్ష పడుతుందని కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర కో–ఆర్డినేటర్ శశిభూషన్‌కాచే, ఎంపీపీ కొండ శంకర్, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు ఐయిలి ప్రసాద్‌లు అన్నారు. గురువారంలో మంథనిలో ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. పెద్దపల్లి జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్ తనపై కాంగ్రెస్ నాయకులు తప్పుడు ఆరోపణలు చేసి ప్రజలకు దూరం చేశారని.. తాను అక్రమాలు చేస్తే ఎందుకు రుజువు చేయడం లేదని మాట్లాడరన్నారు. త్వరలో ఆయన చేసిన అవినీతి, అక్రమాలు బయటికి వస్తాయన్నారు. పుట్ట మధూకర్ నన్ను ఎప్పుడు జైలు పంపుతారా అని వేచి చూస్తున్నట్లుగా ఉందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి, అక్రమాలన్నింటిని బయటికి తీసుకు వచ్చే పనిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు గుండెకాయలు లాంటి మేడిగడ్డ, అన్నారం, సిరిపురం బ్యారేజీల నిర్మాణం లోపాలపై, భూసేకరణ సక్రమంగా జరిగిందా, ప్రాజెక్టు కట్టింది నీళ్ల కోసమా..లేక ఇసుక కోసమా అనే విషయాలపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరుగుతుందని, కాళేశ్వరం ప్రాజెక్టును అడ్డు పెట్టుకొని అవినీతికి పాల్పడిన కేసీఆర్ నుంచి పుట్ట మధూకర్ వరకు అందరికీ శిక్ష పడుతుందన్నారు. పుట్ట మధూకర్ అధికారంలో ఉన్న సమయంలో నియోజకవర్గంలో అనేక అవినీతి, అక్రమాలకు పాల్పడ్డారని, దాడులు చేశారన్నారు. వీటన్నింటికి తప్పకుండా శిక్ష అనుభవిస్తారన్నారు. పుట్ట మధూకర్‌ను ప్రజలు గమనించారు కాబట్టే గత ఎన్నికల్లో 18వేల ఓట్లు, తాజాగా జరిగిన ఎన్నికల్లో 32వేల ఓట్ల మెజార్టీని కాంగ్రెస్ పార్టీకి ఇచ్చారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో ఉచిత కరెంట్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, గ్యాస్ సబ్సిడీ అమలు చేశామన్నారు. మా నాయకుడు అధికారంలోకి వచ్చిన తరువాత ప్రధాన రహదారులు అద్దంలా మెరుస్తున్నాయన్నారు. భవిష్యత్తులో కూడా కాంగ్రెస్ పార్టీనే అధికారంలో ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన ఎంపీపీ



**మంథని ఏప్రిల్ 11( నినాదం న్యూస్):**
మంథని పట్టణంలోని ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ సందర్భంగా గురువారం మంథని ఎంపీపీ కొండ శంకర్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంజాన్ పండుగ మత సామరస్యానికి, సుహృద్భావానికి, సర్వ మానవ సమానత్వానికి, కరుణకు, దాతృత్వానికి ప్రతీక అని పేర్కొన్నారు. అల్లా దీవెనలతో రాష్ట్ర ప్రజలకు, ప్రపంచ మానవాళికి సకల శుభాలు కలగాలని ఆయన ఆకాంక్షించారు. క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతనల కలయికే రంజాన్ మాసం విశిష్టత అని, దివ్య ఖురాన్ అవతరించిన ఈ మాసంలో కఠిన ఉపవాస దీక్షలకు రంజాన్ ముగింపు వేడుక అని ఆయన తెలిపారు. క్రమశిక్షణతో ఉండటం, ఐకమత్యంతో మెలగటం, పేదలకు తోడ్పడటం ఈ పండుగ మానవాళికి ఇచ్చే సందేశమని, మనిషిలోని చెడు భావనలను, అధర్మాన్ని, ద్వేషాన్ని రూపుమాపే గొప్ప పండుగ రంజాన్ అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఐలి ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఇంచార్జ్ ఆరెల్లి కిరణ్ గౌడ్, బండారి ప్రసాద్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే



**మంచిర్యాల ప్రతినిధి ఏప్రిల్ 11 (నినాదం న్యూస్):**
మంచిర్యాల నియోజకవర్గం మంచిర్యాల పట్టణంలో క్వారి ఈద్గా వద్ద మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేం సాగర్ రావు గురువారం ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా మంచిర్యాల పట్టణంలోని బస్టాండ్ కబరస్తాన్ వద్ద ఎమ్మెల్యే స్వయంగా వెళ్లి ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు రంజాన్ మాసం ముస్లిం సోదరులకు ఎంతో పవిత్రమైన మాసమని,ఈ మాసంలో వారు ఎంతో పవిత్రంగా ఉపవాసాల దీక్షతో ప్రత్యేక ప్రార్థనలు చేస్తుంటారని,వారి కుటుంబాలు సుఖశాంతులతో వర్ధిల్లాలని ఆయన ఆకాంక్షించారు. ఆయన వెంట పలువురు ముస్లిం మైనార్టీ నాయకులు,కాంగ్రెస్ నాయకులు తదితరులు ఉన్నారు.

## మత సామరస్యానికి ప్రతీక రంజాన్

### - పెద్దపల్లి జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్



**మంథని ఏప్రిల్ 11 (నినాదం న్యూస్):**
మంథని పట్టణంలోనీ రాజాగృహాలో ముస్లిం సోదరులకు రంజాన్ పండుగను పురస్కరించుకొని పెద్దపల్లి జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్ రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.

## సింగరేణి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్ష శిబిరం




**మంచిర్యాల ప్రతినిధి ఏప్రిల్ 11 (నినాదం న్యూస్):**
బెల్లంపల్లి సింగరేణి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక శాంభవి ఐ విజన్ సెంటర్ ఆవరణంలో గురువారం ఉచిత మెగా కంటి పరీక్షల శిబిరం నిర్వహించారు. ఈ ఉచిత కంటి పరీక్ష శిబిరంలో సుమారు 60మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ పరీక్షల్లో 5గురికి శుక్లాలు ఉన్నట్లు గుర్తించారు. అదేవిధంగా ఇద్దరికి కళ్ళల్లో దుర్మాంసం(టెరీజియం)గుర్తించి వారిలొ సింగరేణి సంస్థకు చెందిన ఈ హెచ్ ఎస్ హెల్త్ ఇన్సూరెన్స్ ఉన్న వారిని హనుమకొండలోని శరత్ మాక్సి విజన్ ఐ ఆసుపత్రికి తరలించగా,మరో 7గురిని బెల్లంపల్లి లయన్స్ ఆసుపత్రిలో ఉచిత కంటి ఆపరేషన్ ల కోసం రిఫర్ చేసినట్లు సభ్యులు తెలిపారు. 5 ఆపరేషన్ ల నిమిత్తం ప్రత్యేక వాహనంలో ఎలాంటి రవాణా ఖర్చులు లేకుండా వారిని తరలించామని కంటి పరీక్షా నిపుణులు కొంకటి అంజయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో 320జి జోనల్ చైర్ పర్సన్ లయన్ పి రాయమల్లు,సింగరేణి లయన్స్ క్లబ్ కార్యదర్శి చక్రపాణి,సభ్యులు లయన్ పెద్ది రాజేందర్,లయన్ నల్మాసు సంతోష్,శరత్ మాక్సి విజన్ కంటి పరీక్ష నిపుణులు అశోక్ సిబ్బంది,శాంభవి ఐ విజన్ సెంటర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జ్యోతిబాపూలే జయంతి వేడుకలు

**సిర్పూర్, ఏప్రిల్ 11 (నినాదం న్యూస్):**
సిర్పూర్ నియోజకవర్గంలోని వివిధ మండలాల్లో గురువారం జ్యోతిబాపూలే జయంతి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. కౌటలమండలకేంద్రములో బస్టాండ్ ముందర జోతిబాపులే విగ్రహానికి మాలి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యర్శి అదే వసంతరావు, ఆ సంఘం నాయకులు పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అదే వసంతరావు మాట్లాడుతూ జ్యోతి బాపులె బడుగు బలహీనర్గాలకు దారి చూపిన మహనీయుడని, అతని స్ఫూర్తి తో భారత రాజ్యాంగ నిర్మత డాక్టర్ అంబేద్కర్ జోతిబపులే ను గురువుగా స్వీకరించినాడన్నారు.

# ఒక్క రైతుకైనా రూ.2 లక్షల రుణమాఫీ చేశారా?

- 6 గ్యారంటీల అమలు చేస్తే ఎంతమందికి ఇచ్చారో చెప్పే దమ్ముందా?
- ఒక్క మహిళకైనా నెలనెలా రూ.2500లు ఇస్తున్నారా?
- కరీంనగర్ నుండి పారిపోయి హుస్నాబాద్ ఎందుకు వెళ్లారు?
- 5 ఏళ్లలో ప్రజల కోసం పోరాడి జైలుకు వెళ్లిన చరిత్ర నాది
- ఈనెల 21న బీజేపీ ఎంపీ అభ్యర్థిగా నామినేషన్ వేస్తున్నట్లు ప్రకటన
- మంత్రి పొన్నం వ్యాఖ్యలపై బండి సంజయ్ ఫైర్

**కరీంనగర్, ఏప్రిల్ 11(నినాదం న్యూస్)** కొండగట్టు అంజన్న సాక్షిగా 6 గ్యారంటీలను అమలు చేశామని కాంగ్రెస్ నేతలు పచ్చి అబద్దాలాడుతున్నారని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ మండిపడ్డారు. కొండగట్టు అంజన్న చాలా పవర్ ఫుల్ అని, ఆయన సన్నిధిలో అబద్దాలాడిన, దొంగ హామీలిచ్చిన కేసీఆర్, ఆయన కుమార్తె కవితకు ఏ గతి పట్టిందో కాంగ్రెస్ నేతలకూ అదే గతి పడుతుందని హెచ్చరించారు. 6 గ్యారంటీలను అమలు చేశామని అబద్దా లాడుతున్న సదరు కాంగ్రెస్ నేతను అడుగుతున్నా 1.వంద రోజుల్లో రాష్ట్రంలోని ప్రతి మహిళకు ప్రతినెలా రూ.2500లు ఇస్తామని హామీ ఇచ్చిర్రు కదా ఎంత మందికి ఇచ్చారు? 2.రైతులకు, కౌలు రైతులకు రూ.15 వేలు, వ్యవసాయ కూలీలకు రూ.12 వేలు ఇస్తామని మాట ఇచ్చిర్రు కదా ఎంత మందికి ఇచ్చారు 3. వడ్లకు క్వింటాల్ కు రూ.500 చొప్పున బోనస్ ఇస్తామన్నరు, తాలు, తేమ, తరుగు లేకుండా సర్కారే కొనుగోలు చేస్తుందన్నరు. రైతు కమిషన్ ను ఏర్పాటు చేస్తామన్నరు. సమగ్ర పంటల బీమాను తీసుకొస్తామన్నరు. ఒక్క రైతుకైనా బోనస్ ఇచ్చారా ఒక్క కౌలు రైతుకైనా రైతు భరోసా సొమ్ము ఇచ్చారా ఎంతమంది రైతుల వద్ద తాలు, తేమ, తరుగు లేకుండా వడ్లు కొన్నారు ఎంతమందికి బోనస్ ఇచ్చారు 3.వృద్దులు, వితంతవులు, బీడీ కార్మికులకు ఆసరా పెన్షన్ ను 4 వేల రూపాయలకు పెంచి వంద రోజుల్లోనే ఇస్తామన్నరు.. ఒక్కరంటే ఒక్కరికైనా 4 వేలు ఇచ్చారా? 4.విద్యార్థులకు రూ. 5 లక్షల భరోసా కార్డు ఇస్తామన్నరు కదా... ఎంతమందికి ఇచ్చారు 5. రైతులకు రూ. 2 లక్షల రుణమాఫీ చేస్తామన్నారు కదా.. ఒక్క రైతుకైనా మాఫీ చేశారా 6.ఇల్లులేని పేదలందరికీ రూ.5 లక్షల ఆర్దిక సాయం చేస్తామని హామీలిచ్చారు కదా... ఎంత మందికి ఇచ్చారు? దమ్ముంటే సదరు కాంగ్రెస్ నేత నా ప్రశ్నలకు సమాధానం చెప్పాలే"అంటూ సవాల్ విసిరారు. ఈరోజు కరీంనగర్ లోని శుభమంగళ కన్వెన్షన్ లో కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని మండలాధ్యక్షులు, మండల ఇంఛార్జీలతో సమావేశం జరిగింది. ఈ సమావేశానికి బండి సంజయ్ తోపాటు కరీంనగర్, రాజన్న సిరిసిల్ల జిల్లాల అధ్యక్షులు గంగాడి క్రిష్ణారెడ్డి, ప్రతాప రామక్రిష్ణ, రాష్ట్ర కార్యదర్శి బొమ్మ జయశ్రీ, జిల్లా ఇంఛార్జీ మీసాల చంద్రయ్య, రాష్ట్ర అధికార ప్రతినిధి రాణి రుద్రమాదేవి, పార్లమెంట్ కన్వీనర్ బోయినిపల్లి ప్రవీణ్ రావు, రాష్ట్ర నాయకులు చెన్నమనేని వికాస్ రావు, బొమ్మ శ్రీరాం తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ ఈనెల 21న వేలాది మందితో కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థిగా నామినేషన్ వేస్తున్నట్లు ప్రకటించారు. పాకిస్తాన్, బంగ్లాదేశ్ నుండి తీసుకొస్తారేమో ఎద్దేవా. దేశమంతా మోదీ గాలి వీస్తున్నందున ఆ అవకాశాన్ని కరీంనగర్ బీజేపీ కార్యకర్తలంతా వినియోగించుకోవాలి. ఇంటింటికీ వెళ్లి ఓటర్లను కలిసి అత్యధిక మెజారిటీతో బీజేపీని గెలిపించాలని కోరుతున్నా.



# సుల్తానాబాద్ బ్యాక్ టు రిటర్న్

- మున్సిపల్ నుండి పంచాయతీ వైపు?
- పట్టణంలో హాట్ టాపిక్‌గా మారిన వైనం
- గ్రామ పంచాయతీగా మారి తేనే మంచి దంటున్న ప్రజలు




**సుల్తానాబాద్, ఏప్రిల్ 11 (నినాదం న్యూస్):** సుల్తానాబాద్ పట్టణంమున్సిపాలిటీ నుండి బ్యా క్ టు రిటర్న్ మేజర్ గ్రామపంచాయతీగా మారు తుందన్న వార్త ప్రస్తుతం పట్టణంలో హాట్ టాపిక్ గా మారింది.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోనే సుల్తానా బాద్ పట్టణానికి ప్రత్యేక గుర్తింపు ఉంది నాలు గు మండలాల కూడలిగా సుల్తానాబాద్ సమితి గా అప్పటి నుండే ప్రత్యేకతను చాటుకుంటూ రాష్ట్రంలోనే అత్యధిక రైస్ మిల్లులను కలిగి ఉ న్న ప్రాంతంగా గుర్తింపు పొందింది.దినదినం అ భివృద్ధి చెందుతూ గ్రామపంచాయతీ నుండి మే జర్ గ్రామపంచాయతీగా,మేజర్ గ్రామపంచా యతీ నుండి బిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన త ర్వాత మున్సిపాలిటీగా రూపాంతరం చెంది అభి వృద్ధిలో ముందుకు దూసుకెళ్తుంది.ఇదంతా బా గానే ఉన్నా గత బిఆర్ఎస్ ప్రభుత్వం జిల్లాల వి భజన సరిగా చేయలేదని అడ్డగోలుగా విభజిం చడం వల్ల కొత్త జిల్లాల ఏర్పాటు ప్రభుత్వానికి భారంగా మారిందని ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం జిల్లాల మున్సిపాలిటీల కుదింపు చేపట్టబోతుం దన్న వార్త రాష్ట్రవ్యాప్తంగా సోషల్ మీడియాలో హల్‌చల్ చేస్తుంది.అందులో భాగంగా సుల్తానా బాద్ మునిసిపాలిటీని మళ్లీ తిరిగి మేజర్ గ్రామ పంచాయతీగా చేస్తారనే వార్త పట్టణంలో ఇప్పు డు హాట్ టాపిక్ గా మారింది. పట్టణంలోని ప్ర జల నుండి కూడా సానుకూల స్పందన రావడం విశేషం.గతంలో మేజర్ గ్రామపంచాయతీ గా ఉ న్నప్పుడు ఇంటి పనులు తక్కువగా ఉండేవని మున్సిపాలిటీ అయినతర్వాత కమర్షియల్, ఇం టి పన్ను లు అడ్డగోలుగా పెరిగి తమపై భారం ప డుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మున్సి పాలిటీగా మారితే పట్టణం అన్ని విధాల అభివృ ద్ధి చెందుతుందని

అనుకున్నామని కానీ మున్సి పాలిటీ తో పాటే ప్రజలపైమోయలేని పన్నుల భా రాన్ని మోపి సామాన్యుల నడ్డి విరిచారని ఆవేద న వ్యక్తం చేస్తున్నారు.ఈ పన్నులు చెల్లించే బదు లు మేజర్ గ్రామ పంచాయతీ ఏర్పడితే బాగుం టుందని ప్రజలు అనుకుంటున్నారు.కాంగ్రెస్ ప్ర భుత్వం ఏర్పడిన తర్వాత జిల్లాల,మున్సిపాలి టీల కుదింపు అంశం ఆ నోట ఈ నోట సుల్తానా బాద్ పట్టణ ప్రజలకు చేరుకోవడంతో ప్రభుత్వ నిర్ణయం ఏ విధంగా ఉండబోతుందో అంటూ ఆ సక్తిగా ఎదురు చూస్తున్నారు.పట్టణంలోని మెజా రిటీ సామాన్య ప్రజలు మాత్రం మునిసిపాలిటీ కన్నా మేజర్ గ్రామపంచాయతీ నయమనే భావ నలో ఉన్నారు.ప్రభుత్వం నిర్ణయం ఎలా ఉండ బోతుందో వేచి చూడాలి.

# గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు

**భాగ్యనగర్ తండాలో ఘనంగా బొడ్రాయి ప్రతిష్ట ఉత్సవాలు - ప్రత్యేక పూజలో పాల్గొన్న మహిళలు**



**కారేపల్లి, ఏప్రిల్ 11 (నినాదం న్యూస్):** సింగరేణి మండల పరిధిలోని భాగ్యనగర్ తండా గ్రామ పంచాయతీ డిబి సెంటర్ నందు బొడ్రాయి ప్రతిష్ట మహోత్సవము ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ 11వ తారీకు నుంచి 14 వ తారీకు వరకు మూడు రోజుల పాటు ఎంతో భక్తి శ్రద్ధలతో బొడ్రాయి ప్రతిష్ట కార్యక్రమలు నిర్వహిస్తున్నామని, ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ శీతల పరమేశ్వర నాభిశిల బొడ్రాయి, ముత్యాలమ్మ తల్లి, శ్రీ లక్ష్మీ భూలక్ష్మి సహిత బొడ్రాయి పోతురాజు మరియు తత్పరివార దేవతామూర్తుల తీరజీవన యంత్ర ప్రాణ విగ్రహ ప్రతిష్ట మహోత్సవం ను బ్రహ్మశ్రీ వేల్పుల వీరస్వామి చే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ఉత్సవాలకు భక్తులు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి మూడు రోజులపాటు జరిగే ఈ ఉత్సవాలలో గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని దేవతామూర్తులకు ప్రత్యేక పూజలను నిర్వహించాలని తెలియ జేశారు. గురువారం మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని కుంకుమ పూజ కార్యక్రమాలను నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, మహిళలు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు..

# కాంగ్రెస్ పార్టీకి మాదిగల ఓట్లు అడిగే హక్కు లేదు




**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 11 (నినాదం న్యూస్):** తెలంగాణ ఎంపీ టికెట్ల కేటాయింపులో కాంగ్రెస్ పార్టీ మాదిగలను పూర్తిగా విస్మరించిందని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ అన్నారు. గురువారం పట్టణంలోని బాలాజీ గ్రాండ్ హోటల్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మూడు ఎంపీ స్థానాలలో కనీసం ఒక ఎంపీ స్థానాన్ని మాదిగలకు కేటాయించకపోవడం విడ్డూరంగా ఉందని తెలిపారు. మాదిగల ద్రోహి సీఎం రేవంత్ రెడ్డి ఏం ముఖం పెట్టుకొని ఓట్లు అడుగుతారని విమర్శించారు. రానున్న పార్లమెంటు ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి మాదిగలు బుద్ధి చెప్పాలని సూచించారు. ఈ పార్లమెంటు ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి మాదిగలు బుద్ధి చెప్పాలని సూచించారు . ఈ సమావేశంలో ఎమ్మెస్పీ జిల్లా అధ్యక్షుడు యాతాకుల రాజన్న, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు చింత వినయ్ బాబు, ఎంఎస్పీ జాతీయ నాయకులు చిన్న శ్రీరాములు, వీరస్వామి, ముల్కపల్లి రవి ,బోడ శ్రీరాములు ,వెంకన్న, సైదులు, విజయ్ ,ఇతర నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా పవిత్ర రంజాన్ పండుగ వేడుకలు

**అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షులు సతీష్ యాదవ్**

**వనపర్తి జిల్లా ప్రతినిధి ఏప్రిల్11(నినాదం న్యూస్):** రంజాన్ పండుగ వేడుకలను పురస్కరించుకొని అఖిలపక్ష ఐక్యవేదిక ఆధ్వర్యంలో ముస్లిం పెద్దలకు ఐక్యవేదిక సభ్యునికి శుభాకాంక్షలతో పాటు సన్మానం. చేపట్టారు ఈ సందర్భంగా.రంజాన్ పండుగ పర్వదినాన ప్రతి సంవత్సరం లాగే ఈ సంవ త్సరం కూడా ఐక్యవేదిక ఆధ్వర్యంలో ప్రతి ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలుపుతూ ఐక్యవేదిక సభ్యుడు టీజేఎస్ ప్రదాన కార్యదర్శి ఎండి షఫీ ముస్లిం మత పెద్ద అన్వర్ మౌలానా సాబ్ కు పవిత్ర మైరూమా శాలువా కప్పి శుభాకాంక్షలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిడిపి నాగర్ కర్నూలు పార్లమెంటు ఇంచార్జ్ బి. రాములు ఐక్యవేదిక అధ్యక్షులు సతీష్ యాదవ్, మాజీ కౌన్సిలర్ ఎర్ర శీను, టిడిపి రాష్ట్ర నాయకులు కొత్త గొల్ల శంకర్, దళిత నేత రాష్ట్ర నాయకులు గండు శివ, నాగవరం వెంకటేష్, ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ సభ్యులు గంధం నాగరాజు, కోఆప్షన్ సభ్యులు గులాం ఖాదర్, మైనార్టీ నాయకులు వహీద్, స్టార్ రహీమ్, ఖాదర్ షా నాయకులు శివకుమార్ పాల్గొన్నారు.

# ఫ్యామిలీ స్టర్‌పై నెగెటివ్ ప్రచారం

**ఫిర్యాదు వార్తలను తోసిపుచ్చిన దేవరకొండ**



'ఫ్యామిలీస్టార్'పై నెగెటివ్ రివ్యూలు ఇస్తున్న వారిపై తాను పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు వచ్చిన వార్తలకు నటుడు విజయ్ దేవరకొండ స్పందించారు. ఆయా కథనాల్లో ఎలాంటి నిజం లేదన్నారు. నెట్టింట వైరల్‌గా మారిన ఫొటో ఇప్పటిది కాదన్నారు. విజయ్ దేవరకొండ, మృణాల్ ఠాకూర్ ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం 'ఫ్యామిలీ స్టార్' ఎన్నో అంచనాల మధ్య ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద మిశ్రమ స్పందనలు అందుకుంది. ఇదిలా ఉండగా, సినిమా విడుదలకు విజయ్ దేవరకొండపై విమర్శలు కురిపిస్తూ సోషల్‌మీడియాలో పలువురు నెటిజన్లు ట్రోలింగ్ చేశారు. దీనిపై విజయ్ టీమ్ మాదాపూర్ పీఎస్ సైబర్ క్రైమ్ విభాగంలో ఫిర్యాదు చేసింది. ఉద్దేశపూర్వకంగా సామాజిక మాధ్యమాల్లో ప్రతికూల కామెంట్స్ చేస్తున్నారని తెలిపింది. ఆ పోస్టుల ఆధారంగా నిందితులపై చర్యలు తీసుకోవాలని కోరింది. ఈ క్రమంలోనే విజయ్ సైతం పోలీసులను సంప్రదించి ఫిర్యాదు చేశారంటూ ఓ ఫొటో బుధవారం చక్కర్లు కొట్టింది. దీనిపై ఆయన్ని సంప్రదించగా.. ఆ ప్రచారంలో నిజం లేదని స్పష్టతనిచ్చారు. అది ఇప్పటి ఫొటో కాదని.. కొవిడ్ సమయంలో ఓ కార్యక్రమంలో పాల్గొన్నప్పుడు దిగినప్పటిదన్నారు.


# నాని సరసన భాగ్యశ్రీ భోర్సే

ప్రస్తుతం టాలీవుడ్‌లో మోస్ట్ సక్సెస్‌ఫుల్ టాలీవుడ్ హీరో ఎవరంటే ఫస్ట్ గుర్తొచ్చే పేరు నేచురల్ స్టార్ నాని. గతేడాది దసరా సినిమాతో బ్లాక్ బస్టర్ అందుకున్న నాని.. ఇటీవలే హాయ్ నాన్న లాంటి ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌తో మరో హిట్ అందుకున్నాడు. ఇక ఈ సినిమా అనంతరం నాని వివేక్ ఆత్రేయతో సరిపోదా శనివారం అనే సినిమా చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ సినిమా ప్రస్తుతం షూటింగ్‌లో ఉండగానే నాని మరో స్టార్ దర్శకుడితో సినిమా ప్లాన్ చేసినట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. ఓజీ దర్శకుడు సుజీత్‌తో తన తదుపరి సినిమాను చేయనున్నాడు నాని. ఈ మూవీని డీవీవీ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై నిర్మిస్తున్నారు. ఇప్పటికే ఈ మూవీ నుంచి అనౌన్స్‌మెంట్ వీడియో విడుదల చేయగా.. మంచి రెస్పాన్స్ దక్కించుకుంది. ఇదిలావుంటే తాజాగా ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించి ఒక సాలిడ్ న్యూస్ వైరల్ అవుతుంది. ఈ సినిమాలో నాని సరసన టాలీవుడ్ లేటెస్ట్ సెన్సేషన్ భాగ్యశ్రీ భోర్సే నటించబోతున్నట్లు తెలుస్తుంది. ఈ విషయంపై భాగ్యశ్రీ భోర్సేతో సంప్రదింపులు జరపగా.. ఆమె గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు సమాచారం. భాగ్యశ్రీ భోర్సే ప్రస్తుతం రవితేజ హీరోగా వస్తున్న మిస్టర్ బచ్చన్ సినిమాలో హీరోయిన్‌గా నటిస్తుంది. ఈ సినిమాకు హరీశ్ శంకర్ దర్శకత్వం వహిస్తున్నాడు. మరోవైపు విజయ దేవరకొండ ? జెర్సీ ఫేమ్ గౌతమ్ తిన్ననూరి కాంబోలో వస్తున్న మూవీలో కూడా భాగ్యశ్రీ భోర్సే ఎంపికయినట్లు సమాచారం. కాగా ఈ రెండు ప్రాజెక్ట్‌లపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.



నినాదం సినిమా

## మురుగుదాస్ మూవీ పేరు సికిందర్



కోలీవుడ్ దిగ్గజ దర్శకుడు ఏఆర్ మురుగదాస్, బాలీవుడ్ కండల వీరుడు సల్మాన్ ఖాన్ కాంబోలో ఓ మూవీ రానున్నట్లు గత కొన్ని రోజులుగా వార్తలు వస్తున్న విషయం తెలిసిందే. తాజాగా ఈ వార్తలను నిజం చేస్తూ.. రంజాన్ కానుకగా సాలిడ్ అప్‌డేట్ ఇచ్చారు. ఏఆర్ మురుగదాస్, సల్మాన్ ఖాన్ కాంబోలో ఈ సినిమా రానుండగా.. ఈ చిత్రానికి 'సికందర్'అనే టైటిల్ ఫిక్స్ చేశారు. ఇక ఈ సినిమాను నడియాద్వాలా గ్రాండ్‌సన్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై సాజిద్ నడియాద్వాలా నిర్మిస్తున్నారు. ఇక ఈ సినిమాను 2025 ఈద్ కానుకగా విడుదల చేయనున్నట్లు ప్రకటించారు. బాలీవుడ్ టాప్ స్టార్ సల్మాన్ ఖాన్, సౌత్ స్టార్ డైరెక్టర్ ఏఆర్ మురుగదాస్ కాంబినేషన్ లో ఓ సినిమా తెరకెక్కుతోంది. రంజాన్ సందర్భంగా ఈ సినిమా టైటిల్ ఎనౌన్స్ చేశారు మూవీ మేకర్స్. ఈ సినిమాకు సికందర్ అనే టైటిల్ ఫిక్స్ చేశారు. సాజిద్ నదివాలా నిర్మిస్తున్న ఈ సినిమాను వచ్చే ఏడాది రంజాన్ పండుగకు విడుదల చేయాలని ప్లాన్ చేస్తున్నారు. ఈ సినిమాలో ఇంకా ఎవరెవరు నటిస్తున్నారు, టెక్నికల్ టీమ్ వివరాలు ఇంకా వెల్లడించలేదు.




# పుష్ప-2 కోసం నిర్విరామ కృషి

**సమయానికి విడుదల చేసేలా టార్గెట్**

ఆగస్ట్ 15న 'పుష్ప-2' చిత్రం విడుదల పక్కా అని తేదీ ప్రకటించినప్పటికీ ఇంకా విడుదల అనుమానమే అంటూ నెట్టింట వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. ఎన్ని గాసిప్‌లు వచ్చినా సుకుమార్ మాత్రం ఆయన పనిలో ఆయన బిజీగా గడుపుతున్నారు. కారణం ఆగస్ట్ 15న సినిమాను ఎట్టి పరిస్థితుల్లో విడుదల చేయాలి. అదే ఆయన ముందున్న టార్గెట్. దాని కోసం రాత్రింబవళ్లు కష్టపడి పని చేస్తున్నారు. 'పుష్ప 2' ఆగస్టు 15న రాదని, ఆలస్యం అవుతుందని రకరకాల రూమర్లు వస్తున్నా అవేం పట్టించుకోకుండా ముందుకు పోతున్నారు లెక్కల మాస్టారు. పోస్టర్‌లోనూ, టీజర్‌లోనూ ఆగస్టు 15నే వస్తున్నాం అని కాన్ఫిడెంట్‌గా చెబుతున్నారు. ఇచ్చిన మాటకు, అనుకున్న టైమ్‌కి తెరపై బొమ్మ పడాలని నిద్ర లేని రాత్రులు గడుపుతున్నాడు. 'పుష్ప-2' టీమ్ ఎంత కష్టపడుతోందంటే, ఒకటి కాదు, రెండు కాదు, మూడు టీమ్ లుఈ సినిమా కోసం పని చేస్తు న్నాయి. పుష్ప ఫైట్, సాంగ్, ప్యాచ్ వర్క్ ఒకేసారి చిత్రీకరణ జరుగుతున్నాయి. మూడు చోట్ల, మూడు టీమ్ లతో ఒకే రోజు షూటింగ్ జరిగిన సందర్భాలు ఉన్నాయి. గత నెల రష్మిక యాగంటిలో చిత్రీకరణ చేస్తే, అదే రోజున రామోజీ ఫిల్మ్‌సిటీలో యాక్షన సీక్వెన్స్ జరిగాయి. ఎడిటింగ్ వర్క్ కూడా మూడు భాగాలుగా మూడు చోట్ల జరుగుతుందని తెలిసింది. మూడు చోట్లా.. సుకుమార్ అన్ని వ్యవహారాల్నీ కంట్రోల్ చేస్తున్నాడు. పగలు లేదు, రాత్రి లేదు. వర్క్ జరుగుతూనే ఉంది. సుకుమార్ కేవలం మూడు గంటలపాటే నిద్రపోతున్నారని చిత్ర బృందం చెబుతోంది. జూన్ చివరి వారంలో షూటింగ్ పూర్తి చేస్తే జులై మొత్తం పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ చేసుకోవొచ్చు. ఆగస్టులో ప్రమోషన్లకు తిరిగే ఛాన్స్ ఉంది. 'పుష్ప' చిత్రానికి కూడా ఇలాగే జరిగింది. చివరి నిమిషం వరకూ పనులు జరుగుతున్నాయి. అందుకే ప్రమోషన్లకు పెద్దగా సమయం దొరకలేదు. అయితే ఈసారి అలా జరగకుండా జాగ్రత్త తీసుకునే ప్రయత్నంలో ఉన్నారు సుక్కూ. అల్లు అర్జున్, రష్మిక జంటగా నటిస్తున్న ఈ చిత్రంలో ఫవాద్ ఫాజిల్, సునీల్, రావు రమేశ, అనసుయా, సునీల్ కీలక పాత్రధారులు. మైత్రీమూవీ మేకర్స్ నిర్మిస్తోంది. మ్యూజిక్ మిసైల్ దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్నారు.

## విజయ్ తాజా చిత్రం 'ది గ్రేటెస్ట్ ఆఫ్ ఆల్ టైమ్




కోలీవుడ్ స్టార్ హీరో దళపతి విజయ్ హీరోగా నటిస్తున్న తాజా చిత్రం 'ది గ్రేటెస్ట్ ఆఫ్ ఆల్ టైమ్'. ఈ సినిమాకు వెంకట్ ప్రభు దర్శకత్వం వహిస్తుండగా.. ప్రశాంత్, ప్రభుదేవా, స్నేహ, లైలా, యోగిబాబు మిక్ మోహన్, జయరాం, కన్నడ స్టార్ హీరో కిచ్చా సుదీప్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఇప్పటికే ఈ సినిమా నుంచి ఫస్ట్ లుక్ విడుదల చేయగా.. ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకుంది. ఇదిలావుంటే రంజాన్ కానుకగా విజయ్ అభిమానులకు గుడ్ న్యూస్ అందించారు మేకర్స్. తాజాగా ఈ సినిమా విడుదల తేదీ ఫిక్స్ చేసుకుంది. ఈ సినిమాను సెప్టెంబర్ 05న వరల్డ్ వైడ్‌గా విడుదల చేయనున్నట్లు విజయ్ ఎక్స్ వేదికగా ప్రకటించాడు. ఏజీఎస్ ఎంటర్‌టైన్‌మెంట్ ప్రొడక్షన్ బ్యానర్‌పై తెరకెక్కిస్తున్న ఈ చిత్రానికి యువన్ శంకర్ రాజా సంగీతం అందిస్తున్నాడు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ రష్యాలో జరుపుకుంటుంది. రష్యాలో విజయపై యాక్షన్ సీన్స్‌ను చిత్రీకరిస్తున్నట్లు మేకర్స్ వెల్లడించారు.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S). Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, CELL : +91 80742 79741